తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

1-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 301, పేజీలు : 10+4 వెల : 6.50

SCAN QR CODE FOR INFO. ON G20

జి20కి ఆతిథ్యం ఇవ్వనున్న ప్రజాస్వామ్య జన్మభూమి

రండి.. అంతర్జాతీయ పరివర్తన దిశగా ఉత్ప్రేరక పాత్ర పోషిద్దాం

ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లయిన భారతదేశం అంతర్జాతీయ నాయకత్వ పాత్ర పోషణకు సిద్ధమైంది. ఈ మేరకు జి20 అధ్యక్ష బాధ్యతల ద్వారా తన నిర్ణయాత్మక, కార్యాచరణ ఆధారిత విధానంతో రేపటి సార్వజనీన ఉజ్వల భవితకు బాటలు వేయనుంది. ఇందులో భాగంగా జి20 సమావేశాలను దేశంలోని వివిధ రాష్ట్రాల్లో గల వేర్వేరు నగరాల్లో నిర్వహించాలని నిర్ణయించింది. తద్వారా ప్రపంచం నలుమూలల నుంచి హాజరయ్యే అతిథులకు భారతదేశపు అద్భుత వైవిధ్యం, సమ్మిళిత సంప్రదాయాలు, సాంస్కృతిక సంపన్నతలపై సుసంపన్న అనుభవాన్ని పంచనుంది.




/@g20org /g20org /g20org /@g20orgindia



గుజరాత్‌లోని కేవాడియాలో బుధవారం మియావాకి పార్కును ప్రారంభించిన ప్రధాని మోడీ

# ప్రపంచ దేశాలకు భారత్ ప్రేరణ

≫ వాటిని సైతం పంచతత్వాలతో ఏర్పడినవిగానే చూస్తున్నాయన్నారు. నేల, నీరు, నిప్పు, గాలి, ఆకాశం పంచతత్వాలు భౌతిక, సామాజిక, పర్యావరణహితానికి అవసరమని మోడీ హితవు పలికారు. జి20 అధ్యక్ష స్థానంలో ఉండే భారత్ ఏకత్వం తాలూకు సార్వత్రిక భావను ప్రోత్సహిస్తుందన్నారు. అందుకే ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు అనే ఇతివృత్తంగా ఉంటుందన్నారు. ఇది ఒక నినాదం మాత్రమే కాదు. ఇది మానవ స్థితిగతులలో ఇటీవల వచ్చిన మార్పులను గురించి తెలుసుకోవడంలో మనం విఫలం కావడాన్ని లెక్కలోకి తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో ప్రజలందరి కనీస అవరాలను తీర్చడానికి తగినంత ఉత్పాదన చేయడానికి తగిన వనరులు మన దగ్గర ఉన్నాయి. మనుగడ కోసం పోరాడాల్సి అవసరం లేదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న వాతావరణ మార్పులు, ఉగ్రవాదం, మహమ్మారులు వంటి సవాళ్లను కలిసి కట్టుగా ఉండి పరిష్కరించుకోగలమన్నారు. అదృష్టవశాత్తు ప్రస్తుతమున్న సాంకేతిక పరిజ్ఞానం మానవాళి ఎదుర్కొంటున్న సవాళ్ల పరిష్కారాలకు సాధనాలను ప్రసాదిస్తున్నవన్నారు. మనం జీవిస్తున్న సువిశాల వర్చుబల్ ప్రపంచం డిజిటల్ టెక్నాలజీ ఎంతగా వ్యాప్తి చెందిందో చాటిచెబుతున్నదన్నారు. అనేక భాషలు, మతాలు, ఆచారాలు, విశ్వాసాలను ఇముడ్చుకొన్న మనదేశం ప్రపంచ లఘురూపంగా ఉందన్నారు. ప్రాచీన సంప్రదాయాలకు నిలయమైన భారత్ ప్రజాస్వామ్య మూలస్తంభ స్వరూపానికి తోడ్పాటునిస్తున్నదన్నారు. ప్రజాస్వామ్యానికి మాతృకగా ఉన్న భారత్‌లో జాతీయ ఏకాభిప్రాయం డిమాండ్ ద్వారా రూపొందినది కాదు లక్షల కొద్దీ స్వేచ్ఛాయుత గళాలు ఆలపించే శ్రావ్యమైన సంగీత బాణి అంటూ వివరించారు. భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. పౌర ప్రధాన పరిపాలన, నిరాదరణకు గురైన పౌరులపై శ్రద్ధ తీసుకోవడంతో పాటు ప్రతిభగల యువత సృజనాత్మకతను ప్రోత్సహిస్తున్నది. జి20కి అధ్యక్షత వహి స్తున్న భారత్ అనుభవాలు, పాఠాలు, నమూనాలు ఇతర దేశాలకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. జి20 ప్రాథమ్యాలను రూపొందించేందుకు భాగస్వామ్య దేశాలను మాత్రమే కాకుండా ప్రపంచంలోని పేద దేశాలను కూడా సంప్రదిస్తామన్నారు. భూమిని రక్షిస్తూ, కుటుంబ సామరస్యాన్ని సాధిస్తూ, భవిష్యత్తుపై ఆశతో ఉం డడమే మనప్రాథమ్యాలుగా ఉంటాయంటూ మోడీ స్పష్టం చేశారు. భూమిని కాపాడుకునేందుకు ప్రకృతి విష యంలో ధర్మకర్తృత్వ భూమికను పోషిస్తూ భారత్ తన సంప్రదాయాలకు తగినట్లుగా దీర్ఘకాల మనుగడలో ఉండే పర్యావరణ జీవన సరళులనుప్రోత్సహిస్తుందన్నారు. మానవపరివారంలో సఖ్యతను పెంపొందించడం, ఆహారం, ఎరువులు, ఔషధ ఉత్పత్తుల సరఫరాలో రాజకీయాలు చోటు చేసుకోకుండా కృషి చేస్తుందన్నారు. అందువల్ల భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు సంక్షోభాలకు దారి తీయవన్నారు. భవిష్యత్ తరాలకు ఆశను కల్పించడం, సామూహిక విధ్వంసక ఆయుధాల వల్ల కలిగే దుష్ప్రరిణామాలు తగ్గించడం, దేశాల మధ్య నిజాయితీగల సఖ్యతను ప్రోత్సహిస్తామన్నారు. భారత్ జి20 ఎజెండా సమ్మిళితంగా, ప్రతిష్టాత్మకంగా, ఆచరణాత్మకంగా, నిర్ణయాత్మకంగా ఉంటుందన్నారు. భారత్ జి20 అధ్యక్ష బాధ్యత కాలంలో స్వస్థత, సామరస్యానికి ప్రాధాన్యత కల్పించేలా మనమంతా ఏకమవ్వాలన్నారు. మానవ కేంద్రీకృత ప్రపంచీకరణ అనే నూతన దృక్పథాన్ని రూపొందించడానికి మనమంతా కలసి పనిచేద్దామంటూ ప్రధాని మోడీ పేర్కొన్నారు.

## వరంగల్ కమిషనర్‌గా
# రంగనాథ్
## నర్సంపేట ఘటన వల్లే తరుణ్ జోషి బదలీ

**హైదరాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త:** వరంగల్ పోలీసు కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషిపై రాష్ట్ర ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. బుధవారం రాత్రి సర్కారు ఆకస్మికంగా బదిలీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. తరుణ్ జోషిని ఆకస్మికంగా బదిలీ చేయడానికి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తున్న వైఎస్సార్టీపిఅధినేత్రి షర్మిల కాన్వాయ్‌పై దాడి ఘటనే కారణమని విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ ఘటన సమయంలో పోలీసులు జాగ్రత్తలు తీసుకోలేని, కమిషనర్‌గా ఉన్న తరుణ్ జోషి అప్రమత్తంగా వ్యవహరించలేదని, పోలీసులు వైఫల్యం చెందారని సర్కార్ భావించింది. కాగా, తరుణ్ జోషి స్థానంలో హైదరాబాద్ ట్రాఫిక్ చీఫ్‌గావున్న ఎ.వి రంగనాథ్‌ను నియమించారు. సిటీ ట్రాఫిక్ చీఫ్‌గా ఇంకా ఎవరిని నియమించలేదు. రెండు మూడు రోజుల్లో భారీగా జరగనున్న ఐపిఎస్ అధికారుల బదిలీలలో ట్రాఫిక్ విభాగానికి నూతన బాస్‌ను నియమించే వీలుందని సమాచారం. కాగా తరుణ్ జోషిని డిజిపి కార్యాలయానికి అటాచ్ చేశారు.

## డిజిపి మహేందర్ రెడ్డికి సిఐడి ఇంఛార్జి బాధ్యతలు

**హైదరాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్ర సిఐడి ఇంఛార్జి బాధ్యతలను డిజిపి మహేందర్ రెడ్డికి అప్పగించారు. సిఐడి చీఫ్‌గా వున్న గోవింద్ సింగ్ బుధవారం పదవీ విరమణ చేయడం తెలిసిందే. ఆయన స్థానంలో నూతన అధికారి నియమించే వరకు మహేందర్ రెడ్డిని ఇంఛార్జిగా నియమిస్తూ సర్కారు ఆదేశా లు జారీ చేసింది.

## రాష్ట్రంలో తాజా కేసులు 4

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్30:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 4 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,089 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. 24గంటలో కరోనావల్ల మృతి చెందినటు్లగా నమోదు కాలేదు.

# మరింత బలోపేతం

≫ శంకుస్థాపన వేసే ప్రాంతంలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొనే సమావేశ ప్రాంగణం వంటి వాటి ఏర్పాట్లను ఒకటి రెండు రోజు రోజుల్లో పూర్తి చేయాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి స్థలాల పరిశీలనలకు మంత్రులు, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలన చేయాలన్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి నగరంలోన ట్రాఫిక్ రక్షణ ఏర్పాట్లు, ప్రణాళికలపైన ఇప్పటి నుంచే కసరత్తు చేయాలని పోలీసుశాఖ అధికారులను మంత్రి కెటిఆర్ ఆదేశించారు. హైదరాబాద్ నగరానికి అత్యంత కీలకమైన ఈ ప్రాజెక్టు ఏదో నియోజకవర్గానికి సంబంధించిన కార్యక్రమం కాదని, ఇది మొత్తం నగర ప్రజల జీవితాల్లో భాగం కానున్న ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు కావడం వల్ల నగర వ్యాప్తంగా ఉన్న అందరూ ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమం నిర్వహణలో భాగస్వాములు కావాలని కెటిఆర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఇందుకోసం అవసరమైన నగర ప్రజాప్రతినిధుల సమావేశాన్ని ఒకటిరెండు రోజుల్లో ఏర్పాటు చేయాలని మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, మహమూద్ అలీ, సబితా ఇంద్రారెడ్డిలకు మంత్రి కెటిఆర్ సూచించారు.

# లిక్కర్ స్కాంలో ఇడి దూకుడు

≫ సెల్‌నంబర్లతో పాటు ఈఎంఈఎ నంబర్ల వివరాలను కూ డా ఈడీ కోర్టుకు అందించింది. ఇదిలావుండగా ఈ కేసులో ఢిల్లీలోని ఆప్ సర్కారుకు సన్నిహితులైన వారి అరెస్టుల పర్వం కొనసాగుతూనే వుంది. ఇప్పటికే విజయ్ నాయర్ సహా మరికొందరు అరె స్టవగా తాజాగా ఏకంగా ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ముఖ్య అనుచరుడు అమిత్ అరోరాను ఈడీ అరెస్టు చేసింది. ఈ స్కాంలో అరోపా రెండున్నర కోట్ల రూపాయల లంచం తీసుకున్నాడని, తమ వద్ద అన్ని ఆధారాలు వున్నాయని ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టుకు తెలిపారు. అరోరాను మంగళవారం రా త్రి అరెస్టు చేసిన తరువాత ఆయనను బుధవారం ఉదయం రోస్ అవెన్యూ కోర్టులో హాజరు పరచిన ఈడీ అధికారులు దీనికి సంబంధించిన అన్ని వివరాలను కోర్టుకు అ ందించారు. అరోరా అరెస్టుతో లిక్కర్ స్కాంలో ఈడీ అరెస్టు చేసిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. మరో ఇద్దరిని సిబిఐ కస్టడీ నుంచి తమ కస్టడీలోకి తీసుకుంది. ఈడీ ఎఫ్ఐఆర్‌లో సమీర్ మహేంద్రు ఎ1గా వుండగా తాజాగా అమిత్ అరోరా కూడా చేరాడు. ఈ కేసులో ఇప్పటికే ఈడీ మూడు వేల పేజీలతో ఛార్జిషీట్ దాఖలు చేయడం తెలిసిందే. కాగా అమిత్ అరోరాను మరింతగా విచారిం చేందుకు రెండు వారాల కస్టడీకి ఇవ్వాలని కోరగా ఇందుకు రౌస్ అవెన్యూ కోర్టు తిరస్కరించింది. అరోరాను ఇప్ప టికే 22 సార్లు విచారించారని, కొత్తగా మళ్లీ ఎందుకు ప్రశ్నించాల్సిన అవసరం వుందని కోర్టు ఈ డీని కోరింది. ఇదే సమయంలో అరోరా తరపున ఆయన న్యాయవాది వాదనలు వినిపించారు. అమిత్ అరోరాను అరెస్టు చేయడం అన్యాయమని, ఆయన ఎప్పుడు విజయ్ నాయర్‌ను కానీ, మనీష్ సిసోడియాను కానీ కలవలేదని న్యాయవాది కోర్టుకు వెల్లడించారు. దీనికి ఈడీ స్పందిస్తూ అమిత్ అరోరాను ప్రశ్నించి మూడుసార్లు వాంగ్మూలం కూడా నమోదు చేశామని, తాజా పరిణామాలలో మరింతగా విచారిం చాల్సిన అవసరం వుందని తెలిపింది. దీంతో అరోరాను వారం రోజుల పాటు కస్టడీకి ఇస్తూ కోర్టు ఆదేశిం చింది. గురుగ్రాంలోని బడ్డీ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీకి డైరక్టర్‌గా వున్న అరోరాను మంగళవారం రాత్రి అరెస్టు చేసినట్లు ఈడీ కోర్టుకు తెలిపింది.

# ఆల్‌టైమ్ గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ

≫ 18,755.35వద్దముగిసింది. రెండుసూచీలకు ఇది రికార్డు ముగింపేనని చెప్పవచ్చు. ఇంట్రాడేలో 63,303.01 వద్ద సెన్సెక్స్, 18,765.20వద్ద నిఫ్టీ జీవనకాల గరిష్టంకు వెళ్లాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఎంఅండ్ఎం, అల్ట్రాటెక్‌సిమెంట్స్, పవర్‌గ్రిడ్, హెచ్‌యుఎల్, భారతి ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్ లాభాల్లో ముగిసాయి. ఇండస్‌ఇండ్‌బ్యాంక్, ఎస్‌బిఐ, హెచ్‌సిఎల్‌టెక్, ఐటిసి, బజాజ్‌ఫిన్‌సర్వ్, బజాజ్‌ఫైనాన్స్, టిసిఎస్ షేర్లు నష్టపోయాయి. మార్కెట్లు ముగిసే సమయానికి డాలరుతోపోలిస్తే రూపాయి మారకం విలువ 81.42వద్ద నిలిచింది. అంతర్జాతీయమార్కెట్ల సానుకూల తీరుతెన్నులు సూచీలపరుగకు దోహదంచేసాయి. అమెరికా ఫెడ్‌రిజర్వు ఛైర్మన్ జరోమ్‌పావెల్ కీలక సమావేశంలో మాట్లాడనున్నారు. వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉందని ఇన్వెస్టర్ల అంచనా. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు పీపాధర 84 డాలర్ల దిగువనే ఉంది. దేశీయంగా చూస్తే ఒక ఐటి మినహాయిస్తే అన్ని రంగాల్లోను కొనుగోళ్ల మద్దతు ఉంది.




బుధవారం న్యూఢిల్లీలో స్టార్టప్‌ల సదస్సుకు జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

# విఐపి బ్రేక్ దర్శనం ఉ.8 గం॥కే మొదలు

≫ చేరుకుని గదులు పొంది మరుసటిరోజు మధ్యాహ్నం సమయంలో ఖాళీ చేస్తుండటం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. వీటన్నిటినీ కొంతవరకు నియంత్రించి, వెంకన్న దర్శనార్థం విచ్చేస్తున్న సామాన్యభక్తులకు మరింత సంతృప్తిగా, త్వరగా స్వామివారి దర్శనం చేయించేలా అధికారులు కసరత్తుచేపట్టారు. దర్శనాల సమయం మార్పుతో తెల్లవారుజామున సుప్రభాతం, తోమాల, అర్చన సేవల తరువాత ఏకంగా సామాన్యభక్తుల దర్శనాలు అనుమతిస్తారు. తిరుమల ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాల సమయం మార్పు, అమలువిధానంపై ఇప్పటికే టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, సీనియర్ డిప్యూటీ ఇఓ పి.హరీంద్రనాథ్, ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, ఆలయ వర్గాలతో కూడా చర్చించి తగిన మార్పులు చేసేలా సూచించారు. (నేటి నుంచి) డిసెంబర్ 1వతేదీ నుంచి నెలరోజులపాటు విఐపి బ్రేక్‌దర్శనాలను ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అనుమతించనున్నారు. ఈ నెలరోజులు సాధ్యాసాధ్యాలు, ప్రోటోకాల్ విఐపి భక్తుల నుంచి వచ్చే సూచనలు, సలహాలు తీసుకుని తదుపరి ఈ సమయాన్ని నిరంతరాయంగా కొనసాగించనున్నారు.

**బ్రేక్‌లో గంటకు వెయ్యిమందికి దర్శనం!:**

సాధారణంగా తిరుమల ఆలయంలో సామాన్యభక్తుల క్యూలైన్‌లో స్వామివారి దర్శనాలను గంటకు 4వేలమందివరకు చేయిస్తుంటే, విఐపి బ్రేక్‌లో గంటకు వెయ్యిమంది భక్తుల వరకు దర్శనం చేయిస్తున్నారు. ఇలా రోజుకు దాదాపు నాలుగైదువేలమంది వరకు భక్తులను విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆనందనిలయంలో కులశేఖరపడి వరకు (శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన సన్నిధికి 10 అడుగుల ముందుకు)భక్తులను అనుమతిస్తారు. ఇదే విధానం ప్రస్తుతం అమలుచేస్తున్నారు. ఇలా చేయడం వల్ల గంటకు వెయ్యిమంది నుంచి 1200మంది వరకు భక్తులకు దేవదేవుని ప్రశాంతంగా దర్శనం చేయిస్తున్నారు. ఇలా ఏకంగా నాలుగైదువేలమంది భక్తులు వరకు విఐపి బ్రేక్ దర్శనాలు చేసుకొంటుండటంతో అమాంతం మూడున్నరగంటల నుంచి నాలుగుగంటల సమయం ఈ దర్శనాలకే సరిపోతుంది. ఆలయంలోపల ప్రస్తుతం సర్వదర్శనం భక్తులతోబాటు కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకారసేవ భక్తులతోబాటు ఆన్‌లైన్ 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు, సుపథం దర్శనాలు, ప్రత్యేక దర్శనాల భక్తులను జయవిజయుల వరకే మహాలఘులో అనుమతించి మూలమూర్తి వెంకన్నను అల్లంతదూరంగానే దర్శనం చేసుకోవాల్సి వస్తోంది.

**సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిచ్చేలా!:**

వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు వస్తున్న సామాన్యభక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవుతోంది. ఈ నేపథ్యంలో వీరందరికీ సకాలంలో మరింత సంతృప్తికరంగా ఆ దేవుని దర్శనం చేయించడానికి విఐపి బ్రేక్ దర్శనంలో మార్పులు చేశారు. గత ఆరునెలలుగా సామాన్యభక్తులు సరాసరి 70వేలమంది నుంచి 80వేలమంది వరకు ఉంటున్నారు. ఈ సంఖ్య లక్షమంది వరకు చేరినా సాఫీగా దర్శనం చేయించేందుకు టిటిడి అధికారులు సిద్ధమయ్యారు.

# మంత్రి గంగులకు సిబిఐ నోటీసులు

≫ శ్రీనివాస్ గత కొంతకాలంగా నకిలీ ఐపిఎస్‌గా చలామణి అవుతూ ఢిల్లీ లెవల్‌లో మోసాలకు పాల్పడుతున్నట్లు అధికారులు తెలుసుకున్నారు. మూడు రోజుల క్రితం ఢిల్లీలోని తమిళనాడు భవన్‌లో శ్రీనివాస్‌ను సిబిఐ అధికారులు అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. ఈ నేపథ్యంలోనే శ్రీనివాస్ వద్ద నుంచి కీలక సమాచారం తెలుసుకొని, ఫోన్ డేటా ఆధారంగా దర్యాప్తును కొనసాగిస్తున్నారు. అతడితో సంబంధం ఉన్నట్లు అనుమానిస్తున్న వ్యక్తులకు కూడా నోటిసులు జారిచేస్తున్నారు. అందులో భాగంగానే మంత్రి గంగుల కమలాకర్‌కు నోటిసులు జారిచేసారు. ఈ మధ్య కాలంలో జరిగిన కాపు సమ్మేళనంలో మంత్రి గంగుల కమలాకర్, ఎంపి గాయత్రి రవితో దిగిన సెల్ఫీ ఫోటోలు వైరల్‌గా మారాయి. దీంతో మంత్రి గంగుల కమలాకర్‌కు శ్రీనివాస్‌తో ఉన్న సంబంధాలపై ఆరాతీసేందుకు సిబిఐ అధికారులు నోటిసులు జారి చేసినట్లు తెలుస్తుంది. కాగా సిబిఐ అధికారులు ఇచ్చిన నోటిసులపై మంత్రి గంగుల కమలాకర్ స్పందించారు. శ్రీనివాస్ అనే వ్యక్తి ఒక గెట్ టూ గెదర్ పార్టీలో సిబిఐ అధికారినని పరిచయం చేసుకున్నాడని వివరించారు. ఈ విషయంపై వివరాలు తెలుసుకునేందుకు కరీంనగర్‌లోని తన నివాసానికి సిబిఐ అధికారులు వచ్చి నోటిసులు ఇచ్చినట్లు తెలిపారు. వేరే ఏ ఇతర కారణాలతో సిబిఐ అధికారులు రాలేదని స్పష్టం చేశారు. ఢిల్లీ వెళ్ళి సిబిఐ అధికారులకు ఏం జరిగిందో చెప్తానని పేర్కొన్నారు.

## వారం - వర్జ్యం

**1-12-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ
అష్టమి ఉ.11-16; శతభిషం ఉ.10-35
వర్జ్యం సా.04-41 ల 06-12
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వాహన యోగం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**మిథునం:** సంతానాభివృద్ధి ఆనందం కలిగిస్తుంది. ధార్మిక చింతన అలవడుతుంది.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఊహించని వార్తలు వింటారు.

**సింహం:** దేశాంతర ప్రయాణ సూచన. వ్యాపారులకు అనుకోని నష్ట సూచన.

**కన్య:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. క్రయ-విక్రయాలు సామాన్యం.

**తుల:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**వృశ్చికం:** స్త్రీలకు స్థిరాస్తి కలిసొస్తుంది. ఆర్థిక ఇబ్బందులుంటాయి. ఓర్పు అవసరం.

**ధనుస్సు:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఆకస్మిక ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**మకరం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. బాల్య మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** ఆలోచనలు ఫలిస్తాయి. ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.

**మీనం:** విద్యార్థులకు శుభ యోగం. ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచనలున్నాయి.

-పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మారుతున్న రూల్స్

≫ కల్పించేందుకే ఈ మార్పులుచేసామని ప్రకటించింది. ఎటిఎంకు వెళ్లేవారు డెబిట్‌కార్డుతో పాటు మొబైల్‌కూడా విధిగా తీసుకెళ్లాలి. ద్విచక్ర వాహనసంస్థ హీరోమోటోకార్ప్ తన మోటారుసైకిళ్లుస్కూటర్ల ధరలు రూ.1500కు పెంచుతోంది. డిసెంబరు ఒకటినుంచి అమలుకు రానున్నాయి. మోడల్, విక్రయ ప్రాంతాన్ని బట్టి ధరపెంపుపరిమాణం ఉంటుంది. తయారీ వ్యయభారం అధికం కావడంతో వాహనధరలను సవరించాల్సి వచ్చిందని కంపెనీ వెల్లడించింది. డిజిటల్‌రూపీకూడా గురువారం నుంచే అమలుకురానుంది. రిటైల్ డిజిటల్ రూపాయి ప్రయోగాత్మకప్రాజెక్టును డిసెంబరు ఒకటినుంచి ప్రారంభించనున్నట్లు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. తొలుత నాలుగునగరాల్లో ప్రారంభించి తదుపరి మరో తొమ్మిదినగరాల్లో ఈసేవలు విస్తరిస్తారు. ప్రస్తుతం ఎస్‌బిఐ, ఐసిసిఐబ్యాంకు, యెస్‌బ్యాంకు, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంక్‌లు ఈ లావాదేవీల్లో పాల్గొంటాయి. డిజిటల్‌రూపాయిని టోకువిభాగంలో నవంబరు ఒకటిన ఆర్‌బిఐ ప్రారంభించింది. గడచిన కొన్ని నెలలుగా వంటగ్యాస్ సిలిండర్‌ధరలో ఎలాంటి మార్పురావడంలేదు. నవంబరులో వాణిజ్యసిలిండర్‌ధరను ఆయిల్ మార్కెటింగ్‌కంపెనీలు రూ.115 వరకూ తగ్గించాయి. ఒకటవ తేదీ మరోసారి రేట్లు సవరిస్తామని ప్రకటించాయి.

# విరాళాల వరద

≫ అధికంగా విరాళాలు అందాయి. ఇక పశ్చిమబెంగాల్‌లోని తృణమూల్ కాంగ్రెస్‌కు 43 లక్షలు మాత్రమే వచ్చాయి. సిపిఎం పార్టీకి ప్రభుత్వానికి కేరళలో 10.05 కోట్ల రూపాయలు విరాళాలు అందాయి. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు 2021 మార్చి ఏప్రిల్ నెలలమధ్య జరిగాయి. కేరళలోకూడా అసెంబ్లీ ఎన్నికలు గత ఏడాది ఏప్రిల్‌లోనే జరిగాయి. నాలుగు నేషనల్‌పార్టీలు ఇటీవలే తమ తాజా విరాళాల వివరాలను ఎన్నికల సంఘానికి అందించాయి. దీనితో ఎన్నికలసంఘం కూడా బుధవారం ఈ నివేదికలను బహిర్గతంచేసింది. ప్రజాప్రాతినిధ్య చట్టం కింద పార్టీలుకూడా వారి వారి పార్టీ విరాళాలను 20 వేలకుపైబడి అందుకున్నట్లయితే వాటిని ఎన్నికలసంఘానికి తెలియజేయాలి. ఎన్నికల ట్రస్టులు, ప్రూడెంట్ ఎలక్టోరల్ ట్రస్టు వంటివికూడా పార్టీలకు విరాళాలు ఇచ్చాయి. ఇవన్నీ కదూఅ ఈసారి బిజెపికే అధికంగా విరాళాలిచ్చాయి. పంజాబ్, ఢిల్లీల్లో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీకి 44.54కోట్ల విరాళాలు వచ్చినట్లు తెలిపింది. ఇప్పటివరకూ మూడు రాష్ట్రాల్లో ఈ పార్టీ అధికారంలో ఉంది. అంతేకాకుండా తాజా ఆడిట్‌నివేదికల్లో ఎన్నికల వ్యయం 30.30 కోట్లవరకూ అయినట్లు చూపించింది. గత అక్టోబరులోనే నివేదించింది. ఢిల్లీ పంజాబ్‌లతోపాటు గోవాలోకూడా గుర్తింపు పొందిన పార్టీగా ఆప్ కొనసాగుతోంది.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:30/11/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 829842
2nd Prize Rs.7000/- 42926
3rd Prize Rs.3500/-
06265 09158 13083 52610 53385
62346 67967 77695 92207 99974
4th Prize Rs.200/-
0217 3889 4122 6358 7050 7384 8448
8771 9375 9717
5th Prize Rs.100/-
0656 1754 1928 2081 4419 5088 6245
7151 8075 9240
6th Prize Rs.50/-
0021 2199 3094 4806 6369 7543 9282
0023 2205 3135 4827 6371 7628 9306
0135 2281 3151 4848 6378 7766 9418
0156 2359 3421 4916 6510 8099 9690
0460 2418 3457 5043 6534 8102 9896
0671 2546 3472 5044 6550 8177 9899
0799 2594 3745 5068 6554 8187 9952
0834 2612 3783 5348 6591 8201 9955
0930 2624 4022 5380 6669 8377 9976
1087 2679 4166 5672 6934 8501 9983
1241 2779 4345 5697 7122 8533
1593 2992 4409 5780 7246 8544
1669 2999 4538 5841 7335 8919
1673 3033 4645 5908 7453 9091
2054 3088 4675 6291 7527 9277

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 926671
2nd Prize Rs.7000/- 59091
3rd Prize Rs.3500/-
07391 09524 15516 16198 16904
34458 35361 37351 77783 89546
4th Prize Rs.200/-
0313 1191 1369 3999 5641 5960 6020
7189 7303 7578
5th Prize Rs.100/-
0420 0722 0817 5800 6006 6702 6973
8763 9052 9906
6th Prize Rs.50/-
0006 1566 4697 5762 7309 8290 9302
0047 1587 4748 5932 7323 8336 9444
0148 1811 4974 6158 7337 8432 9549
0278 1943 4978 6161 7397 8487 9577
0439 2306 5014 6202 7457 8534 9654
0527 2578 5110 6231 7594 8785 9658
0531 2934 5170 6365 7655 8790 9740
0562 3258 5189 6407 7663 8870 9832
0889 3422 5199 6408 8061 8877 9847
1042 3503 5412 6553 8080 8904 9911
1116 3685 5488 6581 8123 9093
1286 3963 5622 6658 8173 9119
1288 4278 5631 6773 8207 9139
1323 4390 5677 6833 8269 9145
1540 4669 5728 7251 8273 9214

**ROSA DEER PEARL WEDNESDAY**
DrawDate on:30/11/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 981765
2nd Prize Rs.7000/- 01677
3rd Prize Rs.3500/-
07034 11779 26603 26879 31715
55787 67086 76953 80248 85316
4th Prize Rs.200/-
0536 2403 3064 3198 4911 5120 6653
6780 7261 7419
5th Prize Rs.100/-
0200 1049 1674 3032 4333 4625 5216
6519 8828 9525
6th Prize Rs.50/-
0202 1211 2656 4857 6763 8150 9163
0223 1265 2765 4944 7021 8218 9186
0250 1299 2908 4973 7141 8270 9211
0278 1399 3244 5023 7359 8361 9546
0285 1552 3252 5034 7436 8430 9554
0301 1591 3530 5073 7445 8578 9569
0331 1784 3580 5096 7464 8639 9686
0407 1821 3666 5853 7678 8730 9724
0491 1937 3733 5859 7714 8769 9739
0562 2059 3755 5983 7771 8854 9999
0650 2091 3799 5987 7833 8915
0658 2214 4197 6030 7839 9110
0780 2345 4270 6069 8109 9119
0861 2467 4347 6559 8117 9130
0936 2497 4368 6677 8126 9153

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 459838
2nd Prize Rs.7000/- 76238
3rd Prize Rs.3500/-
06270 06390 09953 15483 40781
44831 58635 61814 62676 77068
4th Prize Rs.200/-
1452 3227 3687 3719 4302 4922 5173
5668 6079 7675
5th Prize Rs.100/-
2930 3299 4410 4891 5201 7011 7098
7737 8156 9378
6th Prize Rs.50/-
0246 0998 2625 4305 5868 7641 8924
0359 1057 2635 4417 6000 7679 8951
0453 1284 2673 4795 6035 7686 9276
0464 1337 2782 4859 6084 7688 9642
0483 1339 2916 4881 6149 7750 9737
0489 1356 2922 4954 6215 7763 9747
0510 1390 3153 4978 6291 7886 9748
0627 1399 3257 5047 6354 7912 9764
0639 1616 3401 5112 6379 7958 9848
0676 1673 3437 5324 6654 7983 9997
0688 1747 3724 5455 6698 8187
0734 1848 3823 5461 6749 8275
0786 2139 3923 5524 6801 8581
0904 2238 4108 5670 6910 8659
0942 2277 4195 5721 7451 8866

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:30/11/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 574624
2nd Prize Rs.7000/- 13216
3rd Prize Rs.3500/-
00481 02462 06542 15875 28282
38093 46231 53012 65046 81992
4th Prize Rs.200/-
0966 1188 1763 3991 4370 5080 5160
5951 9894 9926
5th Prize Rs.100/-
0753 1305 2067 2785 5258 7034 8795
8914 8956 9880
6th Prize Rs.50/-
0249 2233 3411 5184 6511 7715 9162
0367 2418 3414 5279 6589 7744 9400
0480 2746 3699 5318 6598 7899 9409
1096 2777 3798 5389 6712 7906 9552
1146 2798 3813 5531 6750 7977 9569
1262 2887 3859 5576 6800 8117 9718
1277 2907 3946 5801 6901 8163 9735
1314 3003 4141 5833 7045 8231 9931
1390 3017 4143 5851 7241 8331 9976
1779 3067 4385 5931 7265 8338 9995
1782 3195 4830 6119 7390 8523
1869 3218 4975 6161 7436 8555
2078 3240 5058 6312 7479 8713
2084 3241 5132 6352 7544 9130
2136 3254 5139 6429 7571 9136

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 642589
2nd Prize Rs.7000/- 78606
3rd Prize Rs.3500/-
19055 19568 46413 47873 48407
52359 54769 64704 68986 87111
4th Prize Rs.200/-
0312 0908 2299 2749 4613 5400 7002
7540 8015 8288
5th Prize Rs.100/-
0756 1056 1147 1996 2781 3734 5050
5135 8963 9254
6th Prize Rs.50/-
0094 1188 2891 4154 6038 8258 9424
0253 1225 3428 4166 6416 8313 9440
0286 1493 3454 4169 6879 8363 9450
0381 1753 3501 4393 6967 8460 9504
0462 1782 3531 4442 7175 8537 9516
0496 1895 3625 4462 7272 8547 9574
0548 2015 3627 4511 7392 8795 9579
0602 2031 3745 4735 7405 8855 9665
0623 2083 3765 5094 7443 9022 9720
0703 2135 3768 5180 7577 9037 9991
0755 2192 3804 5210 7921 9041
0767 2284 3821 5237 7944 9081
0797 2291 3856 5676 8064 9099
0944 2377 3966 5722 8146 9259
1023 2681 4016 5832 8243 9300

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:30/11/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 236949
2nd Prize Rs.7000/- 24631
3rd Prize Rs.3500/-
02378 07092 22998 30312 36227
46413 53655 63196 74735 87059
4th Prize Rs.200/-
1573 3471 4038 4975 5176 5764 5907
7112 7218 8966
5th Prize Rs.100/-
0521 0600 1526 2456 2977 3771 6269
6540 7575 9664
6th Prize Rs.50/-
0057 0723 2990 4940 6067 7468 8837
0069 0868 3245 4942 6155 7511 8938
0104 1056 3409 4972 6247 7871 8944
0118 1140 3488 5008 6337 8133 8993
0205 1450 3657 5084 6375 8184 9063
0253 1709 3659 5139 6393 8197 9137
0315 1786 3728 5342 6498 8286 9251
0321 1836 3860 5362 6760 8331 9288
0348 2173 4034 5377 6863 8401 9295
0503 2372 4078 5425 6910 8589 9316
0549 2517 4103 5500 7007 8615
0564 2708 4214 5527 7024 8672
0597 2713 4294 5578 7119 8695
0618 2759 4566 5579 7142 8704
0720 2985 4775 5789 7323 8800

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 692443
2nd Prize Rs.7000/- 70462
3rd Prize Rs.3500/-
04100 15390 23155 31713 40771
43886 60542 64812 94000 98890
4th Prize Rs.200/-
0163 2437 2750 3210 4044 5344 5363
7956 8018 8340
5th Prize Rs.100/-
3201 3231 3668 5076 5097 5200 5907
7072 7357 9610
6th Prize Rs.50/-
0081 1217 3659 5634 6756 7955 9386
0137 1259 3787 5686 6926 7970 9419
0171 1276 3794 5713 6977 8009 9543
0341 1307 3915 5803 7063 8167 9559
0430 2165 3963 5840 7126 8501 9597
0494 2171 3981 5905 7285 8528 9642
0608 2354 4076 5937 7487 8576 9690
0618 2416 4194 5940 7521 8715 9719
0651 2674 4218 5944 7658 8781 9766
0747 2814 4315 6007 7673 8799 9776
0798 3207 4457 6060 7709 9105
0822 3565 4969 6089 7831 9129
1125 3571 5088 6292 7917 9164
1161 3606 5266 6309 7941 9229
1175 3635 5375 6539 7942 9296

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:30/11/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 125245
2nd Prize Rs.7000/- 47741
3rd Prize Rs.3500/-
28683 44296 49647 58152 59017
62664 68435 79363 83604 84342
4th Prize Rs.200/-
0608 0642 3025 4307 6606 6912 7726
9362 9525 9632
5th Prize Rs.100/-
0712 2003 3381 3389 5266 7330 7943
9039 9406 9432
6th Prize Rs.50/-
0038 1892 3227 4407 5767 7352 8395
0235 2309 3447 4448 5865 7384 8444
0489 2320 3453 4458 5970 7574 8621
0682 2345 3461 4543 6006 7637 8718
0740 2366 3502 4671 6016 7779 9268
0884 2385 3652 4777 6160 7899 9461
1328 2537 3722 4881 6226 7932 9480
1405 2712 3741 4948 6365 7987 9574
1464 2834 3836 5037 6374 8015 9724
1468 2859 3870 5238 6493 8060 9838
1522 2944 3905 5322 6579 8185
1554 2980 4101 5384 6643 8293
1576 3098 4283 5495 6741 8361
1726 3108 4320 5679 6950 8367
1809 3211 4402 5716 7044 8390

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 954801
2nd Prize Rs.7000/- 34579
3rd Prize Rs.3500/-
13773 29672 33218 34558 34709
41289 74308 87810 90342 96050
4th Prize Rs.200/-
2076 3260 3495 3900 4300 4366 5690
6179 7527 9743
5th Prize Rs.100/-
0920 1927 2539 2878 5962 6291 7023
7495 7893 8508
6th Prize Rs.50/-
0075 1850 3066 5061 6100 7541 9227
0081 1877 3187 5153 6265 7577 9297
0157 2013 3405 5165 6501 7704 9371
0326 2014 3506 5238 6612 8104 9624
0445 2171 3517 5406 6636 8135 9715
0664 2227 3694 5444 6799 8145 9751
0680 2354 3711 5507 6856 8155 9818
0828 2389 3989 5629 6942 8192 9896
0860 2424 4112 5661 7078 8197 9957
0947 2525 4294 5748 7227 8584 9985
1266 2529 4356 5765 7278 8784
1312 2638 4439 5897 7280 8814
1600 2666 4485 6051 7387 8980
1664 2898 4730 6094 7452 9134
1673 3061 4949 6095 7483 9152

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:30/11/22

SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 436717
2nd Prize Rs.7000/- 71756
3rd Prize Rs.3500/-
14641 25505 36199 47203 47812
58318 69306 71538 82510 93646
4th Prize Rs.200/-
1135 3886 4043 4623 4633 5784 8124
9139 9618 9963
5th Prize Rs.100/-
0074 1065 1198 1545 3350 5414 7306
8290 8406 8901
6th Prize Rs.50/-
0131 2404 3790 5910 7137 8351 9483
0391 2420 3915 5912 7149 8417 9549
0728 2671 3961 5999 7165 8640 9573
0807 2970 4095 6330 7268 8865 9611
0860 2982 4103 6340 7719 8897 9791
0892 3003 4113 6364 7744 8955 9799
0931 3206 4138 6736 7755 8963 9824
1084 3209 4834 6761 7813 9009 9901
1244 3299 4835 6788 7910 9132 9982
1470 3330 4957 6847 8062 9172 9990
1774 3390 5178 6881 8119 9236
1903 3440 5293 6945 8158 9250
2340 3547 5538 6975 8213 9253
2349 3549 5555 7018 8225 9334
2392 3559 5772 7022 8236 9343

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 768462
2nd Prize Rs.7000/- 24315
3rd Prize Rs.3500/-
13626 24564 35254 35713 46119
57382 68166 79340 81237 92193
4th Prize Rs.200/-
0646 0935 1797 2609 4458 4805 6016
8143 8700 9339
5th Prize Rs.100/-
0040 1021 1185 2750 3079 3807 4180
6136 6280 8035
6th Prize Rs.50/-
0051 2523 4008 4948 6273 7557 8660
0226 2706 4046 5018 6282 7633 8973
0251 2811 4092 5210 6338 7739 9019
0409 2936 4206 5235 6432 7821 9099
0438 2964 4271 5262 6581 7842 9274
0458 3125 4346 5289 6619 7883 9321
0658 3129 4477 5423 6621 7898 9873
0817 3154 4500 5441 6701 7935 9887
0966 3180 4551 5625 6894 8086 9965
1404 3436 4649 5798 6895 8087 9982
1584 3561 4651 5824 6901 8098
1886 3607 4773 5834 6985 8136
2038 3657 4841 5917 7203 8415
2356 3748 4862 6011 7291 8463
2409 3800 4896 6093 7314 8477



కుటుంబంతో సహా టోక్యోలో మకాం

# జాక్‌మా జాడ ఎక్కడ?

**బీజింగ్, నవంబరు 30:** చైనా ప్రభుత్వ విధానాలపై విమర్శలుచేసి ఆదేశ పాలకుల ఆగ్రహానికి గురయిన ప్రముఖ వ్యాపారవేత్త జాక్‌మా గత కొంతకాలంగా బయటకనిపించడంలేదు. దీనితో ఆయన ఎక్కడ ఉంటున్నారు ఏంచేస్తున్నారన్న అంవంపై తీవ్రస్థాయిలో చర్చజరుగుతోంది. ఆలీబాబా వ్యవస్థాపకుడు జాక్‌మా ఒకప్పుడు సమావేశాలు, పర్యటనలు, ప్రసంగాలతో తీరికలేకుండా గడిపేవారు. నిత్యం ఏదో ఒక అప్‌డేట్‌తో వార్తల్లో నిలిచేవారు కానీ గత కొంతకాలంగాపూర్తిగా అదృశ్యం అయ్యారు. టెక్ వ్యాపారాలు వాటియజమానులపై చైనా విరుచుకుపడటం ప్రారంభించినప్పటినుంచి జాక్‌మా జాడలేకుండాపోయింది ప్రస్తుతం ఆయన ఎక్కడ ఉంటున్నారనేది చాలామందికి ఓ అంతుచిక్కని ప్రశ్నగా మారిపోయింది. బ్రిటన్ ఫైనాన్షియల్ టైమ్స్ లో ఒక ఆసక్తికరకథనం పరికిస్తే జాక్‌మా ఆయన కుటుంబంతోకలిసి గత ఆరునెలలుగా జపాన్‌రాజధాని టోక్యోలో ఉంటున్నారు. ఆయన వ్యవహారాలు చక్కబెడుతున్న ఇద్దరు కీలక వ్యక్తులుచెప్పారని ఆ పత్రిక పేర్కొంది. ఆయన తరచూ అమెరికా, ఇజ్రాయెల్‌లలో పర్యటిస్తున్నారు. వ్యక్తిగత వంటమనిషి, భద్రత ఆసిబ్బంది మాత్రమే ఆయన వెంట ఉంటున్నట్లు సమాచారం. టోక్యోలో అసలు ఎలాంటి హడావుడిలేకుండా చాలాసాధారణజీవితం గడుపుతున్నట్లు తెలుస్తోంది. వీలైనంతవరకూ ప్రజాకార్యాక్రమాలకు దూరంగా ఉంటున్నారు. టోక్యో నడిబొడ్డున ఉన్న గింజా జిల్లాప్రాం తంలోని ప్రైవేటు వ్యక్తుల క్లబ్బులు, ఇంపీరియల్‌ప్యాలెస్‌కు ఎదురుగా ఉన్న మరునౌచీ ఆర్థిక జిల్లలో ఉన్న మరో క్లబ్ ఇక్కడే ఆయన ఎక్కువగా సేద తీరుతున్నట్లు సమాచారం. జాక్‌మా ఆధునిక కళారూపాలపై కూడా ఆసక్తిపెంచుకుంటున్నట్లు సమాచారం. వాటిని విరివిగా సేకరిస్తున్నారని సమాచారం. కాలక్షేపం కోసం స్వయంగా వాటర్‌కలర్స్‌తో పెయింటింగ్స్ కూడా వేస్తున్నట్లు తెలుస్తోంది.

మరోవైపు యాంట్‌గ్రూప్, ఆలీబాబాయేకాకుండా ఆయన వ్యాపార సామ్రాజ్యాన్ని ఇతర రంగాలకు విస్తరించేయోచనలో ఉన్నారట. దానికి సంబంధించిన ప్రణాళికలను ఆయన జపాన్‌లోనే రూపొందించినట్లు ఆ కథనంలో ఉంది. ముఖ్యంగా సుస్థిర అభివృద్ధికి దోహదంచేసే రంగాల్లోకి విస్తరించేందుకు ఆసక్తిగా ఉన్నారని సమాచారం. అలాగే రెండుప్రధాన కంపెనీల్లోని బాధ్యతల్ని చాలావరకూ కొత్తతరానికి అప్పగించారని తెలుస్తోంది. చివరకు ధాతృత్వసంస్థ జాక్‌మా ఫౌండేషన్ కార్యకలాపాలుసైతం తగ్గించేసినట్లు సమాచారం. కరోనా వెలుగులోకి వచ్చిన తొలినాళ్లలో ప్రపంచ వ్యాప్తంగా విస్తృతంగా మాస్క్‌లు పంపిణీచేసి ఈ సంస్థ వార్తల్లోనిలిచింది. వ్యాపారాలపై చైనా విధిస్తున్న నియంత్రణలపై జాక్‌మా బహిరంగంగా విమర్శలుచేయడంతో ఆయనకు కష్టకాలం మొదలయింది.

జిన్‌పింగ్ నేతృత్వంలోని సర్కార్ ఆయన సంస్థలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. యాం ట్‌గ్రూప్ ఐపిఒను అడ్డుకుంది. తర్వాతనుంచే చైనాలోప్రైవేటు టెక్‌కంపెనీలపై అక్కడి ప్రభుత్వం విరుచుకుపడటం ప్రారంభించింది.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో గాడితప్పిన పాలన

## రెగ్యూలర్ ఇఒ నియామకమే



**శ్రీకాళహస్తి,నవంబర్ 30 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెగ్యూలర్ ఇఒను నియమించకుంటే పరిపాలన ఇంకా గాడి తప్పుతుందనే అభిప్రాయం వ్యక్తమౌతుంది. సుమారు ఏడాదిగా ఇక్కడి ఆలయానికి తిరుపతి ఆర్‌జెసి నిఫుల్ అడిషనల్‌చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన 13 జిల్లాల్లో దేవాదాయ శాఖకు సంబంధించిన పరిశీలించాల్సి ఉంది. దాంతో ఆయన శ్రీకాళహస్తీశ్వరాలయం పరిపాలన మీద పూర్తిస్థాయి దృష్టి సారించలేక పోతున్నారు. ఇక్కడ గతంలో పని చేసిన ఇఒను వారి పేరెంట్ డిపార్టుమెంట్ రెవెన్యూ శాఖకు బదిలి చేసారు. దాంతో ఇక్కడ ఆలయానికి ఫుల్ అడిషనల్ చార్జి ఇఒగా తిరుపతి ఆర్‌జెసిని నియమించారు.

**ఆలయంలో గాడితప్పుతున్న పాలన:** శ్రీకాళహస్తీశ్వరాలయ పాలన గత ఆర్నెల్లుగా గాడి తప్పుతుంది. ఇక్కడ రెగ్యూలర్ ఇఒ లేకపోవటంతో సిబ్బంది మొక్కుబడిగా పని చేస్తున్నారు. ఇక ఇక్కడ గతంలో ఎన్నడూ లేని విధంగా పరిపాలన గాడి తప్పుతుంది, దళారుల ఇష్టారాజ్యంగా మారింది. ఇక నెలలో రెండు సార్లు అంతర్గత బదిలీలతో పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారుతుంది. ఇక్కడ దళారులు రోజూ కనీసం రూ.4-5వేలు అక్రమ సంపాదనకు పాల్పడుతూ సంస్కరణలు అమలు జరగటం లేదు. ఒకప్పుడు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు పరిపాలిస్తే నేడు ఆలయాన్ని దళారుల పాలన రెగ్యూలర్ ఉద్యోగులకు సవాలుగా మారింది. ఇక్కడి ఆలయంలో 'దళారులను నియంత్రించే శక్తి శివయ్య రెగ్యూలర్ ఉద్యోగులకు, అధికారులకు ఇవ్వలేదు.' ఎవరైనా దళారులను ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారు.

ఇక్కడ సమస్య దళారులు. వారికి అండ రాజకీయ నాయకులు. సమస్య వస్తున్నది దళారులతో. అయితే ఏదైనా జరిగితే రెగ్యూలర్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు బలి అవుతున్నారు. ఇందుకు ఉదా హరణ శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న నారదపుష్కరిణిలో ఓ రాజకీయ పార్టీ జెండాలు కట్టారు.బ్యానర్లు ఏర్పాటు చేసారు. ఇక్కడ కార్యక్రమాలు ఏర్పాటుచేసుకున్నట్లు రాజకీయ పార్టీ ప్రకటించింది.కానీ ఎవ్వరూ స్పందించలేదు.తీరా ఈ అంశం వివాదాస్పదం కావటంతో ఓ సెక్యూరిటిని అక్కడ నుంచి పంపించి చేతులు దులుపుకున్నారు.రెగ్యూలర్ ఇఒ లేక పోవటంతో ఖచ్చితమైన నిర్ణయాలు తతీసుకోలేక పోతున్నారు. ఇక సిబ్బంది కూడా తెంపుగా పని చేయాలేక పోతున్నారు.

**పాలకులు చొరవ చూపాలి:** సుమారు పది నెలల నుంచి ఇక్కడ ఫుల్ అడిషనల్ చార్జి ఇఒ లేదు. పాలకులు ఎందుకో స్పందించటం లేదు. తిరుపతి ఆర్‌జెసినే రెగ్యూలర్‌గా నియమిస్తే ఆయన కఠిన చర్యలు తీసుకుంటారు.గతంలో ఇక్కడ పని చేసిన ఇఒనే కొనసాగించాలని పాలకులు భావించారు.కానీ ఎందుకో ఆ ప్రయత్నం ఫలించలేదు. దాంతో ఆయన ఇటీవల బ్యాంకులోని బంగారు నగలను అప్పగించారు.ఇక్కడ ఆర్‌జెసిని రెగ్యూలర్‌గా ఇఒగా నియమిస్తే ఆయన ఇక్కడే తిష్ట వేస్తారు.పరిపాలన సరి చేస్తారు. కానీ ఆర్‌జెసిని ఫుల్ అడిషనల్ చార్జిగా నియమించటంతో ఆయన ద్వితీయ పాత్రాభినయం చేస్తున్నారు. రద్దీ రోజుల్లో ఇఒ క్యాంపులకు వెళ్లటంతో ఇక్కడ పరిస్థితి ఆగమ్యగోచరంగా మారుతుంది. దళారుల ఇష్టా రాజ్యంగా మారుతుంది.

# శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు తిరుపతిలోనే

## మాధవంలో ప్రత్యేక కౌంటర్ ప్రారంభం

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవాణి ట్రస్ట్‌కు విరాళాలిచ్చి,విఐపి బ్రేక్ దర్శనాలు కోరుకునే భక్తులకు ఆఫ్‌లైన్‌లో టిక్కెట్ల జారీని ఇకపై(నేటి నుంచి)తిరుపతిలోనే అందుబాటులోకి తీసుకువచ్చారు. తిరుపతి శ్రీనివాసంలోని మాధవం విశ్రాంతి గృహంలో ఈ శ్రీవాణి టిక్కెట్లు ప్రత్యేక కౌంటర్లు యూనియన్ బ్యాంకు ఆప్ ఇండియా నిర్వహిస్తుంది. ఈ కౌంటర్లను బుధవారం ఉదయం తిరుపతి జెఇఒ వీరబ్రహ్మం లాంఛనంగా ప్రారంభిం చారు. ఇది వరకు తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనంలో ఈ కౌంటర్లుఉండేవి. అయితే ఆఫ్ లైన్‌లో టిక్కెట్లు కొనుగోలుచేసే భక్తులు తిరుమలకు చేరుకుని అవసరమైన ఆధారాలతో దరఖాస్తుచేసు కుని, గదులు లభించకుంటే ఇబ్బందులు పడు తున్నారు. దీంతో టిటిడి పాలకమండలి, అధికా రులు ఈ శ్రీవాణి బ్రేక్ టిక్కెట్ల కౌంటర్లను తిరుపతి లోని మాధవంకు తరలించారు.ఇక్కడ కౌంటర్ల ద్వారా ఉదయం 8గంటల నుంచి రాత్రి 10గంటల వరకు టిక్కెట్లుజారీచేస్తారు. తిరుమలలో సామాన్య భక్తులకు వసతి ఇబ్బందులు ఎదురవుతున్నాయనే కారణంగా కూడా డిసెంబర్ 1వతేదీ (నేటి)నుంచి ఆఫ్‌లైన్‌లో శ్రీవాణి ట్రస్ట్ విఐపి బ్రేక్ టిక్కెట్లును భక్తులకు తిరుపతి మాధవం విశ్రాంతి నిలయం (శ్రీనివాసం ఆవరణలో ఉన్న)లోనే జారీచేసేలా కౌంటర్లుప్రారంభించారు. గదులు కూడా ఇందులోనే భక్తులకు కేటాయిస్తారు. ఈ కార్యక్రమంలో టిటిడి సిఇ నాగేశ్వరరావు, యుబిఐ రీజనల్ అధికారి శ్రీరాంప్రసాద్, చీఫ్‌మేనేజర్లు బ్రహ్మయ్య, నగేష్ కుమార్, విజిఒ మనోహర్, డిప్యూటీ ఇఒ పార్వతి, ఇఇ కృష్ణారెడ్డి,ఎఇఒ ధనంజయులు పాల్గొన్నారు. కాగా తొలిటిక్కెట్లను గుంటూరుకు చెందిన ఎస్. లక్ష్మీహరీష్, జి.రూపసింధుకు జెఇఒ వీరబ్రహ్మం అందజేశారు. తిరుపతిలో ఆర్టీసి బస్టాండు, రైల్వే స్టేషన్‌కు చేరుకున్న భక్తులు మాధవంకు వచ్చి ఆప్ లైన్‌లో (10వేలరూపాయలు విరాళం, 500 రూపా యలు టిక్కెట్)శ్రీవాణి బ్రేక్‌దర్శనంటిక్కెట్లు అందు కోవచ్చు. ఈ ట్రస్ట్‌కు ఇచ్చే విరాళాల ద్వారా 1500 ఆలయాలు నిర్మించేందుకు టిటిడి అనుమతించింది.

# గురజాడ పురస్కారమే నాకు ఆశీస్సులు

## ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు



**విజయనగరం, ప్రభాత వార్త :** గురజాడ పురస్కారాన్ని ఆశీర్వచనంగా భావిస్తున్నానని ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు పేర్కొన్నారు. గురజాడ వర్ధంతిని పురస్కరించుకుని గురజాడ సంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో చాగంటి కోటేశ్వరరావుకు బుధవారం గురజాడ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ గురజాడ గ్రాంధికానికి దూరంగా జరిగి వ్యవహారిక భాషలో రచనలు చేయడం ఆరోజుల్లో అతిపెద్ద విప్లవమని కోటేశ్వరరావు అభిప్రాయపడ్డారు. గురజాడ అప్పారావును వాల్మీకితో పోల్చుతూ మహర్షి ఎలాగైతే ఆవేదన చెంది రక్తం నిండిన నయనాలతో రచనలు చేసారో, గురజాడ కూడా అలనాటి సమాజంలోని దురాచారాల పట్ల గుండె రగిలిపోయే రచనలు చేసారని చాగంటి కొనియాడారు. గురజాడ పురస్కారం చాగంటికా అన్న వివాదాన్ని సున్నితంగా ఖండిస్తూ తాను గురజాడ పురస్కారాన్ని చేతులతో స్వీకరించి తలపై గురజాడ ఆశీస్సుగా భావించినట్లు పేర్కొన్నారు. గురజాడ పురస్కారం తనకు అందజేయడంలో సమాఖ్య వారికి ఇబ్బందిగా ఉన్నట్లయితే రద్దు చేసుకోవచ్చునని తాను సూచించినట్లు చాగంటి వివరించారు. ఎవరికీ పురస్కారం ఇచ్చినా తాను కార్యక్రమానికి హాజరై గురజాడ పట్ల తన గౌరవాన్ని చాటుకుంటానని ఆయన చెప్పారు. గురజాడ రచనలు గురించి కోటేశ్వరరావు ప్రస్తావిస్తూ ఏదో రాత్రిళ్లు నిద్రపట్టని సమయంలో వచ్చిన ఆలోచనల నుంచి మహాకవి రచనలు పుట్టలేదని... సమాజాన్ని ఏకాగ్రతతో పరిశీలించి సమస్యలపై పూర్తి అవగాహన ఏర్పరుచుకుని రచనలు చేసినందునే అవి శాశ్వతత్వాన్ని పొందాయని ఆయన అభివర్ణించారు. గురజాడ అత్యంత గంభీరంగా తన రచనలు ద్వారా దేశ భక్తిని ప్రకటన చేసారని చాగంటి ప్రస్తుతించారు. అలాగే ప్రకృతిని నిశితంగా పరిశీలించి రచనలుగావించారన్నారు. గురజాడ స్పృశించని అంశం లేదని... ఆయన కవిత్వాన్ని ఆశ్వాదించని మనిషి ఉండరన్నారు. నిజానికి సాహిత్యంలో గురజాడకు నోబెల్ బహుమతి ఇవ్వాలని పేర్కొన్నారు. గురజాడ స్పూర్తిని ప్రకాశం పంతులు, ఘంటసాల వంటి వారు ప్రదర్శిస్తూ సొంత లాభం కొంత మానుకొని పొరుగువారికి సాయపడవోయ్ అన్న తీరున వ్యవహరించారన్నారు. గురజాడ మొత్తం భారత జాతికి ముత్తాత వంటివారన్నారు. గురజాడ రాసిన దేశభక్తి గేయాలను పిల్లలకు నేర్పిస్తే గొప్ప దేశభక్తులుగా తయారవుతారన్నారు. తాను ఆయన దేశభక్తి గేయాలపై మాట్లాడి ఆయన పాదాలకు సమర్పించుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి, గురజాడ సమాఖ్య సభ్యులు, పలువురు రచయితలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల్లో మిషన్ 294

## తెలుగురాష్ట్రాల్లో అన్ని స్థానాల్లో యుగతులసీ పోటీ

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** మునుగోడు ఎన్నికల్లో పోటీచేసిన యుగతులసీ పార్టీ 2024 ఎన్నికల్లో మిషన్ 294 నినాదంతో తెలుగురాష్ట్రాల్లోన్ని అన్ని స్థానాల్లో పోటీచేస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, టిటిడి బోర్డు మాజీ సభ్యుడు కె.శివకుమార్ తెలిపారు. రాజకీయ పార్టీగా సంచలనం సృష్టించబోతున్నామని, అన్ని స్థానాల్లో తమపార్టీ అభ్యర్థులను పోటీకి నిలబెడు తుందని అన్నారు. రాజకీయమంటే ప్రజలకు మంచి చేసేవిధంగా ఉండాలని, తెలుగుప్రజలేగాక దేశంలోని హిందువులు గోమాతను జాతీయప్రాణిగా గుర్తించాలని కోరుతున్నారని అన్నారు.

# ఆనందనిలయం బంగారుతాపడం

## ఫిబ్రవరి 23నుంచి బాలాలయం నిర్మాణం

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేపట్టేందుకు ఫిబ్రవరి 23నుంచి బాలాలయం నిర్మాణం ప్రారంభించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకోసం 1957-58 సంవత్సరంలో ఆనందనిలయం బంగారుతాపడం పనులు చేసేందుకు టిటిడి అనుసరించిన విధానాన్నే అనుసరించాలని తీర్మానించారు. యధావిధిగా భక్తులను అనుమతించి వెంకన్న దర్శనం కొనసాగేలా చూస్తారు. ఆనందనిలయం బంగారుతాపడానికి భక్తులు సమర్పించిన బంగారాన్ని వినియోగించాలని నిర్ణయించారు. బుధవారం సాయంత్రం 3గంటలకు తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలకమైన అంశాలు చర్చించి, తగిన నిర్ణయం తీసుకుని ఆమోదించారు. సాయంత్రం మీడియాప్రతినిధులకు ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి బోర్డు తీర్మానాలను వెల్లడించారు. దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయాన్ని బంగారుతాపడం ఆగమం ప్రకారం చేపట్టేందుకు నిర్ణయించారు. 2023ఫిబ్రవరిలో ఈ పనులు చేపట్టేందుకు బాలాలయం నిర్మించి ఆ తరువాత ఆరునెలల్లో బంగారుతాపడం పనులు పూర్తిచేయను న్నారు. ఆధ్యాత్మికనగరం తిరుపతి అలిపిరి వద్ద స్పిరిచ్చువల్‌సిటీ నిర్మాణపనులకు డిజైన్లు ఖరారుచేశారు.త్వరలో మొదటిదశ టెండర్లు పిలవనున్నట్లు ఛైర్మన్ సుబ్బారెడ్డి తెలిపారు.

# రూ.7లక్షల విలువైన సైకిళ్లు విరాళం

**తిరుమల, నవంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బందికి అవసర మైన 50 సైకిళ్లను తమిళనాడు చెన్నై దాత విరాళంగా ఇచ్చారు. బుధవారం ఉదయం 7లక్షల రూపాయలు విలువైన ఈ సైకిళ్లను తిరుమల ఆలయం ఎదుట చెన్నైకి చెందిన మురుగప్ప గ్రూప్ టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా సీనియర్ అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రశాంత్ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డికి అందజేశారు. పూజలు చేసిన అనంతరం సైకిల్ పనితీరును ఛైర్మన్ సుబ్బారెడ్డి తొక్కి చూశారు. సైకిల్ తొక్కడం వ్యాయామంతో సమానమని, ఇదో ఆరోగ్యానికి దోహదపడు తుందన్నారు. ఈ కార్యక్ర మంలో టిటిడి బోర్డు సభ్యుడు సౌరభ్, చెన్నై స్థానిక సలహా మండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, విజిఒ బాలిరెడ్డి, టిఐ సైకిల్స్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు ప్రభాకర్‌బాబు, భారతి, అభిషేక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌ల డిమాండ్లు నెరవేర్చాలి

## ముఖ్యమంత్రికి సద్బుద్ధిని ప్రసాదించాలని వేడుకున్నాము :తిరుమలలో రాష్ట్ర సర్పంచ్‌లు



**తిరుమల,నవంబరు 30 ప్రభాత వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సర్పంచ్‌ల 12 డిమాండ్లు నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సద్బుద్ధిని ప్రసాదించాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ ,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి తెలిపారు. మాగ్రామాల ప్రజల సమస్యలు పరిష్కరించాలని, సర్పంచ్‌ల ఉద్యమం, ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయాలని స్వామివారిని కోరామని చెప్పారు. రాష్ట్రంలో గ్రామాలు బాగుపడటానికి, సర్పంచ్‌లకు నిధులు మంజూరుచేసేలా ప్రభుత్వానికి మంచిమనసు కలిగించాలని వేడుకుంటూ రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా సర్పంచ్‌లు మంగళవారం తిరుపతికి చేరుకుని అలిపిరి మెట్లమార్గంలో కాలినడకన తిరుమలకు వచ్చేందుకు ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకుని బలవంతంగా అరెస్టులు చేశారన్నారు. నిన్న రాత్రివరకు నిర్భంధించి పోలీసు కేసుల తరువాత బయటకు వచ్చామన్నారు. ఆ శ్రీనివాసుడే తమకు దిక్కని, విడుదలైన తరువాత ఎట్టకేలకు ఆటుపోట్లను దాటి తిరుమలకు చేరుకున్నామని వైవిబి రాజేంద్రప్రసాద్, లక్ష్మీముత్యాలరావు ,సర్పంచ్‌లు తెలిపారు. పట్టుదలతో బుధవారం తిరుమలకు చేరుకుని సర్పంచ్‌లతో కలసి వెంకన్నను దర్శించుకున్నామన్నారు. తమ పంతం నెగ్గించుకుని స్వామివారికి సర్పంచ్‌ల మొర వినిపించామన్నారు. అంతా మంచిజరిగేలా ఏడుకొండల స్వామి ఆశీస్సులుంటాయని విశ్వాసం వ్యక్తం చేశారు. ఆలయం వెలుపల సర్పంచ్‌ల సంఘం నాయకులు బిర్రుప్రతాప్‌రెడ్డి, సింగంశెట్టి సుబ్బరామయ్య, కొత్తపు మునిరెడ్డి, రావల్ల సుధాకర్, ఏరుక నాయుడు, శ్రీనివాస్‌యాదవ్, కొండయ్య, దేగల కృష్ణమూర్తి, పార్థసారధిరెడ్డి, ముత్యాలరావు, నాగరాజు తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

# బిఎల్‌ఓలు కేటాయించిన పోలింగ్ బూత్‌లలో అందుబాటులో ఉండాలి

## హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి

**హైదరాబాద్, నవంబరు 30 ప్రభాతవార్తబి** డిసెంబరు 3, 4 తేదీలలో రెండు రోజుల పాటు ఓటరు నమోదు, జాబితా పరిశీలన కోసం స్పెషల్ క్యాంపేయిన్ ఉన్న నేపథ్యంలో బిఎల్‌ఓలు కేటాయించిన పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10గంటల నుంచి 5గంటల వరకు అందుబాటులో ఉండాలని, లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్ హెచ్చరించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా రెండో దశలో డిసెంబరు 3, 4 తేదీలలో జరుగు ప్రత్యేక క్యాంపేయిన్‌లో జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన అర్హులైన వారు తప్పని సరిగా ఓటరు నమోదు, స్పెషల్ సమ్మర్ రివిజన్ 2023 ప్రకారంగా ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసిన నేపథ్యంలో నూతన ఓటరు ఫాం.6 ద్వారా నమోదు చేసుకోవాలి. ఓటరు జాబితాను పరిశీలన చేసుకుని జాబితాలో ఏమైనా అభ్యంతరాలు, జాబితా నుంచి పేరు తొలగించుట ఫారం.7 ద్వారా విన్నవించుకోవాలి. ఫారం 8 ద్వారా ఓటరు జాబితాలో మార్పులు, వేరే పోలింగ్ స్టేషన్‌కు పేరు బదిలీ, ఓటరు వివరాలు తప్పుల సరవణ, ఓటరుగుర్తింపు కార్డులో మార్పులు, దివ్యాంగుల గుర్తింపు కోసం, వినియోగిచుకోవాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ప్రత్యేక క్యాంపేయిన్ సందర్భంగా బిఎల్‌ఓలు ఫారాలు 6,7,8లు సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో సరిపోను ఉంచుకోవాలని, ఫారంలు అందుబాటులో లేనవి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. సంబంధిత పోలింగ్ బూత్‌లలో సకాలంలో చేరుకోవాలని, ఏమైనా సమస్యలుంటే సూపర్‌వైజర్ అధికారిగానీ, ఏఈఆర్‌ఓలకు తెలియజేసి వారు సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఈ ప్రత్యేక క్యాంపేయిన్ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయం నుంచి కూడా పర్యవేక్షణ కోసం పోలింగ్ బూత్‌కు వచ్చి పరిశీలన చేస్తారు. ఈ సందర్భంగా బిఎల్‌ఓలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి జిహెచ్ఎంసి కమిషనర్ కోరారు. అంతేకాకుండా సూపర్‌వైజర్ అధికారులు ఈఆర్‌ఓలులు కూడా ఒక్కొక్కరు కనీసం 10 పోలింగ్ బూత్‌లను పరిశీలన చేసి నివేదించాలని, అదేవి ధంగా వివిఐపిలు, ఎంఎల్‌ఏ, ఎంఎల్‌సి, ఎంపిలు, క్రీడా కల్చర్, జర్నలిజం, జుడిషియరీ ప్రముఖులు సంబంధిత పోలింగ్ బూత్ పరిధిలో ఉన్నవారు ఇప్పటి వరకు ఓటరు జాబితాలో మిస్ అయిన వారిని గుర్తించి ఓటరు నమోదు చేయించాలని ఈఆర్‌ఓలు కమిషనర్ ఆదేశించారు.

# డిసెంబరు నెలాఖరులోగా రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు మాస్టర్ ప్లాన్

**హైదరాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని కొత్తగా ఏర్పాటైన పురపాలక సంఘాలతో కలిసి మొత్తం 142 పురపాలక సంఘాలు, కార్పోరేషన్‌లు ఉన్నారు. వీటిలో 74 పురపాలక సంఘాలకు మాస్టర్ ప్లాన్‌లు ఆమోదించబడి అమలులలో ఉన్నాయి. ఈ నుంచి 142 నుంచి 74 పురపాలక సంఘాలను మినహాయించగా మిలిగిన 68 పురపాలక సంఘాలతో మహబుబాబాద్, ఆందోళన జోగిపేట, కొలాపూర్, నాగర్‌కర్నూల్, అచ్చంపేట్, సత్తుపల్లి, భూపాలపల్లి, దేవరకొండ పట్టణముల 8 మాస్టర్ ప్లానులు తయారు చేయబడి ప్రభుత్వం ఆమోదానికి పంపించారు. 15 మాస్టర్ ప్లానులు తయారు చేసి ప్రభుత్వ ఆమోదమునకు పంపించేందుకు సిద్ధముగా ఉన్నవి. అదేవిధంగా, 45 మాస్టర్ ప్లాన్‌లు యుద్ధ ప్రాతిపదికన తయారు చేస్తున్నారు. మాస్టర్ ప్లానులు అమలులో ఉండి కాలపరిమితి ముగిసిన 27 మాస్టర్ ప్లాన్‌లో, 2 పట్టణములు రివైజ్డ్ మాస్టర్ ప్లాన్లు ప్రభుత్వముచే ఆమోదించారు. రెండు రివైజ్డ్ మాస్టర్ ప్లాను ప్రభుత్వ ఆమోదానికై సమర్పించారు. మిగిలిన 23 పట్టణాలను మాస్టర్ ప్లాన్లన్ని కూడా రివిజన్ చేపడుతున్నారు. ఈ ముసాయిదా మాస్టర్ ప్లాన్లు కూడా ఎటువంటి జాప్యం లేకుండా డిసెంబరు 22లో ప్రభుత్వ ఆమోదానికి సమర్పించాలి. ఈ మాస్టర్ ప్లాన్‌లు జియోగ్రాఫికల్ టెక్నాలజీ సిస్టం సహాయంతో సాంకేతిక పరిజ్ఞానంతో ఎటువంటి సాంకేతిక లోపాలు లేని విధంగా, పద్ధతి ప్రకారం రూపొందించబడుతుంది. తమ భూవినియోగ వివరాలకు సులభంగా తెలుసుకుని, అనుమతులు పొందడంలో ఈ విధానంలో వలన ప్రజలకు సౌలభ్యంగా ఉంటుంది.

మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో భాగంగా ముందుగా నేషనల్ రిమోట్ ఫెన్సిల్ ఏజెన్సీ నుంచి శానిటైజ్ ఇమేజెస్ సేకరించి, రెవెన్యూ శాఖ నుంచి సర్వేనెంబర్ల వివరాలు ఉన్నటువంటి మ్యాపులను తీసుకుని, నిష్ణాతులైన అర్బన్ ప్లానర్ ద్వారా పట్టణాలు క్షుణ్ణంగా సర్వే చేయించి ప్రస్తుతం ఉన్న రహదారుల వివరాలతో పాటు రెసిడెన్షియల్, కమర్షియల్ మొదలైన భూ వినియోగ వివరాలను పొందుపరచడం చేస్తున్నారు. ఈ మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో పట్టణాలకు సంబంధించి అభివృద్ధిపరమైన వివరాలను 21 వివిధ ప్రభుత్వ శాఖల నుంచి సేకరించనున్నారు. సమగ్రమైన సమాచార సేకరణకు పిదప దశల వారీగా స్టేక్ హోల్డర్ సమావేశాలు నిర్వహించి, తదనుగుణంగా వచ్చే సలహాలు, సూచనలు అన్నింటిని పరిగణలోకి తీసుకున్న తరువాత ముసాయిదా తరువాతే మాస్టర్‌ప్లాన్ రూపొందించి ప్రభుత్వ ఆమోదానికి పంపించనున్నారు. ప్రస్తుతం రూపొందించబడుతున్న మాస్టర్ ప్లాన్‌లో 54 మాస్టర్ ప్లాన్‌లను నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అర్బన్ మేనేజ్‌మెంట్, గ్రామీణ పట్టణ ప్రణాళిక శాఖ డైరక్టరేట్‌ల ద్వారా సంయుక్తంగా రూపొందించబడ చున్నవి. అదేవిధంగా 10మాస్టర్ ప్లాన్లు అమృత్ పథకం కింద, 20 మాస్టర్ ప్లాన్లు తెలంగాణమున్సిపల్ డెవలప్‌మెంట్ ప్లాన్ కింద రూపొందించనున్నారు.

# దేశంలో అమ్మాయిల కంటే అబ్బాయిల్లోనే కేన్సర్ కేసులు అధికం

## లింగ వివక్ష వల్ల బాలికలకు నిర్ధారణ పరీక్షల్లో నిర్లక్ష్యం

### ఓ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ: భారత్‌లో అమ్మాయిల కంటే అబ్బాయిల్లోనే క్యాన్సర్ కేసులు ఎక్కువగా బయటపడ్డాయని తాజా అధ్యయనంలో వెల్లడైంది. అయితే, బాలికల విషయంలో కుటుంబసభ్యులు తగిన శ్రద్ధ చూపకపోవడం వల్ల కూడా ఈ వ్యత్యాసం ఏర్పడి ఉంటుందని అధ్యయన నిర్వాహకులు అంచనా వేశారు. బాలికలకు రోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహింపజేయడంలో నిర్లక్ష్యం వహించడం వల్లవారిలోని క్యాన్సర్‌బాధితుల నమోదు తక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. యువతలో క్యాన్సర్ కేసులు బయటపడుతున్న తీరుపై భారత పరిశోధకులు జరిపిన అధ్యయన నివేదిక అంతర్జాతీయ జర్నల్ ది లాన్సెట్ అంకాలజీలో ప్రచురితమైంది. క్యాన్సర్ కేసుల నమోదుపై ఢిల్లీలోని ఎయిమ్స్‌తోపాటు చెన్నై క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ పరిశోధకులు అధ్యయనం చేశారు. అందుకోసం దేశంలోని మూడు క్యాన్సర్ ఆస్పత్రుల్లోని బాధితుల రికార్డులను పరిగణనలోకి తీసుకున్నారు. జనవరి 1, 2005 నుంచి డిసెంబర్ 31, 2019 వరకు నమోదైన రికార్డులను పరిశీలించారు. వీటిని మరో రెండు పాపులేషన్ బేస్డ్ క్యాన్సర్ రిజిస్ట్రీ(పిబిసిఆర్)ల సమాచారంతో పోల్చి చూశారు. ఈ రికార్డుల ఆధారంగా క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స చేయించుకున్న పురుషులు, స్త్రీల నిష్పత్తిని అంచనా వేశారు.

పిబిసిఆర్‌ల్లో నమోదైన 11 వేల బాధితుల రికార్డులను పరిశీలించగా..క్యాన్సర్ నిర్ధారణ చేయించుకున్నవారిలో పురుషులే అధికంగా ఉన్నట్లు తేలింది. ఇక మూడు ఆస్పత్రుల్లోని 22 వేల క్యాన్సర్ చిన్నారుల రికార్డులను పరిశీలించగా..వాటిలోనూ బాలురు అధికంగా ఉన్నారని ఎయిమ్స్ క్యాన్సర్ విభాగం ప్రొఫెసర్ సమీర్ బక్షీ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలు నిర్ధారణ పరీక్షకు దూరమవుతున్నారు. బాలికల కేసుల సంఖ్య తక్కువగా ఉండటానికి ఇదీ ఓ కారణమని అధ్యయనంలో తేలింది. ఖర్చు అధికంగా ఉండే ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స తీసుకునే బాలికల సంఖ్య కూడా తక్కువగా ఉంటోంది.

ఇది ఓ రకమైన వివక్షేనని సమీర్ బక్షీ అన్నారు. సామాజిక, ఆర్థిక వివక్షను తొలగిస్తే ఎక్కువమందికి వ్యాధి నిర్ధారణ చేయవచ్చునని బక్షీ తెలిపారు. ప్రజల్లో అవగాహన కలిగించడం ద్వారా వివక్షను తొలగించవచ్చునని అధ్యయనకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ
పర్యవేక్షక ఇంజనీర్ వారి కార్యాలయం, ఇరిగేషన్ సర్కిల్, జగిత్యాల్.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ నోటీసు నం. మరియు తేది: 17 నుండి 22/2022-23 తేది: 29.11.2022. పనిపేరు: FDR- (Emergent Repairs) లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్-ఇరిగేషన్- డివిజన్ నం.4, ధర్మపురి పరిధిలో-(06) పనులు. మొత్తం అంచనా విలువ లక్షలలో (ECV): రూ. 313.75 లక్షలు. టెండర్లు స్వీకరించు చివరి తేది మరియు సమయం : తేది: 01.12.2022 మ.3.00 గంటల నుండి తేది: 08.12.2022, మ.3.00 గంటల వరకు. గమనిక: మిగతా వివరాలకు tender.telangana.gov.in.
సం/-. సూపరింటెండింగ్ ఇంజనీరు, I&CADD.
DIPR.No.2476-DP/CL/Advt/1/2022-23 తేది: 30.11.2022

వార్త

అవినీతి అనేది ఊబి వంటిది.
అంటుకుంటే వదలదు.

-కార్లైల్

# పశుప్రవృత్తికి పగ్గాలేవి?

భారతదేశం సంస్కృతీ,సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటాము. దానికి సమాజంలో పూజ్యనీయులైన మహిళల ధన,ప్రాణ,మాన రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవమర్యాదలతో ప్రవర్తిం చలేకపోతున్నాం. చట్టసభల్లో మహిళాబిల్లును ఏనాడో అటకెక్కించారు. దేశంలో రానురాను మహిళా రక్షణ విషయంలో విఫలమవుతున్నామేమోననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. చట్టం తనపని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో అలాగే మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగే కొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సంస్కారం, సభ్యతలు మరింత పెరగాలి. మంచిఏదో, చెడు ఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. మహిళలపై పెరుగుతున్న వేధింపులు, అత్యాచార సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. మొన్న హైదరాబాద్ నడిబొడ్డులో జూబ్లీహిల్స్ ప్రాంతంలో ఒక యువతిపై సామూహిక మానభంగం జరిగిన దారుణ సంఘటన మరిచిపోకముందే తాజాగా నిన్న నగరశివారులో పదోతరగతి చదువుతున్న బాలికపై అదే పాఠశాలలోని తోటి నలుగురు విద్యార్థులు సామూహికంగా అత్యాచారానికి పాల్పడిన సంఘటన విస్తుగొల్పిస్తున్నది. ముఖ్యంగా నిత్యం స్మార్ట్‌ఫోన్‌లలో అశ్లీల చిత్రాలు చూడడం అలవాటు చేసుకున్న ఆ నలుగురు మైనర్లు తమతో చదివే ఒక బాలికపై కన్నేసి మొన్న ఆగస్టు పదిహేడో తేదీన ఆమె ఇంటికి వెళ్లి ఎవరూ లేని సమయంలో ఆ బాలికను భయపెట్టి, బెదిరించి సామూహిక అత్యాచారానికి తెగబడ్డారు. ఈ దురాఘాతాన్ని అంతా వారిలో ఒకరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. ఈ సంఘటన గూర్చి ఏమాత్రం బయటకుచెప్పినా సెల్‌ఫోన్‌లో తీసిన వీడియో బయటపుఎడతామని బెదిరించడంతో ఆ బాలిక పెదవి విప్పలేకపోయింది. ఈ వీడియోను చూపి బెదిరిస్తూ మళ్లీ ఒకటి, రెండుసార్లు అత్యాచారానికి పాల్పడ్డారు. వరుస దారుణాలు తట్టుకోలేకపోయిన ఆ బాలిక తనపై జరిగిన ఈ ఆకృత్యాలను తల్లిదండ్రులకు వివరించింది. అయితే కొందరు పెద్దలు దీనిని రాజీచేసేందుకు ప్రయత్నాలు చేసినట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఆ వీడియో బయటికి రావడంతో తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఫోక్సో చట్టంతోపాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నారు. ఇటీవల చిన్న వయసులోనే నేరాలబాట పడుతున్న యువకుల సంఖ్య రాను రాను పెరిగిపోతున్నది.మొన్న వికారాబాద్ జిల్లా పుడూరు మండలానికి చెందిన ఒక బాలిక తన కోరిక తీర్చేందుకు అంగీకరించలేదనే కోపంతో చెట్టుకేసి కొట్టి అపస్మారకస్థితి లోకి చేరుకున్నాక అత్యాచారం చేసి చంపేశాడు ఇరవైఏళ్ల యువకుడు. అంతకుముందు రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో పదిహేడేళ్ల మైనర్ యువకుడు అదే వయసులో ఉన్న ఒక బాలికపై అత్యాచారం చేశాడు. దేశవ్యాప్తంగా పరిశీలించినా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. జాతీయ నేరగణాంకాల సంస్థ (ఎన్‌ఎస్‌ఆర్‌బి) గణాంకాల ప్రకారం 2020లో తెలంగాణ రాష్ట్రంలోనే దాదాపు 1266 మంది వివిధనేరాల్లో అరెస్టు అయ్యారు. ముఖ్యంగా మద్యం, డ్రగ్స్, అశ్లీల చిత్రాలు ఇవన్నీ లేతవయసులోని పిల్లలను నేరాలబాట పట్టిస్తున్నాయి. తెలిసీతెలియని వయసులో యువతలో పెరిగిపోతున్న విశృంఖలత్వం ఫలితంగా ఘోరాలు పెరిగిపోతున్నాయి. మద్యం, డ్రగ్స్ కు అలవాటుపడ్డ వారు ఆ మత్తులో హత్యలు, అత్యాచారాలకు పాల్పడడం సాధారణమైపోయింది. దీనికితోడు అంతర్జాలం సదుపాయం అందుబాటులో ఉండడం, స్మార్ట్‌ఫోన్లు తోడుకావడంతో అశ్లీల చిత్రాలకు అతుక్కుపోతున్నారు. ఇవన్నీ కలిపి నేరాలవైపు నడిపిస్తున్నాయి. ఇక దారుణా లకు గురైన బాలికలు కొందరు బయటకు చెప్పుకోలేక తమలోతాము కుమిలికుమిలి ఆత్మహత్యల వైపు మొగ్గు చూపుతున్నారు.తాజాగా హైదరాబాద్‌లో జరిగిన దారుణ సంఘటన కూడా నిందితులు తమ సెల్‌ఫోన్‌లో తీసిన వీడియో బయటపెట్టడంతోనే వెలుగుచూసింది. చాలా కేసులు పోలీసులకు, పోలీసు రికార్డులకు ఎక్కడం లేదు. ఏయువతీ తాను వేధింపులకు గురవుతున్నానని, లేక ఇలా మోసపోయానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదు చేయడానికి సాహసించడంలేదు. పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం, సాక్ష్యాలతో రుజువు చేయడం సాధ్యమయ్యేపనికాదు. ఒకవేళ అన్నీ సమకూర్చినా తమకు న్యాయం జరుగుతుందనే నమ్మకం బాధితుల్లో లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే పోలీసులను ఆశ్రయిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన షీటీమ్స్ కొంతమేరకు ఫలితాలు సాధిస్తున్నాయి. కానీ అవి కేవలం నగరాలకే పరిమితమవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. నిర్భయ చట్టంతో వీటిని కొంతవరకైనా నియంత్రించవచ్చునని ఆశించారు. కానీ అది నిరాశే అయింది. ఆ తర్వాత కూడా ఈ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు చట్టాలు చేసి చేతులు దులుపుకోకుండా త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి. అప్పుడే ఈ పశుప్రవృత్తికి కొంతవరకైనా పగ్గాలు వేయగలుగుతాం. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేసినా భారతావనిలో మహిళల భద్రత ప్రశ్నార్థకమే అవుతుంది. ఇదిదేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

> అధికారం సంపాదించడం,
> నిలబెట్టుకోవడం, దానిని
> చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్

> రాజకీయవేత్తలు ఎక్కడైనా ఒక్కటే.
> నదులు లేని చోట వంతెనలు
> నిర్మిస్తామని హామీ ఇస్తారు.



నికిటా కృశ్చేవ్

## ప్రజావాక్కు



### గొత్తి కోయల వాక్కులు కాపాడాలి

భద్రాద్రిజిల్లా బెండాలపాడు అడవుల్లోని గొత్తికోయలకు చెందిన 40 కుటుంబాలను అడవి ఖాళీచేసి వెళ్లాలని అటవీ అధికారులు నోటీసులు ఇవ్వడం సరికాదు.ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చి ఎర్రబోడులో దశాబ్దాలుగా అడవిని నమ్ముకొని బతుకుతున్న 200 మంది పట్ల నిర్బంధంగా వ్యవహరించడం బాధాకరం. అటవీరేంజర్ శ్రీనివాసరావును వారే హత్య చేశారన్న ఆరోపణలున్నాయి. దానిపైపోలీసులు దర్యాప్తు జరిపి కఠిన చర్యలు తీసుకోవాలి. అంతేకానీ వాళ్లని అటవీ నుంచి వెళ్లిపోవాలనడం దేశంలోపౌరులు ఎక్కడైనా జీవించవచ్చని రాజ్యాంగం కల్పించినహక్కును హరించడమే.అంతేగాక గ్రామనుంచి గుత్తికోయలను బహిష్కరించాలని తీర్మానించిన తీరు స్థానికుల్లోని కక్షపూరిత పక్షవాతాన్ని తెలియచేస్తోంది. ఈ విషయంలో వారిపై చట్టం,న్యాయపరంగా చర్యలుతీసుకోవాలి. రాజ్యాంగానికి లోబడి ప్రభుత్వం, అధికారులు నడుచుకోవాలి. తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించి ప్రజాస్వామ్యాన్ని ధర్మాన్ని కాపాడాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### టీచర్లు బోధనకే పరిమితం

ఎపిలో ఉపాధ్యాయులను ఇకనుంచి విద్యేతర కార్యక్రమాల విధుల నుంచి మినహాయించి బోధనకే పరిమితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రఉచిత, నిర్బంధ విద్యా హక్కు 2010చట్టాన్ని సవరిస్తూ ఈ మేరకు ఉత్తర్వు 185తో పాటుగెజిట్ ప్రకటన వెలువరించారు. ఈనిర్ణయం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధనాభ్యసన ప్రక్రియ, విద్యాసంబంధిత కార్యక్రమాలు సమగ్రంగా కొనసాగి,విద్యాప్రమాణాలు పెరుగుదలకు దోహదపడనుంది. ఉన్నత చదువులు చదివి వృత్తిలో ప్రవేశించిన ఉపాధ్యాయుల్లో పాఠశాలల్లో అమలు పరుస్తున్న బోధనేతర కార్యక్రమాలను చూసి తమను పాఠాలు చెప్పనీయడం లేదనే బాధఉంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### కార్యాలయాల నిర్మాణం చేపట్టాలి!

రాష్ట్రరాజధాని అమరావతిలోగతప్రభుత్వం కేంద్రప్రభుత్వ కార్యాలయాలకు, సంస్థలకు జాతీయ బ్యాంకులకు ఆయా కార్యాలయాల నిర్మాణానికి వారుకోరిన భూమిని కేటాయించడంజరిగింది. కేటాయింపులు జరిగి అయిదు సంవత్సరాలుగడిచినా ఆ సంస్థలు నిర్మాణాలు చేపట్టకపోవడం పాలకులబాధ్యతారాహిత్యానికి అద్దంపడుతున్నది. ప్రధాని శంకుస్థాపన చేసిన రాజధానిలో పూర్తికాని అన్ని నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### ధర్మకర్తలా? అధర్మకర్తలా?

తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతే రాజధానిగా ఉంటుందని మరింత శరవేగంగా అభివృద్ధి చేస్తామని వైకాపా నేతలు ఎన్నికలకుముందు చట్టసభల్లోనూ బహిరంగ వేదికలపై నుంచి నమ్మబలికారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని పాడుబెట్టి మూడు రాజధానులంటూ వికృత విన్యాసాలు మొదలెట్టారు. చట్టసభల్లో ఒకరకంగా, న్యాయస్థానాలకు మరో రకమైన భిన్నవాదనలు వినిపిస్తారు. చట్టసభల్లో చేసిన తీర్మానాలనువెనక్కి తీసుకుని న్యాయస్థానాలకు తప్పుడు సంకేతాలు ఇస్తారు. మూడున్నర సంవత్సరాలుగా ఖరీదైన న్యాయవాదులను నియమించుకొని రాజధానుల సమస్యను మరింత జటిలం చేశారు. ప్రజాధనం పూర్తిగా దుర్వినియోగం చేశారు. ప్రతిఅంశానికి వక్రభాష్యాలు చెప్పడం వికేంద్రీకరణ పేరుతో న్యాయస్థానాల చుట్టూ పాలనను కేంద్రీకృతం చేశారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### జోనల్ కార్యాలయాల ఏర్పాటు ఎప్పుడు?

రాష్ట్రంలోని కోస్తా ప్రాంతం ప్రజలసౌలభ్యం కొరకు విజయవాడ,విశాఖపట్నంలో లోకాయుక్తజోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర లోకాయుక్త రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరి సంవత్సరం కాలం గడిచిపోయింది. అయినా ప్రభుత్వం వైపు నుంచి ఎటువంటి స్పందన లేదు.లోకాయుక్త కోరినలోకాయుక్త జోనల్ కార్యాలయాలనే ఏర్పాటు చేయలేని పాలకులు మూడు రాజధానులునిర్మిస్తారా?మూడురాజధానులు, పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి సాధ్యం అంటున్న పాలకులు లోకాయుక్త జోనల్ కార్యాలయాలను ఎందుకు విజయవాడ, విశాఖలో ఏర్పాటు చేయలేకపోయారో ప్రజలకుచెప్పాలి. రాష్ట్రఆర్థిక పరిస్థితి కూడా బేషుగ్గా ఉందని ముఖ్యమంత్రి చెప్పారు. ఇంకా ఆలస్యం చేస్తే ముఖ్యమంత్రి విశ్వసనీయత మరింత తగ్గే ప్రమాదంఉంది.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### ర్యాగింగ్ భూతాన్ని తరిమివేయాలి

సీనియర్ల వేధింపులు తట్టుకోలేక అస్సాంలోని దిబ్రూగఢ్ యూనివర్సిటీలో ఒకవిద్యార్థి ఆత్మహత్యచేసుకోవడం విచారకరం. అడపాదడపా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి.భవిష్యత్తును గూర్చిఎన్నో కలలుగనే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇలాంటి సంఘటనల వల్ల తీవ్ర మనోవేదనకు గురవుతారు.ర్యాగింగ్‌కు పాల్పడేసీనియర్ విద్యార్థుల భవిష్యత్తు, ర్యాగింగ్‌కు బలి అయ్యే జూనియర్ విద్యార్థుల జీవితాలు నాశనమవుతాయి.

-రాచమడుగు శ్రీనివాసులు, అనంతపురంజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# స్వదేశీ విద్య ద్వారా 'భారతీయత'

*ఇంతపెద్ద దేశాన్ని చెరబట్టిన తెల్లదొరలు, ఇక్కడి విద్యావిధానాన్ని తమ మనుగడకు అనువుగా మార్చేశారు. ఫలితంగా మనది కాని ఆంగ్లం,ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసేందుకు మాత్రమే అనువైన బోధనా విధానాలు బదులను ఆక్రమించాయి. ఈ చట్రంలో ఇరుక్కున్న స్వదేశీవిద్య శతాబ్దాల పోరా టంతో దాస్యశృంఖలాలను తెంచుకుని స్వతంత్ర ప్రస్థానం ఆరం భించింది.ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని కొనసాగుతుంది. ఆధు నిక విద్యావిధానంలో కేవలం ప్రతిభకే ప్రాధాన్యం, వ్యక్తి, వ్యక్తి త్వంతో నిమిత్తం లేకుండాపోయింది. గురువులు, తల్లిదండ్రులు కూడా పరోక్షంగా దీనినే ప్రోత్సహిస్తున్నారు. అందుకే రక్షక భటుడు అవుతాడు కాని విలువలు ఉండవు. న్యాయవాది అవుతాడు న్యాయం కోసం పోరాడరు. వ్యాపారి అవుతాడు కాని వినియోగదారుడి గురించి ఆలోచించరు. ధనార్జనే అందరికీ ప్రధానంగా మారిపోతుంది. నూతన విద్యావిధానం ద్వారానైనా భారతీయతకు ప్రాధాన్యం వస్తుందని ఆశిద్దాం.*

**పిన్నింటి బాలాజీరావు**

భారత్ ఒకప్పుడు ప్రపంచ దేశాలకు విద్యాధామం. గణితం, ఖగోళం, ఆయుర్వేదం, తత్వం వంటి శాస్త్రాలకు కేంద్ర బిందువు. చైనా, ఇండోనేషియా, కొరియా, జపాన్, పర్షియా (ఇరాన్) మయన్మార్ (బర్మా), టర్కీ (తుర్కియే) తదితర దేశాల విద్యార్థుల కలలకు గమ్యస్థానం. వేల సంవత్సరాలు పరాయి పాలనకు చిక్కి ఈ వైభవం చరిత్రగా మిగిలిపోయింది. ప్రాచీన భారతీయ విద్యావిధానంలో ముఖ్యమైనవి ప్రకృతి, జీవరాశులు, సంఘం, కుటుంబవ్యవస్థ, మానవ సంబంధాలు. భారతీయులు ఎన్ని పరిశోధనలు చేసినా ఏ ఆచారాలు, సంస్కృతులు సంప్రదాయాలు పాటించినా ఇవి ముఖ్య భూమికగా ఉండేవి. వాటి మనుగడకు ప్రమాదం కలిగించేవి ఏవి అమలు చేసేవారు కాదు. క్రీస్తు పూర్వమే ప్రపంచ ఖ్యాతి పొందిన విశ్వ విద్యాలయాలు భారతదేశంలో ఉన్నాయి. పాశ్చాత్యులు కేవలం వ్యాపార దృక్పథంతోనే విదేశాలలోకి కాలు పెట్టారు. పాశ్చాత్య ప్రభావం వల్ల ప్రకృతి, జీవరాశులు, సంఘం, కుటుంబ వ్యవస్థ, మానవ సంబంధాల మీద గట్టి దెబ్బ తగిలిందని చెప్పొచ్చు. పాశ్చాత్య విజ్ఞానం మనిషిని సంఘ జీవనం నుంచి వెలివేసింది. మనిషి మానసికంగా, శారీరకంగా శక్తిని, మానవ సంబంధాలని కోల్పోతున్నాడు. భారతదేశ జీవన విధానానికి ఆయువుపట్టు కుటుంబ వ్యవస్థ, విద్యా విధానం. విద్యా విధానంలో మార్పు కుటుంబ వ్యవస్థ మీద పడి దాని ప్రభావం సమాజంపైన, దాని ప్రభావం ప్రకృతి పైనా పడుతుంది. భారతదేశ నాగరికత అతి ప్రాచీనమైనది. గణితం, ఖగోళశాస్త్రం, రత్నశాస్త్రం, పరిపాలన కళలు, జీవశాస్త్రం, న్యాయశాస్త్రం వంటి అనేక వాటిలో ఎంతో అభివృద్ధి చెందారు.భారతదేశంలో ఈ విజ్ఞానాన్నంతా నిగూఢంగా ఉంచి ఆచారాలు, సంప్రదాయాలలో నిక్షిప్తం చేసి అందరు ఆచరించేలా ప్రచారంచేశారు. భారతదేశ విద్యావిధానం పూర్వం గురు శిష్యుల పరంపరగా ఉండేది.ఆశ్రమ ధర్మాలలో మొదటిదైన బ్రహ్మచర్యం తీసుకొని శిష్యుడు గురువు సేవచేస్తూ విద్య అభ్యసించేవాడు. ఇవి విలువలతో కూడిన విద్య ఉండేది. శాంతి, సహనం, సత్ప్రవర్తన లాంటివి విద్యాభ్యాసంలో అంతర్భాగంగా ఉంటాయి. అన్ని విద్యలు అందరికి పూర్తిగా అందించేవారు కాదు. ప్రతిభని బట్టి మాత్రమే కాకుండా వారి వ్యక్తిత్వానికి మొదటి ప్రాధాన్యత ఉండేది. శిష్యుడు గురు సేవ చేస్తూ విద్యనభ్యసించేవాడు. దీని వలన వారిలో సేవా దృక్పథం ఏర్పడుతుంది. విద్య పూర్తిగా ఉచితంగా చెప్పేవారు. విద్యాభ్యాసం అనంతరం మాత్రమే గురు దక్షిణ ఇచ్చేవారు. ఉదా. భారతంలో అర్జునుడు అందరికి తెలుసు. తన గురువైన ద్రోణాచార్యుడు బ్రహ్మాస్త్ర ప్రయోగం తన సొంత కుమారుడైన అశ్వత్థామకు కాకుండా అర్జునుడికి మాత్రమేనేర్పాడు. అశ్వత్థామ ఎన్నిసార్లు తండ్రి వెంటపడ్డా నేర్పలేదు.దానికి కారణం అశ్వత్థామకు ప్రతిభ లేకపోవడం కాదు. తను చాలా ఆవేశపరుడు. ఆవేశపరుడు విచక్షణ కోల్పోతాడు. దానివల్ల తన విద్యని దుర్వినియోగం చేస్తాడు అందుకని నేర్పలేదు. ఏకలవ్యుడి విషయంలో కూడా ఇదే విషయం అర్థం అవుతుంది. శతాబ్దాలుగా సంస్కృత విద్యకు దూరమయ్యాం. సంస్కృత భాషలో ఉన్న ఉపనిషత్తులు,



భగవద్గీత, ఇతిహాసాలను చదువుకోకుండా వదిలేశాం. ఫలితంగా భారతీయ ధర్మానికి దూరమయ్యాం. భగవద్గీతలో ఎన్నో ఆధునిక విషయాలున్నాయి. అంతెందుకు మన సుమతీశతకం, వేమన శతకాల్లో ఎన్నో అద్భుతసత్యాలు దాగి ఉన్నాయి. పూర్వం పెద్దవారు పిల్లలకు ఈ శతకాల్నంటినీ చెప్పేవారు. ఇతిహాసాలను కథలుగానైనా చెప్పేవారు.ప్రతిఇంట్లో భగవద్గీత నిత్యపారాయణ గ్రంథంగా ఉండేది. ఈ కాలం వారిని శతకాలు చదవమన్నా, రామాయణ, భారతాలు చదవమన్నా ఇదేం చాదస్తం!అంటారు. సంస్కృత భాష విషయానికి వస్తే పూర్వం సంస్కృత భాష ఆసేతు హిమాచలం అనుసంధాన భాషగా ఉండేది. 17వ శతాబ్దం వరకు సంస్కృతమే వ్యావహారిక భాషగా ఉండేది. ఫలితంగా సంస్కృత భాషలో అపారమైన సాహితీ సంపద సృష్టిజరిగింది.ఆంగ్లేయులరాకతో సంస్కృత భాషకు దూరమయ్యాం. కాలక్రమంలో భారతదేశానికి వచ్చిన ఎందరో ఇతర ఖండాలవారికి భారతదేశ సంస్కృతీ సంప్రదాయాలు అనాగరికంగా అనిపించాయి. ఎందుకంటే వాటి ప్రాముఖ్యం కాని వాటిలో ఉన్న అర్థంకాని వారికి తెలియనివి. ఉదాహరణకు ఇక్కడి ప్రజలు నుదుటిన తిలకం ధరిస్తారు. అలాగే ఆడవారు కాళ్లకు రాసుకునే పసుపు, ఇవి ఏమీ వారికి తెలియని విద్యలు. ఈ ప్రపంచంలో ఇలాంటివి మరి ఎక్కడా జరగనివి ఇక్కడ జరుగుతాయి. మహమ్మదీయులు, ఆంగ్లేయులు సుదీర్ఘకాలంపాటు మనల్ని పాలించడం భారతీయ విద్యావ్యవస్థ కుంటుపడడానికి ప్రధాన కారణం. కాగా భారతీయ విద్యా పరిరక్షణకు ఒక వ్యవస్థ అంటూ ఏదీ లేకపోవడం మరో ప్రధాన కారణం. భారతీయుల బలం వారి సనాతనధర్మం. అందుకే మన ధార్మిక, సాంస్కృతిక మూలాల్ని దెబ్బతీయడం ప్రారంభించారు ఆంగ్లేయులు. అనంతమైన మన సాహితీ సంపద చూసి వాళ్ల కళ్లుచెదిరిపోయాయి. ఆ విజ్ఞాన భాండాగారాలే ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా భారతదేశాన్ని సమున్నతంగా ఉంచుతున్నాయి. భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని, ఆ సంపదను వారికి దూరంచేస్తే తప్ప వారు బలహీనపడరని భావించారు.వ్యూహాత్మకంగా అన్నివైపులనుంచి మనసంస్కృతి, సాహిత్యం, ధర్మం మీద దెబ్బకొట్టడం ప్రారంభించారు. ఇన్ని దెబ్బలు తిన్నవారు మరో దేశమైతే ఏనాడో కుప్పకూలిపోయేది. బలమైన సనాతన ధర్మం పునాదుల మీద నిర్మితమైంది. కాబట్టి భారతీయ సమాజం ఆ దాడుల్ని తట్టుకుని నిలబడగలిగింది. బ్రిటిష్ పాలన ఆరంభమయ్యే వరకూ మనదైన విద్యావ్యవస్థ సలక్షణంగా కొనసాగింది.ఇంతపెద్ద దేశాన్ని చెరబట్టిన తెల్లదొరలు, ఇక్కడి విద్యావిధానాన్ని తమ మనుగడకు అనువుగా మార్చేశారు. ఫలితంగా మనది కాని ఆంగ్లం,ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసేందుకు మాత్రమే అనువైన బోధనా విధానాలు బదులను ఆక్రమించాయి. ఈ చట్రంలో ఇరుక్కున్న స్వదేశీవిద్య శతాబ్దాల పోరాటంతో దాస్యశృంఖలాలను తెంచుకుని స్వతంత్ర ప్రస్థానం ఆరంభించింది.ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని కొనసాగుతుంది. ఆధునిక విద్యావిధానంలో కేవలం ప్రతిభకే ప్రాధాన్యం, వ్యక్తి, వ్యక్తిత్వంతో నిమిత్తం లేకుండాపోయింది. గురువులు, తల్లిదండ్రులు కూడా పరోక్షంగా దీనినే ప్రోత్సహిస్తున్నారు. అందుకే రక్షక భటుడు అవుతాడు కాని విలువలు ఉండవు. న్యాయవాది అవుతాడు న్యాయం కోసం పోరాడరు. వ్యాపారి అవుతాడు కాని వినియోగదారుడి గురించి ఆలోచించరు. ధనార్జనే అందరికీ ప్రధానంగా మారిపోతుంది. నూతన విద్యావిధానం ద్వారానైనా భారతీయతకు ప్రాధాన్యం వస్తుందని ఆశిద్దాం. ●

# ఎయిడ్స్ గురించి అవగాహన అవసరం

**రామకిష్టయ్య సంగన భట్ల**

మానవాళి మనుగడకు పెను సవాలుగా మారిన ఎయిడ్స్ గురించి ఎన్నో అపోహలు, అనుమానాలు, భయాలు చోటు చేసుకుంటున్నాయి. హెచ్ఐవి ఇప్పటికీ చాలా దేశాలను వణికిస్తోంది. దీనిబారిన కోట్లాది మందిపడగా, తద్వారా లక్షల మంది హెచ్ఐవి సంబంధిత వ్యాధుల కారణంగా చనిపోయారు. డిసెంబర్ 1, ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ఎయిడ్స్ గురించి తెలుసుకొని సందేహ నివృత్తి చేసుకోవాలి. సంభోగాల వల్ల ముఖ్యంగా ఒకరి కంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం వల్ల, రక్తమార్పిడి వల్ల, తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజిలవల్ల, ఎయిడ్స్ అనేవ్యాధి సంక్రమిస్తుంది.ముందు ఈ వ్యాధిని ప్రాణాంతక వ్యాధిగా పరిగణించేవారు. కాని శక్తివంతమైన మందులు, ఎయిడ్స్ వల్ల వచ్చే రుగ్మతలను నయం చేసేవి ఉన్నందున ఇప్పుడు ఈ వ్యాధిని మధుమేహం, హైపర్ టెన్షన్ (రక్తపోటు) లాంటి వ్యాధుల లాగే ఈ వ్యాధిని కూడా దీర్ఘకాలికంగా నియంత్రించడానికి వీలు కలిగే వ్యాధిగా వ్యవహారిస్తున్నారు. ఇది హెచ్.ఐ.వి (హ్యూమన్ ఇమ్యునో డెఫిసియెన్సీ వైరస్) అను వైరస్ వలన వస్తుంది. ఎయిడ్స్ అనేది ఎక్వైవర్డ్ మ్యూన్ డెఫీసియన్సీ సింద్రోంకు పొట్టిపేరు. శరీరంలో రోగ నిరోధక శక్తి బాహ్యకారణాలవల్ల తగ్గడం వల్లే మరణాలు సంభవిస్తున్నాయి.హెచ్ఐవి వైరస్ మనుషులకు మాత్రమేసోకుతుంది. హెచ్ఐవి వైరస్ మనుషులలో చేరిన వెంటనే రోగనిరోధక శక్తిని దెబ్బతీస్తుంది. తద్వారా వ్యాధిగ్రస్తులు జలుబు తదితర అంటు రోగాలబారిన త్వరగా పడతారు. అంతేకాక వ్యాధి నిరోధకత తగ్గిన కొద్ది ఎయిడ్స్ ఆహ్వానిత వ్యాధులు రావడం మొదలు పెడతాయి. మనుషులలో సహజంగా రోగనిరోధక శక్తి ఎన్నో రోగాలను అడ్డుకుంటుంది. ఆ నిరోధక శక్తి నశించినప్పుడు రుగ్మతలు శరీరంలోకి చేరుకుంటాయి. ఎయిడ్స్ కలిగించే రుగ్మతలు సాధారణంగా,ఆరోగ్యవంతులెవరికీ రావు. జ్వరం, నోటి పూత, చర్మవ్యాధులు, నీరసం, నీళ్లవిరేచనాలు, ఆకలి తగ్గిపోవుట,అలసట, పదిశాతం బరువుని కోల్పోవడం, గ్రంథుల వాపు, మొదలగునవి హెచ్ఐవి వ్యాధి ప్రధాన లక్షణాలు.కేవలం అపోహ కారణంగానే చాలా ఏళ్లపాటు హెచ్ఐవి బాధితులపై వివక్ష చూపారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో అవగాహన కార్యక్ర



మాలు నిర్వహించినప్పటికీ 2016 యూకెలో నిర్వహించిన ఓ సర్వే ప్రకారం 20 శాతం మంది ప్రజలు లాలాజలం ద్వారా లేదా ఒకరి నొకరు తాకడం ద్వారా హెచ్ఐవి సోకుతుందని నమ్ముతున్నట్లు తేలింది.కానీ తాకడం వల్లనో, కన్నీళ్లు, చెమట, లాలాజలం,మూత్రం ద్వారానో హెచ్ఐవి సోకదు. ఒకే గాలిని పీల్చడం ద్వారా, కరచాలనంల ద్వారా, ఒకే కంచంలో తినడం ద్వారా, ఒకే షవర్ కింద స్నానం చేయడం ద్వారా, వ్యక్తిగత వస్తువులను పంచుకోవడం ద్వారా, జిమ్‌లో ఒకే పరికరాలు వాడడంద్వారా, టాయిలెట్ సీటు, డోర్ హ్యాండిళ్లను ముట్టకోవడం ద్వారా హెచ్ఐవి సోకదు. హెచ్ఐవి శరీర ద్రవాల ద్వారా అంటేరక్తం, వీర్యం, తల్లిపాల ద్వారా వ్యాపిస్తుంది. కేవలం హెచ్ఐవి సోకిన వారిలోనే ఎయిడ్స్ ఉందని గుర్తించడానికి సాధ్యపడుతుంది. ఆ వైరస్ లేకపోతే, ఎయిడ్స్‌ను గుర్తించడానికి వీలుకాదు. సంప్రదాయ వైద్యం ద్వారా హెచ్ఐవి నయం కావడం అనేది అపోహమాత్రమే. హెచ్ఐవి రక్తంద్వారా వ్యాపించినప్పటికీ దోమల ద్వారా లేదా రక్తాన్ని పీల్చే పురుగుల ద్వారా అది సంక్రమించదు. దానికి కారణం దోమలు కుట్టినప్పుడు అవి రక్తాన్ని పీలుస్తాయి తప్ప విడుదల చేయవు. హెచ్ఐవి వైరస్ కొద్దిసేపు మాత్రమే వాటిలోపల జీవించగలుగుతుంది. అందుకే దోమలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ దాని వల్ల ఎలాంటి ప్రమాదం ఉండదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం హెచ్ఐవి ఉన్న ప్రతి నలుగురిలో ఒకరికి తమకు హెచ్ఐవి సోకినట్లు తెలీదు. దాంతో ఇతరులకు కూడా అది వ్యాపించే అవకాశాలు చాలా ఎక్కువ.ఎలాంటి హెచ్ఐవి లక్షణాలు బయటపడకుండానే ఓ మనిషి 10-15 ఏళ్లు జీవించే అవకాశం ఉంది. జ్వరం, తలనొప్పి, గొంతులో పుళ్లు లాంటి లక్షణాలు వైరస్ సోకిన తొలి వారంలో కనిపించొచ్చు. ఇన్ఫెక్షన్ రోగనిరోధక శక్తిని తగ్గించే కొద్దీ ఇతర లక్షణాలు బయటపడతాయి. సరైన చికిత్స లేకపోతే అది టిబి,క్రిప్టోకాకల్ మెనింజైటిస్, కేన్సర్లకు కూడా దారితీయవచ్చు. తమకు హెచ్ఐవి ఉన్న విషయం తెలుసుకొని సరైనచికిత్స తీసుకుంటున్నవాళ్లు ఆరోగ్యకరంగా ఎక్కువ కాలంపాటు జీవిస్తున్నారు. హెచ్ఐవి సోకిన 47 శాతం మంది రక్తంలో ఆ వైరస్ చాలా తక్కువ స్థాయిలో ఉంటుందని, రక్త పరీక్షల్లో కూడా అది బయటపడదని యూఎన్‌ఎయిడ్స్ చెబుతోంది. ప్రతిసారీ వైరస్‌తల్లుల నుంచి పిల్లలకు సోకాలని లేదు. వైరస్ సప్రెస్డ్ దశలో ఉన్న తల్లులు దాన్ని వ్యాపింప చేయకుండా కూడా పిల్లలకు జన్మనివొచ్చు. ●

# ఆమ్ ఆద్మీ పోరు స్ఫూర్తి తెలుగు రాష్ట్రాల్లో ఏది?

**ఆడపా నాగదుర్గారావు**

గుజరాత్‌లో ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి ఎన్నికల్లో బలంగానే కనిపిస్తోంది. ప్రస్తుతానికి బిజెపి ఇక్కడ ఢోకా లేదు. కానీ ఆమ్ ఆద్మీ పార్టీ ఓటర్లలో తీసుకొస్తున్న విధానపరమైన మార్పు ఆ పార్టీ ఓటింగ్ శాతాన్ని పెంచే అవకాశం ఉందంటున్నారు గుజరాత్‌లోని తెలుగు ఓటర్లు.గతంలో ఆ పార్టీ సృష్టించిన సంచలనాలు, విజయాలు ఈ రోజు ప్రధాని మోడీ స్వరాష్ట్రంలో మౌత్ పబ్లిసిటీతోనే చాలా బలంగా ఆమ్ ఆద్మీ చాపకిందనీరులా పనిచేసుకుంటూపోతోంది. బిజెపికి బలమైన కీలకమైనగుజరాత్‌లో ఈస్థాయి పోటీకి ఆమ్ ఆద్మీ ఎదగడంలో ఆ పార్టీ అధినేత, ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ చేసిన నిర్మాణాత్మకమైన శ్రమ,ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌లో వచ్చిన శూన్యతను ఒడిసిపట్టడంలో చూపించిన చాణక్యం, అధికార పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపడంలో గత ఐదు సంవత్సరాలుగా చేస్తున్న కృషి నేడు ఆపార్టీ బలమైన పక్షంగా అక్కడ ఎదగడానికి దోహదం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. నెంబర్ గేమ్‌లో వెనకబడచ్చేమో కానీ బలంగానే ఓటింగ్ శాతం పెంచుకునే పరిస్థితి అక్కడ కనిపిస్తోంది. గతంలో ఎన్నడూలేని విధంగా గుజరాత్‌లో ముక్కోణపు పోటీ జరుగుతుంది. బిజెపి, కాంగ్రెస్‌తోపాటు ఆమ్ ఆద్మీ సవాల్ విసరడంతో 'ఎసిబి' వార్‌కు తెరలేచింది. ఆమ్ ఆద్మీ (ఎ),బిజెపి (బి), కాంగ్రెస్ (సి) ఈ తరహా పోరు ఆ రాష్ట్రంలో తొలిసారి జరుగుతుంది.గతంలో వివిధ రాష్ట్రాల్లో పోటీ చేసి ఢిల్లీ, పంజాబ్‌లలో సక్సెస్ అయిన ఆమ్ ఆద్మీకి ఈ ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవి. ఈ దఫా ఆ పార్టీ చూపించే ప్రభావం వచ్చే దేశ సార్వత్రిక ఎన్నికల్లో కొద్దోగొప్పో ప్రభావం చూపే అవకాశాలున్నాయి. జనలోక్‌పాల్ బిల్లు కోసం జరిగిన ప్రజాపోరు నుండి పుట్టిన ఆమ్ ఆద్మీ ఈ రోజు ఢిల్లీలో, పంజాబ్‌లో గణనీయమైన విజయాలు సాధించి ప్రధాని సొంత రాష్ట్రంలో బలంగా సవాల్ విసురుతున్న పోరాటం దేశంలోని ప్రాంతీయపార్టీలకు మార్గదర్శి అయ్యే అవకాశం ఉందా? లేదా అనే చర్చ ప్రధానంగా జరుగుతుంది. అతి తక్కువ కాలంలో దేశంలోనే బలమైన రాజకీయ పార్టీగా ఎదిగిన ఆమ్ ఆద్మీపార్టీ పోరాట స్ఫూర్తి తెలుగురాష్ట్రాల్లో కానరాకపోవడం దురదృష్టకరమే. తెలుగునాట బలమైన సామాజికవర్గాలకు చెందినవారు,నటులు, అత్యంత పేరుగాంచిన ఉన్నతాధికారులు స్థాపించిన పార్టీలు కాలగర్భంలో ఎందుకు కలిసిపోతున్నాయి? ఉన్న పార్టీలు అధికారంలో ఉన్న పార్టీలను ఎదుర్కొనడంలో ఎందుకు ఫెయిలవుతున్నాయనే అంశాన్ని ఆత్మవిమర్శ చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆమ్ ఆద్మీ పార్టీకేవలం 70 స్థానాలు ఉన్న ఢిల్లీలో గెలిస్తే ఏముంది చిన్న రాష్ట్రం,అక్కడ పలు ప్రాంతాలకు చెందిన విభిన్న ఓటర్లు ఉన్నారని వారిని ఆకర్షించగలిగి విజయం సాధించిందని తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పార్టీలు ఆ గెలుపును మామూలుగా చూపించే ప్రయత్నం గతంలో చేశాయి.ఆ తర్వాత పంజాబ్‌లో సాధించిన విక్టరీతో అందరి నోళ్లు ఎలా మూయించిందో అందరికి తెలిసిందే. ఢిల్లీ పాలన నమూనాను, సాధించిన ఫలితాల రుచిని ప్రచారాస్త్రాలుగా





చేసుకుంటుంది. ఆమ్ ఆద్మీ కూడా ఆయా రాష్ట్రాల్లో పోటీ చేసిన ప్రతిచోటా గెలవలేదు. ఆ రాష్ట్రాల్లో స్థానికసంస్థల నుండి ఎన్నికల బరిలోకి దిగుతూ సార్వత్రికఎన్నికల నాటికి తమప్రభావాన్ని చాటుకునే ప్రయత్నం చేసుకుంటూ వస్తుంది.ఆ రాష్ట్రాల్లో పార్టీని బలమైన శక్తిగా ఉంచేలా చూసుకుంటూ క్రమేణా ఓటింగ్ శాతాన్ని పెంచుకుంటూ అధికారం వైపు ఆ పార్టీని నడిపిస్తున్న విధానం తెలుగురాష్ట్రాల్లో ఏర్పడిన కొత్త పార్టీలకు పాఠం కావాల్సిన అవసరం ఉంది. ప్రధాన జాతీయ పార్టీపైన బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు ఆయా రాష్ట్రాల్లో ఎదురైన సంక్షోభాలను,సమస్యలను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో ఆమ్ ఆద్మీ కొంతమేరకు సక్సెస్ అవుతుంది. ప్రజాపోరాటం నుండి పుట్టిన ఆ పార్టీకి అప్పట్లో వనరులు, ఫేస్‌వాల్యూ, కోట్లుకుమ్మరించి సాధించుకునే మీడియా, పబ్లిసిటీ లేకపోయినా పార్టీ వ్యూహాత్మకంగా వ్యవహరించిన ప్రజాపోరాటాలు, సామాన్యులలో సంప్రదాయపార్టీల పట్ల సామాన్య జనానికి వైరాగ్యం తీసుకురావడంలోనూ, వారి సమస్యను క్షేత్రస్థాయిలో గుర్తించడం, నాయకులను అక్కడి నుండే తయారుచేయడంలోనూ, మౌత్ పబ్లిసిటీ ద్వారా చీపురును జనానికి చేరువచేయడంలో కేజ్రీవాల్ ప్లాన్ ఈరోజు ఆ పార్టీని దేశ రాజకీయాల్లో కీలకంగా మార్చింది అనడంలో సందేహం లేదు. మరోవైపు సోషల్‌మీడియాను రూపాయి ఖర్చులేకుండా అద్భుతంగా వినియోగించుకుని తమ లక్ష్యాలకు చేరుకొనే ప్రయత్నంలో ఏపిపి సఫలీకృతమయింది. ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలకు కనీసం మూడున్నర, నాలుగు సంవత్సరాల ముందే తన పార్టీ ఐడియాలజీని వివిధ మార్గాల్లో అక్కడ డంప్ చేస్తున్నారు. అక్కడ బలమైన పార్టీలో ఉన్న శూన్యతను, విభేదాలను తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఆయా సామాజికవర్గాలు, విభిన్న రంగాల్లోని నిష్ణాతులపై వలవేసి పట్టుకొని వారిని రాజకీయాలవైపు నడపడంలో సక్సెస్ అవుతున్నారు.ప్రధానంగా దిగువ మధ్యతరగతి, అట్టడుగు వర్గాల్లో కేడర్‌ను,యువత, విద్యార్థులను తమ పార్టీ విధానాలవైపు అనుకూలంగా మార్చడంలోనూ తద్వారా వారిలో నాయకత్వ లక్షణాలు ఉన్నవారిని లీడర్లుగా తయారుచేసి ఎన్నికలనాటికి బలమైనశక్తులుగా వారిని తీర్చిదిద్దుతున్నారు.అన్నిటికంటేముఖ్యంగా ఆయా రాష్ట్రాల్లోని అధికార పార్టీల వైఫల్యాలను ఎండగట్టడంలో ప్రజాసమస్యలపై పోరాటం చేయడంలో సఫలీకృతమవుతుంది ఆమ్ ఆద్మీ. ముఖ్యమంత్రి అభ్యర్థులను సైతం జనం నుండే ఎంపిక చేసే కార్యక్రమం చేపట్టడంతో విశేష ఆదరణ లభిస్తుంది. సామాన్య కుటుంబాలకు ఏమి అవసరమో కరెక్ట్‌గా గుర్తించి వాటిని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి విస్తృత ప్రచారంగా చేయడంలో ఆమ్ ఆద్మీ పక్కాగా వ్యవహరిస్తోంది. తెలుగు నాట ఏర్పడిన, ఏర్పడుతున్న పార్టీలకు బలమైన నేపథ్యమే ఉంటూ వస్తుంది. ఆయా పార్టీలు అధినేతలు బలమైన సామాజికవర్గ నేతలుకావడం, మీడియా దన్ను, ఆర్థిక వనరులు బలంగా ఉన్నా ప్రజాబలం గెలుచుకోవడంలో ముందుచూపు లేకపోవడమే ప్రధానలోపంగా కనిపిస్తుంది. అధికారంలో ఉన్న పార్టీలతోపాటు ప్రతిపక్షంలో ఉన్న పార్టీలపై ఉన్న అవినీతి ఆరోపణలు, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలపై పోరాటం చేసే తెగువ లేకపోవడం, క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని గుర్తించకపోవడంతో మెరుగైన ఫలితాలను అందుకోలేకపోతున్నాయి.పోరాడితే పోయేదేమి లేదు. బానిససంకెళ్లు తప్ప అనే వాక్కుని తెలుగునాట పార్టీలు ఆచరించనంత కాలం భూమి గుండ్రంగా తిరిగినట్లు తెలుగునాటే ఇక్కడ ప్రాంతీయపార్టీలుఇక్కడే తిరిగి కాలక్రమేణావాటి ఉనికికూడా కోల్పోయే ప్రమాదంఉంది. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)


# ప్రపంచదేశాల్లో 65కోట్లకు చేరువగా కరోనా కేసులు

## 66.39 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, నవంబరు 30:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. వ్యాక్సిన్ సక్రమంగా అందుబాటులోలేని చిన్న దేశాలకు ఈ ఆందోళన మరింతగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 64.76 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.39 లక్షలమంది చనిపోయారు. మరో 36,430 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.58 కోట్లకుపైగా నమోదుకాగామరో 1.52కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం కరోనా కేసులు 23.84 కోట్లమందికికరోనాసోకితే వారిలో 19.61 లక్షలమంది చనిపోయారు. మరో 7616 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.27 కోట్లకుపైగా నమోదుకాగా 37.20 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.91 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.64 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 11.46 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.56 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.92 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 14.98 లక్షలమంది చనిపోయారు. మరో 9534 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.04 కోట్లకుపైగా నమోదుకాగామరో 72.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.51కోట్లమందికికరోనాసోకి 13.35 లక్షలమంది చనిపోయారు. మరో 10,.174 మందిపరిస్థితి విష మించింది. రికవరీలు 6.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,74,218 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లమందికికరోనాసోకి వారిలో 2,58,079 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,32,083 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.30 కోట్లమందికి కరోనాసోకి 22,239 మందిచనిపోయారు. రికవరీలు 1.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,14,597 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# రష్యాలోని సైబీరియాలో 48 వేల సంవత్సరాల నాటి

## వైరస్‌ను గుర్తించిన శాస్త్రవేత్తలు



**న్యూఢిల్లీ, నవంబరు 30:** దాదాపు 48,500 సంవత్సరాలుగా మంచు కిందే ఉండిపోయిన అరుదైన వైరస్‌ను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. రష్యాలోని సైబీరియా ప్రాంతంలో యకూచి అలాస్ సదస్సులో కొన్ని వేల ఏళ్లుగా గడ్డకట్టుకుపోయి ఉన్న మంచు నుంచి కొన్ని వైరస్ నమూనాలను ఐరోపా శాస్త్రవేత్తలు వెలికి తీశారు. వీటిని 13 రకాల సూక్ష్మజీవులుగా వర్గీకరించారు. వీటికి జాంబీవైరస్ అని పేరు పెట్టారు. వేల ఏళ్లుగా ఇవి మంచులో కప్పిపెట్టి ఉన్నా మరో జీవికి సోకే స్థితిలోనే ఉన్నట్లు గుర్తించారు. వీటిల్లో పాండోరావైరస్ ఎడోమాగా పిలిచే సూక్ష్మజీవి అత్యధికంగా 48,500 ఏళ్ల నాటిదని నిర్ధారించారు. 2013లో ఇదే బృందం దాదాపు 30,000ఏళ్లనాటి వైరస్‌ను గుర్తించింది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా గ్రీన్ హౌస్ వాయువుల కారణంగా పురాతన హిమఖండాలు కరిగిపోవడంపై శాస్త్రవేత్తలు హెచ్చరిస్తూనే ఉన్నారు. వాటి కింద నిద్రాణంగా ఉన్న సూక్ష్మజీవులపై ఈ ప్రభావం ఎలా ఉంటుందో తెలియదని పేర్కొంటున్నారు. రష్యా, జర్మనీ, ఫ్రాన్స్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఈ బృందంలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము లక్ష్యంగా చేసుకున్న ఈ వైరస్‌ల వల్ల జీవసంబంధమైన ముప్పులు ఏర్పడే అవకాశాలపై ఆందోళన అక్కర్లేదని పేర్కొన్నారు. అవి అమీబా శ్రేణి సూక్ష్మజీవులకు మాత్రమే సోకగలవని పేర్కొన్నారు. జంతువులు, మనుషులు, మొక్కలకు సోకగల వైరస్ పునరుజ్జీవం సమస్యాత్మకంగా మారే అవకాశం ఉందని ఆ శాస్త్రవేత్తల బృందం పేర్కొంది.

# భారత్‌లో 3 నెలల్లో 17 లక్షల వీడియోలు తొలగించిన యూట్యూబ్

**న్యూఢిల్లీ, నవంబరు30:** ఇటీవల భారత్‌లో ప్రసారమవుతున్న 17 లక్షల వీడియోలను యూట్యూబ్ నుంచి తొలగించారు. మూడు నెలల వ్యవధిలోనే వీటిని తొలగించారు. అశ్లీల, అసత్య కంటెంట్ వ్యాప్తిని అడ్డు కునేందుకు ఈ చర్య చేపట్టినట్లు యూట్యూబ్ నిర్వాహకులు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వీడియోలను ఎప్పటికపుడు తొలగిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. 2022 జులై నుంచి సెప్టెంబర్ వరకు యూట్యూబ్ నుంచి 17 లక్షల 7 వేల 204 వీడియోలను తొలగించారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు 13 లక్షల 20 వేల వీడియోలను తొలగించినట్లు యూట్యూబ్ నిర్వాహకులు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 56 లక్షల వీడియోలను తొలగించినట్లు



యూట్యూబ్ వెల్లడించింది. వీటిలో 36 శాతం వీడియోలను సగటున ఒక్కరు మాత్రమే వీక్షించగా, 31 శాతం వీడియోలను ఒకటి నుంచి 10 మంది వీక్షించకముందే తొలగించినట్లు పేర్కొంది. వాటిని మెషీన్ లెర్నింగ్ సాయంతో తొలగించామని యూట్యూబ్ నిర్వాహకులు తెలిపారు.

# అఫ్ఘానిస్థాన్‌లో పాఠశాలపై బాంబు దాడి

## 17మంది మృతి, పలువురికి గాయాలు

**కాబూల్, నవంబరు 30:** అఫ్ఘానిస్థాన్ మరోసారి బాంబు దాడులతో దద్దరిల్లింది. బుధవారం ఉత్తర సమంగాన్ ప్రావిన్స్ రాజధాని ఐబక్‌లోని అల్ జిహాద్ మదర్సా పాఠశాలపై ముష్కరులు బాంబు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో 17మంది విద్యార్థులు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. బాధితులంతా యువ విద్యార్థులేనని స్థానికుడొకరు తెలిపారు. దాడికి పాల్పడినవారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని తాలిబన్ల అధికార ప్రతినిధి అబ్దుల్ నఫీ టాకోర్ తెలిపారు. ఈ పేలుడు ఘటనకు బాధ్యత వహిస్తూ ఏ సంస్థా ప్రకటన చేయలేదు. అయితే, అఫ్ఘాన్‌లో తాలిబన్లు గతేడాది ఆగస్టులో అధికారం చేపట్టిననాటి నుంచి ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థకు చెందిన అనుబంధ గ్రూపులు ముస్లింలలోని మైనార్టీ వర్గాలే (షియాలు, వగైరా)లక్ష్యంగా దాడులు జరుపుతున్నాయి. తాలిబన్ల అనుకూల వర్గాలపైనా ఐఎస్ ఉగ్రవాదులు దాడులు జరుపుతున్నారు. తాలిబన్లు, ఐఎస్ ఉగ్రవాదులు సున్నీ వర్గానికి చెందినవారన్నది గమనార్హం. అయితే, ఈ రెండు గ్రూపుల మధ్య ఆధిపత్యపోరు సాగుతోంది. తాజా దాడి జరిగిన ఐబక్ నగరంలో ఉజ్బెక్ జాతికి చెందినవారు అధికంగా ఉన్నారు.

# ఓ వ్యక్తి కడుపులో 187 నాణేలు! - శస్త్ర చికిత్సతో తొలగించిన వైద్యులు

**రాయచూర్, నవంబర్ 30:** కర్నాటకలో ఓ వ్యక్తి కడుపులోంచి 187 నాణేలను వెలికితీశారు. తీవ్ర కడుపునొప్పితో బాధపడ్తూ ఆస్పత్రిలో చేరిన వ్యక్తికి వైద్యులు ఆపరేషన్ చేసి సుమారు కిలోన్నర బరువున్న కాయిన్స్‌ను తొలగించారు.



ఎక్స్ రే, ఎండోస్కోపీ ద్వారా ఆ వ్యక్తి కడుపులో కాయిన్స్ ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. వెంటనే శస్త్ర చికిత్స నిర్వహించి వాటిని తొలగించారు. కర్నాటక రాయచూర్ జిల్లా లింగసుగూర్‌కు చెందిన ద్యామప్ప హరిజన్(58) అనే వ్యక్తి గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నారు. వాంతులు చేసుకుంటున్న ద్యామప్ప కడుపు బెలూన్ మాదిరిగ ఉబ్బింది. బాగల్‌కోట్‌లో వైద్యులకు చూపించగా, వారు ఆయనకు ఆపరేషన్ నిర్వహించారు. గ్యాస్ట్రోటమీ శస్త్ర చికిత్స చేసి 187 నాణేలను వెలికితీశారు. ఐదుగురు డాక్టర్ల బృందం ఈ శస్త్ర చికిత్స నిర్వహించింది. వెలికితీసిన వాటిలో ఐదు రూపాయలు, రెండు, ఒక్క రూపాయి నాణేలు ఉన్నాయి. వీటి మొత్తం విలువ రూ.462. బరువు సుమారు కిలోన్నర. తన తండ్రి మానసికంగా బాగాలేరని, స్కిజోఫ్రెనియాతో బాధపడుతున్నారని బాధితుడి కుమారుడు రవికుమార్ తెలిపారు. నాణేలు మింగానని బాధితుడు ఎవరికీ చెప్పలేదు. కడుపు నొప్పి రావడంతో ఆస్పత్రిలో చేర్పించగా ఈ విషయం వెలుగు చూసింది. రెండు,మూడు నెలలుగా నాణేలు మింగినట్లు వైద్యం చేసిన డాక్టర్ ఒకరు తెలిపారు.

# ఎగురుతున్న విమానం డోర్ తీసేందుకు ప్రయత్నించిన మహిళ

## విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసిన పైలట్



**న్యూఢిల్లీ, నవంబరు 30:** వేల అడుగుల ఎత్తులో విమానం ప్రయాణిస్తుండగా ఓ మహిళ విపరీత చర్యకు పాల్పడింది. దేవుడు చెప్పాడంటూ విమానం డోర్ తీసేందుకు ప్రయత్నించింది. అడ్డుకున్న తోటి ప్రయాణికుడిని గాయపరించింది. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చింది. విమాన సిబ్బంది, ప్రయాణికులను భయాందోళనకు గురిచేసిన ఈ ఘటన అమెరికాలో చోటుచేసుకుంది. టెక్సాస్‌కు చెందిన 34 ఏళ్ల ఎలోమ్‌అగ్బెనినో ఇటీవల ఒహైయోలోని కొలంబస్ వెళ్లేందుకు టెక్సాస్ నుంచి సౌత్‌వెస్ట్ విమానంలో బయల్దేరింది. అయితే విమానం గాల్లో ప్రయాణిస్తుండగా ఎలోమ్ తన సీటు నుంచి లేచి వెళ్లి ఎగ్జిట్ డోర్‌ను తదేకంగా చూస్తూ నిలబడింది. ఆమెను గమనించిన విమాన సిబ్బంది ఒకరు సీట్లో కూర్చోవాలని సూచించారు. అప్పుడు ఆమె తాను కిటికీ నుంచి బయటకు చూస్తానని చెప్పింది. అందుకు సిబ్బంది అంగీకరించలేదు. వెంటనే ఆమె వారిని నెట్టుకుంటూ వెళ్లి ఎగ్జిట్ డోర్ హ్యాండిల్ పట్టుకుని తెరిచేందుకు ప్రయత్నించింది. దేవుడు నన్ను ఒహైయో రమ్మన్నాడు. విమానం డోర్ తీయమని దేవుడే చెప్పాడు అంటూ గట్టిగట్టిగా అరవడంతో తోటి ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. ఆ సమయంలో విమానం గాల్లో 37 వేల అడుగుల ఎత్తులో ఉంది. ఎలోమ్‌ను అడ్డుకునేందుకు తోటి ప్రయాణికుడొకరు ప్రయత్నించగా అతడిని ఆమె గట్టిగా కొరికి గాయపరిచింది. ఈ అనూహ్య పరిణామంతో అప్రమత్తమైన పైలట్ వెంటనే విమానాన్ని అర్కన్సాస్‌లోని బిల్ అండ్ హిల్లరీ క్లింటన్ నేషనల్ ఎయిర్‌పోర్టులో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానం సురక్షితంగా దిగిన తర్వాత ఎయిర్‌పోర్టు పోలీసులు ఎలోమ్‌ను అరెస్టు చేసి తీసుకెళ్లారు. ఆ తర్వాత ఆమెను కోర్టులో హాజరుపరిచారు. అయితే తాను భర్తకు చెప్పకుండానే బయల్దేరినట్లు విచారణలో చెప్పిందట.

# రెచ్చగొడుతున్న రష్యా సైనికుల భార్యలు

**న్యూఢిల్లీ, నవంబరు 30:** తమ దేశంపై సాగిస్తోన్న దండయాత్రలో రష్యా సైనికులు లైంగిక దాడులను ఆయుధంగా వాడుకుంటున్నారని ఉక్రెయిన్ ప్రథమ మహిళ ఒలెనా జెలెన్స్కా ఆవేదన వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ మహిళలపై అత్యాచారాలు చేయడానికి రష్యన్ బలగాలను వారి భార్యలే ప్రోత్సహిస్తున్నారని ఆమె ఆరోపించారు. యుద్ధాలు, అల్లర్ల సమయంలో లైంగిక హింసను అరికట్టాలన్న అంశంపై లండన్ వేదికగా జరుగుతోన్న అంతర్జాతీయ సదస్సులో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సతీమణి జెలెన్స్కా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుద్ధం పేరుతో తమ దేశంలో రష్యా సైనికులు సాగిస్తున్న అకృత్యాల గురించి ఆమె మాట్లాడారు. ఈ యేడాది ఫిబ్రవరిలో మాస్కో సైనిక చర్య ప్రారంభమైనప్పటి నుంచి దురాక్రమణదారులు తమ దేశంలో బహిరంగంగానే లైంగిక హింసకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. ఒకరిపై ఆధిపత్యాన్ని నిరూపించుకోవడానిక లైంగిక హింస అనేది అత్యంత క్రూరమైన మార్గం. యుద్ధాల సమయంలో ఇలాంటివి జరిగినా బాధితులు భయంతో ఆ విషయాలను బయటపెట్టలేరు. ప్రస్తుతం మా దేశంలో రష్యన్ బలగాలు ప్రయోగిస్తున్న మరో ఆయుధం ఇదే. దీన్ని చాలా క్రమపద్ధతిలో, బహిరంగంగానే ఉపయోగిస్తున్నారు. లైంగిక దాడులకు పాల్పడుతున్న విషయాన్ని రష్యన్ సైనికులు వారి బంధువులు, కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెబుతున్నారు. మరో



కఠినమైన వాస్తవం ఏంటంటే ఈ దాడులను రష్య సైనికుల భార్యలు ప్రోత్సహించడం. ఉక్రెయిన్ మహిళలపై అత్యాచారాలు చేయాలని వారు సైనికులకు చెబుతున్నారు అని జెలెన్స్కా వివరించారు. దీనిపై అంతర్జాతీయ సమాజం స్పందించాల్సిన అవసరం ఉందని ఆమె కోరారు. ఇలాంటి యుద్ధ నేరాలకు పాల్పడేవారిని గుర్తించి శిక్ష విధించడం అత్యంత ఆవశ్యకమని అన్నారు. ఉక్రెయిన్‌లో ఆ మధ్య పలు నగరాలను తమ ఆధీనంలోకి తీసుకున్న మాస్కో బలగాలు అక్కడి మహిళలపై లైంగిక దాడులకు పాల్పడ్డారని గతంలో వార్తలు వచ్చాయి. చిన్నపిల్లలపైనా సాగిస్తున్న ఈ దారుణాలను ఉక్రెయిన్ ఇప్పటికే పలుమార్లు అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకొచ్చింది.

# జమ్ముకాశ్మీర్‌లో 14చోట్ల సిబిఐ సోదాలు

## అకౌంట్స్ అసిస్టెంట్ పరీక్షల్లో అవినీతి కుంభకోణం

**శ్రీనగర్, నవంబరు 30:** జమ్ముకాశ్మీర్‌లో అకౌంట్స్ అసిస్టెంట్ పరీక్షలకు సంబంధించిన పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న అభియోగాలపై సిబిఐ కేసునమోదుచేసింది. అంతేకాకుండా ఆరాష్ట్రంలో 14 ప్రాంతాల్లో కేసునమోదుచేసింది. జమ్ము, సాంబ జిల్లాల్లోని అనే ప్రాంతాల్లో ఆకస్మిక దాడులు, సోదాలు నిర్వహించింది. ఈపరీక్షల్లో అవినీతి, అవకతవకలు భారీగాచోటుచేసుకున్నట్లు అభియోగాలు వెల్లువెత్తాయి. అభియోగాలు వెల్లువెత్తినవారిపైనా మరికొందరిఇళ్లల్లో ఈ సోదాలునిర్వహించారు. వారిలో ఆనాడు జమ్ముకాశ్మీర్ రాష్ట్ర సర్వీసెస్‌బోర్డు సభ్యులు ఇళ్లల్లో కూడా సోదాలునిర్వహించారు. అంతకుముందు ఇదేనెలలో సిబిఐ అనేకమందిని అరెస్టుచేసింది. వీరిలో ఒకపోలీస్ అధికారి,

మరొక సిఆర్‌పిఎఫ్ జవాను కూడా ఉన్నారు. జమ్ముకాశ్మీర్ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ నియామకాల కుంభకోణానికి సంబంధించి ఈ అరెస్టులుచేసింది. నాటి బోర్డుసభ్యురాలు నీలమ్ ఖజూరియా ఇంటిలో కూడా సోదాలునిర్వహించారు. సుమారు 20మందిపై కేసులునమోదుచేసింది.

# చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ మృతి



**న్యూఢిల్లీ, నవంబరు30:** చైనా మాజీ అధ్యక్షుడు జియాంగ్ జెమిన్ (96) షాంఘైలో బుధవారం కన్నుమూసారు. లుకేమియా, ఇతర ఆరోగ్యసమస్యలతో ఆయన బాధపడుతున్నారు. ఈ విషయాన్ని జిన్హువా న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. ఆయన మృతిని ప్రకటిస్తూ కమ్యూనిస్టుపార్టీ, పార్లమెంట్, మంత్రివర్గం, సైన్యం జారీ చేసిన ఓ లేఖను కూడా ప్రచురించింది. పార్టీకి, సైన్యానికి, చైనా జాతికి జియాంగ్ జెమిన్ మరణం తీరని లోటు. ఆయన మరణం మాకు తీవ్ర వేదన మిగిల్చింది. జెమిన్ మంచి వ్యూహకర్త, గొప్ప దౌత్యవేత్త, పార్టీ అత్యున్నత నాయకుడు అని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ భవనాలపైనా చైనా జాతీయ పతకాన్ని అవనతం చేశాస్తరని సిసిటివి పేర్కొంది. 1989లో తియానన్మెన్ స్క్వేర్ ఘటన తర్వాత డెంగ్ షోవోపింగ్ నుంచి జెమిన్ అధికారం చేపట్టారు. అప్పటికే అంతర్జాతీయంగా చైనా పరపతి దెబ్బతింది. దానిని తిరిగి గాడినపెట్టిన ఘనత జియాంగ్ జెమిన్‌కే దక్కుతుంది. హాంకాంగ్‌పై పట్టు సాధించడం, 2008 ఒలింపిక్స్ బిడ్‌ను గెలుచుకోవడం, ప్రపంచ వాణిజ్య సంస్థలో భాగస్వామి కావడం వంటి కీలక పరిణామాలు ఆయన హయాంలోనే చోటు చేసుకున్నాయి.

# టయోటా కిర్లోస్కర్ వైస్‌చైర్మన్ విక్రమ్ కిర్లోస్కర్ కన్నుమూత

**బెంగళూరు, నవంబరు 30:** ప్రముఖ పారిశ్రామికవేత్త టయోటా కిర్లోస్కర్ మోటార్ వైస్ ఛైర్మన్ విక్రమ్ ఎస్ కిర్లోస్కర్ అకాలమరణం చెందారు.



ఆయన వయసు 64 ఏళ్లు. గుండెపోటు రావడంతో మంగళవారం రాత్రి ఆయన తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భారత ఆటో మొబైల్ పరిశ్రమ ఈరోజు ఈ స్థాయిలో ఉన్నదంటే అందుకు కారకులైనవారిలోవిక్రమ్ కూడా ఒకరు అమెరికా లోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఇంజ నీరింగ్‌చేసిన విక్రమ్ జపాన్‌కు చెందిన టయోటా మోటార్‌కార్ప్‌ను భారత్‌కు తీసుకురావడంలో ముఖ్యపాత్రపోషించారు. టయోటా, కిర్లోస్కర్‌భాగస్వామ్యంతో ఏర్పడిందే టయోటా కిర్లోస్కర్ మోటార్‌కంపెనీ. టయోటా బ్రాండ్‌పై కార్లను జాయింట్ వెంచర్ కంపెనీయే మార్కెట్‌చేస్తుంటుంది. కిర్లోస్కర్ పారిశ్రామిక గ్రూపునుంచి విక్రమ్ నాలుగో తరం వ్యక్తి. ఈగ్రూపు 1888లోనే వ్యాపార కార్యకలాపాలుప్రారంభించడం గమనార్హం. కిర్లోస్కర్‌సిస్టమ్స్ లిమిటెడ్‌కు ఛైర్మన్ ఎండిగా కూడా విక్రమ్‌సేవలు కొనసాగుతున్నాయి. కర్ణాటక రాష్ట్రంలో ఆటోమొబైల్‌పరిశ్రమ ఏర్పాటు కావడానికి దోహదంచేసినవారిలో ముఖ్యులు. అందుకే ఆయనకు సువర్ణ కర్ణాటక అవార్డును రాష్ట్రసర్కారు అందించింది. ఇక విక్రమ్‌కు భార్య గీతాంజలి, కుమార్తె మానసిలు ఉన్నారు. హెబ్బెల్ శ్మశానవాటికలో విక్రమ్ అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లుచేసారు. ఆయన మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తంచేస్తూ కంపెనీ ట్విట్టర్‌లోపోస్టుపెట్టింది కర్ణాటక ముఖ్యమంత్రి బస్వరాజ్ బొమ్మై బయోకాన్ ఎండి కిరణ్ మజుందార్‌షా పలువురుప్రముఖులు విక్రమ్ మృతికి సంతాపంతెలిపారు.

# స్టేడియాల నిర్మాణంలో 500 మంది కార్మికుల మృతి

## ప్రపంచకప్ ఖతార్ ప్రతినిధి వెల్లడి

**దోహా, నవంబరు30:** ఖతార్‌లో జరుగుతోన్న ఫుట్‌బాల్ ప్రపంచకప్ పోటీల కోసం దేశవ్యాప్తంగా అయిదు నగరాల్లో ప్రత్యేక స్టేడియాలు నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే వీటి నిర్మాణం క్రమంలో ఎంతో మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారంటూ వార్తలు వచ్చాయి. ఈ సంఖ్య సుమారు 400 నుంచి 500 మధ్య ఉండవచ్చని ప్రపంచకప్ నిర్వహణతో సంబంధమున్న ఓ ఖతార్ ఉన్నతాధికారి వెల్లడించారు. కేవలం పదుల సంఖ్యలో మాత్రమే చనిపోయారని ప్రభుత్వ లెక్కలు చెబుతుండగా తాజాగా సదరు అధికారి వెల్లడించిన



మృతుల సంఖ్య ఎక్కువగా ఉండటం గమనార్హం. ఖతార్ స్టేడియాల నిర్మాణంపై వచ్చిన ఆరోపణలు, క్రీడల నిర్వహణకు సంబంధించి ఖతార్ సుప్రీం కమిటీ సెక్రటరీ జనరల్ హసన్ అల్ థవాడీ ఓ ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు. స్టేడియాల నిర్మాణ క్రమంలో ఎంత మంది కార్మికులు ప్రాణ్యాలు కోల్పోయారనే ప్రశ్నకు సమాధానమిచ్చిన ఆయన ఖచ్చితమైన సంఖ్య లేనప్పటికీ సుమారు 400 నుంచి 500 వరకు ఉండవచ్చని సమాధానమిచ్చారు. ఇప్పటివరకు ఖతార్ అధికారులు వెల్లడించిన గణాంకాల కంటే ఇది చాలా ఎక్కువ. ఖతార్‌కు ఫిఫా ప్రపంచకప్ 2022 నిర్వహణ 2010లో ఖరారయింది. ఇందుకు 2014 నుంచి 2021 వరకు స్టేడియాలు, వేదికలు, మౌలిక సదుపాయాల నిర్మాణాలను చేపట్టింది. ఈ క్రమంలో మొత్తం 40 మంది కార్మికులు మాత్రమే చనిపోయినట్లు వెల్లడించింది. అందులో 37 మంది ఖతార్‌కు చెందినవారేనని తెలిపింది. పని ఒత్తిడి, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, మౌలిక వసతుల లేమి వంటి కారణాలతో చాలా మంది కార్మికులు మరణించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో దిద్దుబాటు చర్యలు చేపట్టిన ఖతార్ వలస కార్మికుల వేతనాలు, కఫాలా వ్యవస్థ రద్దు వంటి కీలక నిర్ణయాలు తీసుకుంది. మరోవైపు అరబ్ దేశాల్లో పనిచేసే కార్మికుల్లో భారత్, పాకిస్థాన్, శ్రీలంక దేశాలకు చెందినవారే అధికంగా ఉంటున్న విషయం తెలిసిందే.

# గ్యాంగ్ రేప్ దోషుల విడుదలపై సుప్రీంకోర్టులో బిల్కిస్‌బానో రివ్యూ పిటిషన్

## విచారణకు స్వీకరించిన చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్

**న్యూఢిల్లీ, నవంబర్ 30 :** తనపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన దోషులను గుజరాత్ ప్రభుత్వం విడుదల చేయడంపై బాధితురాలు బిల్కిస్‌బానో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో దోషులకు రెమిషన్(ఉపశమనం) విధానం అనుసరించడానికి గుజరాత్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. ఆ ఉత్తర్వులను పున:సమీక్షించాలని కోరుతూ బిల్కిస్‌బానో సుప్రీంకోర్టులో సమీక్ష పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ధర్మాసనం ముందుకు వెళ్లిందని బాధితురాలి తరఫు న్యాయవాది బుధవారం వెల్లడించారు. అయితే, ఇప్పటికే దోషుల విడుదలను సవాల్ చేస్తూ ఓ పిటిషన్ సుప్రీంకోర్టు ముందుంది. దాంతో, తాజా పిటిషన్‌ను దానితో కలిపి విచారించేందుకు వీలున్నదా..? లేదా..? అనే అంశాన్ని పరిశీలిస్తామని చీఫ్ జస్టిస్ తెలిపారు. 2002లో గోద్రా రైలును తగులబెట్టిన అనంతరం గుజరాత్‌లో అల్లర్లు చెలరేగాయి. ఆ సమయంలో బిల్కిస్‌బానో వయసు 21 ఏళ్లు. ఐదు నెలల గర్భవతి. ఆమె కుటుంబానికి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. చనిపోయినవారిలో బిల్కిస్ మూడేళ్ల కూతురు కూడా ఉంది. బిల్కిస్‌పై గ్యాంగ్ రేప్ జరిగింది. ఈ సంఘటన జరిగినపుడు గుజరాత్



ముఖ్యమంత్రిగా ప్రస్తుత ప్రధాని మోడీ ఉన్నారన్నది గమనార్హం. ఈ కేసులో 11మందికి సిబిఐ ప్రత్యేక కోర్టు 2008, జనవరి 21న జవితఖైదు విధించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు సమర్థించింది. దోషులు 15 ఏళ్లు జైలులో గడిపారు. వారిలో ఒకడు తనను విడుదల చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. అతడి విజ్ఞప్తిని పరిశీలించాలని గుజరాత్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిపై గుజరాత్ ప్రభుత్వం ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కేసులో దోషులందరికీ రెమిషన్ మంజూరు చేయాలని కమిటీ సిఫారసు చేసింది. ఆ సిఫారసును సుప్రీంకోర్టుకు సమర్పించగా..దోషులకు 1992నాటి రెమిషన్ పాలసీని అమలు చేయడానికి గుజరాత్ ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. దాంతో, ఈ ఏడాది ఆగస్టు 15న గుజరాత్ ప్రభుత్వం దోషులను విడుదల చేసింది. దోషుల విడుదలను కాంగ్రెస్‌సహా పలు రాజకీయ పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 277, ముగ్గురు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు4,46,72,347

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబర్30:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 277 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,72,347కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,36,872 మంది కోలుకోగా 4855 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,620కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,757కి చేరగా,79,86,919 మంది వరకు కోలుకున్నారు.1,48,407మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,175కి చేరింది.అందులో 67,53,023 మంది కోలుకున్నారు.71,495మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,235కి చేరింది.అందులో 40, 29,305 మంది కోలుకున్నారు. 40, 303 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35, 94,128కి చేరింది. అందులో 35,55,859 మంది కోలు కున్నారు.

**సంజీవ్ కుమార్ గుప్త**
అడ్వకేట్స్ మరియు సొలిసిటర్స్
హైకోర్టు మరియు సుప్రీం కోర్టు
ఎన్‌రోల్‌మెంట్ సం. D/703-A/91
ఇ.మెయిల్: sanjeevgupta91@gmail.com
ఛాంబర్ కార్యాలయం: 366, సివిల్ సైడ్, Tis హజారీకోర్టు, ఢిల్లీ:110054, మొబైల్:9810075779, ఫోన్:7011893251.
కార్యాలయం:134, మొదటి అంతస్తు, వెస్ట్ ముఖర్జీనగర్, కింగ్స్‌వే క్యాంప్, ఢిల్లీ-110009
PANNO.AAOPG2370-B
ప్రచురణ
తేదీ:25.11.2022
ఆక్సిజో ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో ....క్లైమెంట్
వెర్సస్
M/S క్వాడ్రో ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరులు ...నాన్-క్లైమెంట్
దిగువ వారికి
1. M/S క్వాడ్రో ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం వద్ద: ప్లాట్ నం.306, అబ్దుల్ కలామ్ ఎన్‌క్లేవ్, సి-బ్లాక్, ప్యాలెస్ హైట్స్,శివాజీనగర్,కుర్మన్నపాలెం, టోల్‌గేట్, విశాఖపట్నం-530045.
#+91-7893912345#+91-7337445542
ఇ-మెయిల్:ceo@quadrofm.com, accounts@quadrofm.com
హెడ్ ఆఫీస్ వద్ద : ప్లాట్ నం.1240, S.A.సొసైటీ ఖానామెట్, హై-టెక్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్-500081.
#+91-8885602345 ఇ-మెయిల్:info@quadrofm.com.
2. శ్రీ నడింపల్లి కిరణ్ కుమార్ వర్మ (డైరెక్టర్)
ప్లాట్ నం.కె.-506, అపర్ణా సిరిస్ పార్క్, మస్జిద్‌బండా, కొండాపూర్ గ్రామం,శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500084 #+91-7893912345
ఇ-మెయిల్:ceo@quadrofm.com.
3. శ్రీమతి చంద్రావతి నడింపల్లి (డైరెక్టర్)
ప్లాట్ నం.204, ప్రణీత రెసిడెన్సీ, ప్లాట్ నం.293, 294, 295, మిథిలానగర్ లే అవుట్, ప్రగతినగర్, బాచుపల్లి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500055 #+91-7337445542.
ఇ-మెయిల్:accounts@quadrofm.com.
విషయం:M/S ఆక్సిజో ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్-వెర్సస్ M/S క్వాడ్రో ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరుల మధ్యన మధ్యవర్తిత్వ ప్రకటన.
[illegible] 21.01.2023న మ.3.30 గం. [illegible] 2641 720 6869 [illegible] 12345 [illegible] 21.01.2023న మ.3.30గం. [illegible]
ఈ 25వ తేదీ నవంబరు 2022న నా స్వహస్తంతో జారీ చేసినది.
(సంజీవ్‌కుమార్ గుప్త)
అడ్వకేట్/సోల్ ఆర్బిట్రేటర్.

### రాష్ట్రంలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు

## ఆదిలాబాద్ జిల్లాను వణికిస్తున్న చలి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్30:** రాష్ట్రంలో రోజురోజుకు ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి.అడవులకు నిలయమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కొమురం భీంఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్‌లో 8.5 డిగ్రీలు నమోదయింది. ఇక సంగారెడ్డి జిల్లాలో 8.8డిగ్రీలు,ఆదిలాబాద్‌లో 9.7,నిర్మల్‌లో 10.3 డిగ్రీలు, మంచిర్యాలలో 10.5 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా హబ్సిపూర్‌లో 10 డిగ్రీలు, మెదక్ జిల్లా టెక్మాల్‌లో 10.4 డిగ్రీల చొప్పున నమోదయింది. జిహెచ్‌ఎంసీ శివారు ప్రాంతాల్లో చలి ఎక్కువగా ఉంటున్నది. ఉదయం వేళల్లో పలు ప్రాంతాలను పొగమంచు కప్పేస్తుంది. శుక్రవారం నుంచి ఉష్ణోగ్రతలు కొంతమేర పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

## కాంగ్రెస్ ధర్నాలు విజయవంతం

### ఆర్‌డిఓలకు వినతి పత్రాలు సమర్పించిన నాయకులు

**హైదరాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్రంలోని రైతు పోరుబాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ శ్రేణులు పాల్గొని రైతులకు మద్దతుగా ఆందోళనలు చేపట్టారు. రైతు రుణమాఫీ, ధరణి, పోర్టల్ రద్దు, పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో చేపట్టిన ఆందోళనలకు భారీగా స్పందన వచ్చింది. రాష్ట్ర నాయకులు డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు అందరూ ధర్నాలో పాల్గొన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యాచరణలో భాగంగా పిసిసి పిలుపు మేరకు కాంగ్రెస్‌పార్టీ పోరు బాట రాష్ట్ర వ్యాప్తంగా జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, శాసనమండలి సభ్యులు జీవన్‌రెడ్డి,చొప్పదండిలో కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యంలు పాల్గొన్నారు.మునుగోడులో పాల్వాయి స్రవంతి, ఎల్‌బినగర్‌రింగ్ రోడ్డులో మల్‌రెడ్డి రాంరెడ్డిలు, పెద్దపల్లిజిల్లా మంథని ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు, సంగారెడ్డిజిల్లా జహీరాబాద్‌లో మాజీ మంత్రి గీతారెడ్డి, జనగాంలో పొన్నాల లక్ష్మయ్యలు ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, శ్రేణులు రైతు పోరాబాటు కార్యక్రమంలో భాగంగా నిరసనలు, ఆందోళనలు నిర్వహించారు.

## సిఎం అవినీతి, అక్రమాలపై దేశ వ్యాప్తప్రచారం

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధికార ప్రతినిధి గట్టు రాంచందర్‌రావు

**హైదరాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ అవినీతి, అక్రమాలపై దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తామని వైఎస్సార్ అధికార ప్రతినిధి గట్టు రాంచందర్‌రావు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మరో అధికార ప్రతినిధి సత్యవతితో కలిసి మాట్లాడారు. టిఆర్‌ఎస్ నేతలు మీడియా సమావేశంలో విమర్శలు చేస్తున్నారన్నారు. వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అరెస్టును రాష్ట్ర ప్రజలంతా చూశారన్నారు. సిఎం కెసిఆర్ తరువాత పనికివచ్చే వారు ఒక్కరైనా ఉన్నారా అంటూ ప్రశ్నించారు. కిరాయి మనుషులు, పరాయి వ్యక్తులు మాట్లాడుతున్నారని విమర్శలు చేస్తారా అన్నారు. తెలంగాణ ప్రజల కోసం పెట్టిన టిఆర్‌ఎస్‌ను మరి బిఆర్‌ఎస్‌గా ఎందుకు మార్చినట్లు ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల కోసం ఉన్న ఏకైక పార్టీ వైఎస్సార్ పార్టీ అన్నారు. బూతులు మాట్లాడటంలో పిహెచ్‌డి చేసింది కెసిఆర్ అన్నారు. తెలంగాణ కోసం దెబ్బలు తిన్న వారు మా పార్టీలో ఉన్నారన్నారు. ఉద్యమకారుల పేరు చెప్పుకుని మీరు బతుకుతున్నారు. మీరు వారి కోసం ఏం చేశారంటూ ప్రశ్నించారు. మేము అధికారంలోకి వస్తే ఉద్యమకారుల కోసం ప్రత్యేకంగా కాలనీలు నిర్మిస్తాం అన్నారు. మీరు మమల్ని అడ్డుకుంటున్నట్లు టిఆర్‌ఎస్ పెట్టిన ప్రారంభంలో ఇతరులు అడ్డుకుంటే ఈ రోజు మీరు తిరిగే వారా అంటూ ప్రశ్నించారు. వైఎస్ షర్మిల కారులో ఉండగానే టోయింగ్ చేసి తీసుకెళ్లి రాక్షసానందం పొందారన్నారు. రాజకీయాలు హుందగా చేద్దాం, విమర్శలు ప్రతి విమర్శలు కామన్ కానీ ఈ దాడులేంటి అంటూ ప్రశ్నించారు.

## చరిత్రను వక్రీకరిస్తున్న కవిత

### టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌వాళ్లు అంతా ద్రోహులు అని ఎమ్మెల్సీ కవిత ట్వీట్ చేయడం చరిత్రను వక్రీకరించడమే అని టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ బుధవారం పేర్కొన్నారు. సోనియాగాంధీ దయవలనే తెలంగాణ వచ్చిందని అసెంబ్లీలో కెసిఆర్ చెప్పారు. రాజకీయా భోగాలు అనుభవిస్తున్నది మీరే అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ నష్టపోతుంది అని తెలిసి కూడా ఇచ్చారు. కవిత పుట్టకముందే మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ఉద్యమంచేశారు. బతుకమ్మ, వంటవార్పు చేస్తే తెలంగాణ వచ్చింది అని అనుకుంటున్నారు. తెలంగాణ వస్తే ఎవరు బాగుపడ్డారు రాష్ట్రంలో అన్నారు. కవిత పుట్టక ముందే ఇందిరాగాంధీ బతుకమ్మ ఎత్తుకున్నారు. తెలంగాణ రాకముందు, ఇప్పుడు మీ ఆస్తులుఎంత?చర్చకు వస్తారా? అంటూ ప్రశ్నించారు. అసైన్డ్ భూములు కూడా వదలడం లేదు. హైదరాబాద్ చుట్టూ ఉన్న 80శాతం భూములు మీ చేతుల్లో ఉన్నాయన్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన కుటుంబాల పరిస్థితి ఏంటి అని ఒక్కసారి అయినా ఆలోచించారా అంటూ ప్రశ్నించారు. ఇప్పుడు క్యాబినెట్‌లో మంత్రులుగా ఉన్న 80శాతం మంది ఉద్యమకారుల మీద రాళ్లు రువ్విన వారే. మీరు చేసిన ఘనకార్యం రాష్ట్రాన్ని 5లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. తెలంగాణ వచ్చినా ప్రజలు బతుకులు మారలేదు. మీ కుటుంబ సభ్యుల బతుకులు బంగారం అయ్యాయి అన్నారు. పోడు భూములు సమస్యల వల్ల శ్రీనివాస్ అనే ఎఫ్ ఆర్‌ఓ అధికారి చనిపోయే పరిస్థితి వచ్చింది. కవిత తెలంగాణ కాంగ్రెస్ గురించి మాట్లాడితే ప్రజలు తిరస్కరిస్తారు.



వాస్నిక్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆళ్ల రామకృష్ణ, రుద్రరాజు, లక్ష్మీనారాయణ తదితరులు


## రాష్ట్రాల విభజన జరిగితే బిసిలు ఓసిలు అవుతారా?

### రాజ్యసభ సభ్యులు ముకుల్ వాస్నిక్ ప్రశ్న

**హైదరాబాద్, నవంబర్ 30,ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగితే బిసిలు ఓసిలు అవుతారా అని అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు ముకుల్ వాస్నిక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈమేరకు బుధవారం తెలంగాణ రాష్ట్రం తొలగించబడిన 26 బిసికులసంఘాల పోరాట సమితి అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ నేతృత్వంలో సమితి బృందం న్యూఢిల్లీలో ముకుల్ వాస్నిక్‌ను కలిసి వినతిపత్రం 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ ప్రభుత్వం పక్షపాతంతో రాజ్యాంగ విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 26 బిసికులాలను బిసిల జాబితాలో తొలగించిందని, ముఖ్యంగా శ్రీకాకుళం, విజ యనగరం జిల్లాలకు చెందిన అత్యంత వెనకబడిన తరగతుల వారు హైదరాబాద్‌లో స్థిరపడానదరని, తెలంగాణ బిసిల జాబితాలో నుంచి 26కులాలను తొలగించడం వల్ల ఈకులాల విద్యార్థినీ విద్యార్థులు మెడికల్, ఇంజనీరింగ్, ఇతర సంస్థల్లో రిజర్వేషన్, ఫీజురియంబర్స్‌మెంట్ సౌకర్యం పొందలేకపోతున్నారని యువతకు ఉద్యోగా ల్లో రిజర్వేషన్ దక్కడంలేదని వారు వివరించారు. ముకుల్ వాస్నిక్ స్పందించి తెలంగాణ ప్రభుత్వం బిసి జాబితా నుంచి తొలగించడం అన్యాయమన్నారు. తొలగించినకులాలను తిరిగి బిసి జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయా వర్గాల ప్రజలకు న్యాయం జరిగేలా సమస్యను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్తానని, తక్షణ అవసరమైన చర్యల కోసం పార్టీ హైకమాండ్‌తో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, కాంగ్రెస్ బిసినేత లక్ష్మీనారాయణయాదవ్, అఖిలభారత ఓబిసి విద్యార్థిసంఘం నేతలు కిరణ్ కుమార్‌గౌడ్, తొలగించబడిన 26కులసంఘాల పోరాట సమితి నేతలు శంబంగి రమేష్, అప్పు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండలం ప్రారంభం

### అక్బర్‌పేటభూంపల్లి మండలాన్ని ప్రారంభించిన మంత్రి హరీష్ రావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్ రావు

**దుబ్బాక (అక్బర్‌పేట భూంపల్లి), నవంబర్ 30, ప్రభాతవార్త:** అక్బర్‌పేటభూంపల్లి నూతన మండలంను ప్రారంభించుకోవాడం చాల సంతోషంగా ఉందని మంత్రి హరీష్ రావు అన్నారు. బుధవారం నూతన మండంలోని చిట్టాపూర్ గ్రామం నుండి మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిలు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలో ఫంక్షన్ హాల్‌లో నియోజకర్గ టిఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ గతంలో సిద్దిపేట జిల్లాలో నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభానికి సిఎం కేసీఆర్ వచ్చినప్పుడు స్వర్గీయ ఎమ్మెల్యే రామలింగారెడ్డి, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, బక్కి వెంకటయ్యలు కలసి అక్బర్‌పేట భూంపల్లి మండలాన్ని ఏర్పాటు చేయాలని కోరాగా,మంత్రినైన నన్ను సిఎం కేసిఆర్ పిలుచుకుని నూతన మండలం ఏర్పాటు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతోనే నేడు అక్బర్‌పేటభూంపల్లి నూతన మండాలాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఎంపి ప్రభాకర్ రెడ్డి, బక్కి వెంకటయ్య కృషి తోనే నూతన మండాలాన్ని ఏర్పాటు చేసుకోవాడం జరిగిందన్నారు. సిఎం కేసిఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్ జిల్లాలో నూతనంగా గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూర్‌పల్లి, దుబ్బాక నియోజకర్గంలో అక్బర్‌పేటభూంపల్లి, నారయాణఖేడ్ నియోజకవర్గంలో నిజాంపేట మండలాలను ప్రారంభించుకోవాడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ మంచి కార్యక్రమం చేసిన బిజెపి బొమ్మ పెట్టమనడం కన్న రూ.4వందలు ఉన్న సిలిండర్ ధర 12వందలు పెంచిన సిలీండర్‌పై, రూ.50 ఉన్న లీటర్ పెట్రోల్‌డిజిల్‌ను 100కు పైగా పెంచిన బంక్‌లల్లో మోడి బొమ్మ పెట్టుకొమ్మని సూచించారు. నేటి పరిస్థితిలో చేనేత బతుకు చాల ఇబ్బంది ఉన్న కాలంలో చేనేత కార్మికులపై జిఎస్‌టి వేసిన ఘనత కూడా బిజెపి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బోరు బాయిల కాడ మీటర్లు పెట్టుడు నిజం కాకాపోతే తెలంగాణ రాష్ట్రానికి వచ్చె రూ.6వేల కోట్లను ఎందుకు ఆపారో తెలంగాణ ప్రజలకు సమాధనం చెప్పాలన్నారు. రైతులకు ఉచితంగా కరెంట్‌ని ఇస్తుంది కేవలం సిఎం కేసిఆర్ కాబట్టి ఉచిత కరెంట్‌ని జీర్ణంచుకోలేని బిజెపి తెలంగాణకు రావాల్సిన నిధులను ఇవ్వడం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో రైతులకు ఏమి మేలు లేదనడం చాల సిగ్గుచేటని, 10 సంవత్సరాలకు ఇక్కసారి కూడవెల్లి వాగులో నీరు ఉండేదని కాని ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టుతో కూడవెల్లి వాగులో నీరు నిండు కుండాలా పారుతు రైతులు ఎల్లప్పుడు పంటలు పండించుకుంటున్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ అని చెప్పుకునే బిజెపి పాలిత ప్రాంతం మహారాష్ట్ర ప్రాంతంలోని ధర్మబాద్, బీలోలీ తాలుకాలకు చెందిన 25 మంది గ్రామాల సర్పంచులు తెలంగాణలో సిఎం కేసిఆర్ ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలను చూసి తెలంగాణ మంత్రిని కలసి వారి గ్రామాలను తెలంగాణ రాష్ట్రంలో కలపమని వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో దుబ్బాక నియోజకవర్గ ప్రజలు చూపించిన పోరాట పటిమ తెగువను వచ్చే ఎన్నికల్లో చూపించి దుబ్బాక గడ్డపై గులాబి జెండాను ఎగురవేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలకు ఫిలుపునిచ్చారు. ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిఎం కేసిఆర్ పాలనలో అభివృద్ధి చెందుతుందన్నారు. బిజెపి ఎమ్మెల్యే రఘునందన్ రావుపై విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సెన్, జిల్ల జడ్పి ఛైర్ పర్సన్ రోజా శర్మ, వివిధ మండలాల ఎంపిపిలు, జడ్పిటిసిలు, ఎఎంసి ఛైర్మన్లు, పిఎసిఎస్ ఛైర్మన్లు, మండల టిఆర్‌ఎస్ అధ్యక్షులు, ఎంపిటిసిలు, గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అద్భుతాలు చేస్తామని రైతులను ఆగం చేశారు

### చివరి బడ్జెట్‌లో అయినా రుణమాఫీ చేయండి
### మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్



వినతి పత్రం అందిస్తున్న మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్,నవంబరు30,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అన్నదాతలకు జరిగిన న్యాయమేంటో ప్రభుత్వం చెబుతుందా అని కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్న ప్రభాకర్‌గౌడ్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణితో అద్బుతాలు చేస్తామని చెప్పి రాష్ట్రంలోని 30లక్షల రైతు కుటుంబాలను ఆగం చేసిందని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మండి పడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో అసలు రైతాంగానికి సంబంధించిన ఖరీఫ్,రబీ సీజన్‌లకు చెందిన ప్రణాళికలు ఉన్నాయా అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.బుధవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రైతుపోరు బాట కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ధరణి పోర్టల్ ద్వారా రాష్ట్రంలోని 30లక్షల మంది రైతు కుటుంబాలు వేదింపులకు గురవుతున్నాయని,ఆ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల సమయంలో రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.అంతే కాకుండా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాలు పేరిట జరుగుతున్న అవకతవకలపై స్పందించాలన్నారు.ఇక కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ రాష్ట్రంలోని ప్రజల సమస్యలు పట్టించుకోకుండా పాదయాత్రకు పరిమితం కావడం సిగ్గుచేటని విమర్శించారు. రాష్ట్రంలో నెలకొన్న సమస్యలపై వైఎస్ షర్మిల చేస్తున్న పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు.వచ్చే యాసంగి లోపు మొట్ట ప్రాంతమైన హుస్నాబాద్‌ను సస్యశ్యామలం చేసేందుకు గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీటిని అందించాలని డిమాండ్ చేశారు.గతంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్న వినోద్ కుమార్ సైతం ఈ హుస్నాబాద్ ప్రాంతానికి చేసిందేమి లేదన్నారు.అనంతరం అక్కన్నపేట చౌరస్తా నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి రాష్ట్రంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సింగిల్‌విండో ఛైర్మెన్ బొలిశెట్టి శివయ్య,కౌన్సిలర్లు భూక్య సరోజన,చిత్తారి పద్మ రవిందర్,పున్న లావణ్య సది,వల్లపు రాజుపార్టీ మండల అధ్యక్షుడు బంక చందు,బురుగు కిష్టస్వామి,సంజీవరెడ్డి,వెన్న రాజుతోపాటు పార్టీ నాయకులు కార్యకర్తలు,రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఐపిఎస్ అధికారులు కౌముది, గోవింద్ సింగ్‌ల పదవీ విరమణ





పదవీ విరమణ చేసిన సిఐడి చీఫ్ గోవింద్ సింగ్‌ను సత్కరిస్తున్న డిజిపి మహేందర్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపిలో దిగ్గజ పోలీసు అధికారులుగా పేరొందిన వి.ఎస్.కె కౌముది, గోవింద్ సింగ్‌లు బుధవారం పదవీ విరమణ చేశారు. ఇందులో 1986 బ్యాచ్‌కు చెందిన కౌముది కేంద్ర సర్వీసులో భాగంగా ఢిల్లీలోని క్యాబినెట్ సెక్రటేరియట్‌లో అంతర్గత భద్రత విభాగానికి సంబంధించి సెక్రటరీ గా డిజి హోదాలో పనిచేయగా 1990 బ్యాచ్ అధికారి గోవింద్ సింగ్ తెలంగాణ సిఐడి విభాగం అధిపతిగా పనిచేశారు. ఇద్దరు అధికారులు తెలంగాణలోని పలు ప్రాం తాలలో పనిచేసి సమర్థులైన అధికారులుగా పేరొందారు. కౌముది హైదరాబాద్‌లో జాయింట్ సిపి (సెక్యూరిటీ, ట్రాఫిక్)తో పాటు అదనపు సిపి (ట్రాఫిక్)గా, వైజాగ్ కొత్వాల్‌గా, ఉమ్మడి ఎపి సిఐడి ఆర్థిక నేరాల విభాగం ఐజిగా, ఖండిత తెలంగాణ శాంతి భద్రతల చీఫ్‌గా పనిచేసి 2016లో కేంద్ర సర్వీసులకు డిప్యూటేషన్‌పై వెళ్లారు. అక్కడ సిఆర్‌పిఎఫ్ జమ్మూ కాశ్మీర్ విభాగం ఐజిగా, పోలీసు పరిశోధనా విభాగం అధిపతిగా, జాతీయ దర్యాప్తు సంస్థ ఐజిగా పనిచేసి ఇటీవలే క్యాబినెట్ సెక్రటేరియట్ లో అంతర్గత భద్రత విభాగానికి సంబంధించి సెక్రటరీగా నియమితులయ్యారు. ఢిల్లీలోని కేంద్ర హోం శాఖ కార్యాలయంలో కౌముదికి పదవీ విరమణ వీడ్కోలు సభ ఘనంగా ఏర్పా టు చేశారు. కాగా తెలంగాణ సిఐడి చీఫ్ గోవింద్ సింగ్ పదవి విరమణ వీడ్కోలు సభ కూడా డిజిపి కార్యాలయంలో ఘనంగా జరిగింది. గోవింద్ సింగ్ హైదరాబాద్‌లో ని దక్షిణ మండల డిసిపిగానూ ఉమ్మడి ఎపిలోని పలు జిల్లాలకు ఎస్‌పిగానూ పనిచేశారు. పదవీ విరమణ సందర్భంగా డిజిపి మహేందర్ రెడ్డి గోవింద్ సింగ్‌కు పుష్ప గుచ్చం అందించి, మెమెంటో ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి పోలీసు శాఖకు గోవింద్ సింగ్ అందించిన సేవలను కొనియాడారు. గోవింద్ సింగ్ వీడ్కోలు సభ కార్యక్రమంలో ఆయన బ్యాచ్‌మెట్లు ఎసిబి డిజి అంజనీ కుమార్, టెక్నికల్ డిజి, హోం శాఖ ఇంచార్జి కార్యదర్శి రవి గుప్తా, శాంతి భద్రతల అదనపు డిజి జితేందర్, సైబరాబాద్, రాచకొండ కొత్వాళ్లు స్టీఫెన్ రవీంద్ర, మహేష్ భగవత్, అదనపు డిజిలు శివధర్ రెడ్డి, సంజయ్ జైన్, నాగిరెడ్డి, స్వాతి లక్రా, ఐజిలు కమలాసన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రారంభోత్సవంలో టిఆర్‌ఎస్, బిజెపి నేతల పరస్పర నినాదాలు

### ఎమ్మెల్యేను అడ్డుకున్న టిఆర్‌ఎస్ నాయకులు

**దుబ్బాక(అక్బర్‌పేటభూంపల్లి),నవంబరు30, ప్రభాతవార్త:** మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, జడ్పిచైర్ పర్సన్ రోజా శర్మ,కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌లు కలసి దుబ్బాక నియోజకవర్గంలో అక్బర్‌పేటభూంపల్లి నూతన మండలాన్ని ప్రారంభించడానికి తహాశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికి కార్యాలయం ఆవరణలో ఉన్న ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆయనతో పాటుగా బిజెపి కార్యకర్తలు ఉన్నారు. తహాశీల్దార్ కార్యాలయాన్ని మంత్రి హరీష్ రావు ప్రారంభిస్తున్న సమయంలో బిజెపి కార్యకర్తలు రఘునందన్ రావు నాయకత్వం వర్ధిలాలి అంటు నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్నా టిఆర్‌ఎస్ నాయకులు కూడా హరీష్ రావు, ఎంపి ప్రభాకర్ రెడ్డి నాయకత్వం వర్ధిలాలి, జై తెలంగాణ, జై టిఆర్‌ఎస్ అంటు నినాదాలు చేశారు. పోటాపోటిగా నినాదాలు చెయ్యడంతో తహాశీల్ధార్ అవరణం అంత దద్దరిల్లింది. నినాదాలు తోపులాటకు దారితీసాయి. ఏసిపి చల్లా దేవారెడ్డి, సిఐ కృష్ణ ఆధ్వర్యంలో పోలీస్ బలగాలతో ఇరు వర్గాలను ఆపారు. ఎమ్మెల్యే రఘునందన్‌రావు తహాశీల్ధార్ కార్యాలయం నుండి రోడ్డుపైకి వాహనంలో వెలుతుండగా టిఆర్‌ఎస్ శ్రేణులు వాహానానికి అడ్డువచ్చారు. గో బ్యాక్ రాఘునందన్ రావు అంటునినాదాలు చే శారు. ఎమ్మెల్యే వాహనంపై దాడి జరగకుండా పోలీసులు చుట్టుముట్టి బయటికి పంపించారు. రెండు గంటలకు పైగా రోడ్డుపై ఇరు వర్గలు పోటాపోటిగా నినాదాలు చెయడంతో ఉద్రిక్తత వాతా వరణం నెలకొంది. దింతో సిద్దిపేట, రామయాంపేట రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. పోలీసులు దగ్గరుండి ప్రజలకు ఇబ్బంది కలగకుండా వాహ నాలను పంపించారు.



ఇరు వర్గాలు నినాదాలు చేసుకుంటున్న దృశ్యం

## విషంతాగి ఆత్మహత్యకు పాల్పడిన గృహిణి

**హైదరాబాద్ (చార్మినార్), నవంబరు 30 ప్రభాతవార్త:** కుటుంబం గ్రూప్‌లో ఓ యువకుడు ఫోటోలు పెట్టినందుకు తీవ్ర మనస్థాపానికి గురైన ఓ గృహిణి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రెయిన్‌బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఇన్‌స్పెక్టర్ రజనీ కాంత్ గౌడ్ కథనం ప్రకారం యుపికి చెందిన రభా ఫాతిమాకి (28) యాకుత్‌పుర ప్రాంతానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది.కాగా అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న యుపికి చెందిన వజాహిద్ (30)రబా ఫాతిమాకు సంబంధించిన ఫోటోలను కుటుంబం గ్రూప్‌లో పెట్టాడు.ఈ విషయంలో తీవ్ర మనోవ్యధకు గురైన రబా ఫాతిమా మంగళవారం రాత్రి విషం తాగి ఆత్మహత్యకు పాల్పడింది.మృతి చెందిన రబా ఫాతిమాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.ఈ కేసును రెయిన్ బజార్ పోలీసులు అన్ని కోణాలు నుంచి దర్యాప్తు చేస్తున్నారు.

## కత్తెరను మరిచిన అధికారులు

### ఆగ్రహించిన మంత్రి హరీష్ రావు

**దుబ్బాక (అక్బర్‌పేటభూంపల్లి ), నవంబర్ 30, ప్రభాత వార్త:** దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేటభూంపల్లి నూతన మండల కార్యాలయాన్ని రాష్ట్ర మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి, జడ్పిఛైర్ పర్సన్ రోజాశర్మ, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌లు కలసి తహాశీల్ధార్ కార్యాలయాన్ని ప్రారంభించాడానికి కార్యాలయంలోకి వెళ్ళారు. తహాశీల్ధార్ కార్యాలయం ప్రారంభంలో భాగంగా రిబ్బన్ కట్ చేసేందుకు మంత్రి హరీష్‌రావు సిద్దంగా ఉన్న సమయంలో స్థానిక అధికారులు కత్తెరనే మరిచారు. మంత్రి హరీష్ రావు అధికారులపై అగ్రహించారు. రిబ్బెనను మంత్రి హరీష్ రావు తన చేతులతోనే లాగాడు.



సమావేశంలో మాట్లాడుతున్న బిసికమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, కుమారస్వామి, దుర్గారావు తదిరులు

## కేంద్రంలో బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి

### దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో కులగణన చేపట్టాలి
### కేంద్రానికి జాతీయ బిసి సదస్సు డిమాండ్

**హైదరాబాద్, నవంబర్ 30,ప్రభాతవార్త:** దేశంలోని సమున్నత లక్ష్యాల సాధనకు కేంద్రప్రభుత్వం బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని అలాగే దేశవ్యాప్తంగా జరిగే జనాభా గణనలో కులగణన చేయాలని జాతీయ బిసి సదస్సు డిమాండ్ చేసింది. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బిసిదళ్ అధ్యక్షులు దుండ్ర కుమారస్వామి అధ్యక్షతన కేంద్రంలో బిసి మంత్రిత్వశాఖ ఏర్పాటు, జనాభా గణనలో కులగణన చేపట్టాలలనే అంశంపై సదస్సు జరిగింది. దీనికి బిసి కమిషన్ ఛైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బిసిలనుంచి ఎదిగి వచ్చిన నరేంద్రమోదీ ప్రధాని అయినప్పుడు అందరం సంతోషించామని, ఆయన ఎనిమిదేళ్ల పాలనలో బిసిల ఆశలన్నీ ఆవిరై పోయాయని అన్నారు. మోదీ తన ప్రస్తుత రెండవ ప్రభుత్వంలో కూడా ఈవర్గాల ప్రగతికి ఒక పథకం అమల్లోకి తేకపోవడం విస్మయాన్ని కలిగిస్తుందన్నారు. బిసిలంతా ముక్తకంఠంతో కేంద్రవైఖరిని ఎండగడితే 9నెలల విరామం అనంతరం ఇటీవల జాతీయ బిసికమిషన్‌ను నియమించారని వైస్ ఛైర్మన్ సభ్యులను ఇంకా నియమించలేదన్నారు. కమిషన్‌కు రాజ్యాంగబద్ధత ఇస్తే ఏమి ప్రయోజనం, ఆసంస్థను నిర్వీర్యం చేసి ఎవరికి ఉపయోగపడకుండా చేశారని ఆయన విమర్శించారు. 40లక్షల కోట్ల కేంద్రబడ్జెట్‌లో బిసిలకు 986కోట్లు కేటాయించి సబ్‌కాసాత్ అని అనడం హాస్యాస్పదం అని ఎద్దేవా చేశారు. బిసిదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి మాట్లాడుతూ ..బిసిల హక్కుల సాధనకు బిసిల ధర్మపోరాటం మొదలుపెట్టామన్నారు. త్వరలో అన్నిరాష్ట్రాల ప్రతినిధులతో మాట్లాడి ఢిల్లీలో పెద్దఎత్తున సదస్సు నిర్వహిస్తామని కుమారస్వామి వెల్లడించారు. ఈసమావేశంలో బిసి ఫెడరేషన్‌కులాల అధ్యక్షులు బెల్లారపు దుర్గారావు, బిసి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి కీర్తి యుగంధర్‌ల తోపాటు 45బిసి కులసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


## మిస్టరీగా యువకుడి అదృశ్యం

### తీవ్రంగా శ్రమిస్తున్న పోలీసులు
### రెండు రోజులుగా దొరకని ఆచూకీ



చందంపేటలో చెరువు కట్టపై ఆగిన జాగిలం

**చిన్నశంకరంపేట,నవంబర్ 30, ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం అదృశ్యమైన యువకుని ఆచూకీ తెలుసుకోవాలని కుటుంబసభ్యులు రాస్తారోకో చేసిన సంఘటన మండల పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. కొర్విపల్లి తండాకు చెందిన బన్సిలాల్, బిజిలిల దంపతుల కుమారుడు సురేష్(20), రెండు రోజుల క్రితం అదృశ్యమయ్యాడు. సోమవారం అర్ధరాత్రి ఇంటి నుండి వెళ్లిన సురేష్ ద్విచక్ర వాహనం, బట్టలు, చెప్పులు చందంపేట గ్రామంలో దొరకడంతో తీవ్ర కలకలం రేగింది. వస్తువులు ఉండి యువకుడు లేకపోవడంతో ఆ గ్రామానికి చెందిన వారే తమ కుమారుడిని హత్య చేసి ఉంటారని ఆరోపిస్తూ మెదక్-చెగుంట ప్రధాన రహదారిపై రెండవ రోజు రాస్తారోకో చేపట్టారు. పోలీసులు వచ్చి వారికి నచ్చచెప్పి రాస్తారోకో విరమింపచేశారు. తూప్రాన్ డీఎస్పి పర్యవేక్షణలో రామాయంపేట సిఐ చంద్రశేఖర్‌రెడ్డి స్థానిక పోలీసులతో జాగిలాలను తెప్పించి చూడగా జాగిలం చందంపేట గ్రామ చెరువు కట్టపై వెళ్లి ఆగింది. సురేష్ చెరువులో పడిపోయాడనే అనుమానంతో గజ ఈతగాళ్లతో చెరువులో గాలించినా అతని ఆచూకీ లభించలేదు. యువకుని ఆచూకీ పోలీసులు సవాలుగా మారింది. పోలీసులు ఐదు టీంలుగా విడిపోయి గ్రామం చుట్టూ పరిసర ప్రాంతాలను జల్లెడపట్టారు. యువకుని మిత్రులు, బందువులు, గ్రామస్తులను విచారిస్తున్నట్లు రామాయంపేట సిఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అసలు చందంపేట గ్రామానికి ఎందుకు వెళ్లాడు, ఎవరిని కలిశాడు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. పోలీస్ స్టేషన్ వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చెగుంట, నార్సింగి, రామాయంపేట, మనోహరబాద్, వెల్దుర్తి, తూప్రాన్ మండలాల ఎస్ఐలు సుభాష్‌గౌడ్, ప్రకాష్‌గౌడ్, రాజు, రాజేష్, రామచంద్రనాయక్, శ్రీనివాస్‌రెడ్డి, సురేష్, మధు సుధన్ గౌడ్‌లు బందోబస్తు చేపట్టారు. మంగళవారం అర్ధరాత్రి నుండి చందంపేట ఎస్ఐ సుభాష్‌గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ పికెట్ నిర్వహించారు. యువకుని ఆచూకీ తెలిసిన వారు 9490617018, 9490617053 నెంబర్‌లకు సమాచారం అందించాలని రామాయంపేట సిఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు.



వైస్ ఛైర్మన్ పునియకు ఫిర్యాదు చేస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్

## మల్లారెడ్డి విద్యాసంస్థలపై విచారణ చేయాలి

### ఎఐసిటిఇ వైస్ ఛైర్మన్‌కు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఫిర్యాదు

**హైదరాబాద్, నవంబరు 30,ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన మల్లారెడ్డి విద్యాసంస్థలపై విచారణ చేసి గుర్తింపు రద్దు చేయాలని, అలాగే విద్యార్థులను నుంచి అక్రమంగా వసూలు చేసినట్లు తేలితే డొనేషన్లను తిరిగి ఇప్పించాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం న్యూఢిల్లీలోని అఖిలభారత సాంకేతిక విద్యా మండలి(ఏఐసిటిఈ) వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ ఎంపి.పునియ, మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ రాజీవ్ కుమార్‌లను కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి పదవిని, అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ అధికారులను, తెలంగాణ ఉన్నత విద్యామండలి అధికారులపై ఒత్తిడి తెచ్చి ప్రతి సంవత్సరం కన్వీనర్‌కోటా సీట్లను బ్లాక్ చేసి మెరిట్‌ను, బిసి,ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లను తుంగలో తొక్కి సీట్లు అమ్ముకుంటున్నారని ..అలాగే మేనేజ్‌మెంట్ సీట్లను సైతం వేలంవేసినట్లు వేసి కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. అలాగే అక్కడ నాణ్యమైన విద్యను అందించకపోవడంతో చాలామంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించలేకపోతున్నా రని విమర్శించారు. కావున పేద వర్గాల విద్యార్థులకు న్యాయం జరగడం కోసం ఏఐసిటిఈ అధికారుల బృందం ఆయా కాలేజీలపై న్యాయ విచారణ జరిపి తప్పుతేలితే గుర్తింపు రద్దు చేయాలని విజ్ఞప్తి చేయగా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు పేర్కొన్నారు.

# రుణమాఫీ, పంటనష్టం ఏమయ్యాయి?

## భైంసా యాత్రలో బిజెపి చీఫ్ సంజయ్

**నిర్మల్/భైంసా, ప్రభాతవార్త :** ఇచ్చిన మాట తప్పడంలో సీఎం కేసీఆర్‌ను మించిన వారు లేరని, అసెంబ్లీ సాక్షిగా జాగ ఉన్నోళ్లందరికీ ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇస్తానన్న ఆయన ఇచ్చిన మాట తప్పినందుకు చెంప లేసుకోవాలని బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఆ అసెంబ్లీలోనే చెంపలేసుకోవాలన్నారు. బుధ వారం పాదయాత్రలో భాగంగా మహాగాంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. 80 వేల ఉద్యోగాల సంగతేమైందని, ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగమైనా భర్తీ చేశావా అని ప్రశ్నించారు. ఏడాదిన్నరలో ప్రధాని నరేంద్రమోడీ 10 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశారని, రెండు నెలల్లో 1.45 లక్షల ఉద్యోగాలు కల్పించారని వివరించారు. తెలంగాణలో ఇండ్ల నిర్మాణం కోసం రూ.4 వేల కోట్లకుపైగా నిధులిస్తే.. ఆ సొమ్మును దారి మళ్లించిన ఘనుడు కేసీఆర్ అని అన్నారు. రుణమాఫీ, డబుల్‌బెడ్‌రూమ్, నిరుద్యోగ భృతి, దళితబంధు, గిరిజనులకు మూడెకరాల భూమితోపాటు ఎన్నో హామీలిచ్చి విస్మరించారన్నారు. తెలంగాణనే బీజేపీ అడ్డా అని అన్నారు. ఒక జీపీ సమస్యలు పరిష్కరిస్తాడా..? అని ప్రశ్నించారు. చెల్లని రూపాయికి గీతలు ఎక్కువ.. కేసీఆర్ నోటికి మాటలు ఎక్కువ అని ఎద్దేవ చేశారు. అయితే కేసీఆర్ పీఠం కోసం లొల్లి స్టార్ట్ అయ్యిందన్నారు. ముధోల్ సెగ్మెంట్‌లో రోడ్లు లేవు... తాగునీటి ఊసే లేదన్నారు. మిషన్ భగీరథ పథకం కింద మహగాం గ్రామానికి నీళ్లు రావడం లేదని, కేసీఆర్‌కు కనబడడం లేదా..? కేసీఆర్ నోరు తెరిస్తే అన్నీ అబద్ధాలే చెప్తాడు..కేసీఆర్‌ది నోరా.. తాటిమట్టా..? అని అన్నారు. ప్రధాని ఆవాస్ యోజన కింద తెలంగాణకు 2.40 లక్షల ఇండ్లు మంజూరు చేశామన్నారు. ఎరువులపై రైతులకు దాదాపు రూ.36 వేల సబ్సీడీ ఇస్తున్నది కేంద్ర ప్రభుత్వమే అన్నారు. పంటలకు కనీస మద్దతు ధర కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వడ్ల కుప్పలపై రైతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి చూస్తున్నామని, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, సిరిసిల్లాలో ఓ విద్యార్థిని మూల్యాంకనంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితిని చూస్తున్నామని, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. తెలంగాణ తల్లిని బంధ విముక్తిరాలని చేద్దామని.. ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి తమ బాధలు చెప్పుకుంటున్నారని తెలిపారు. మహాగాం ప్రజలకు బీజేపీ 24గంటలు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్న పెద్దల రాజ్యం పోయి.. పేదల రాజ్యం రావాలని బీజేపీ స్టేట్ చీఫ్ బండి సంజయ్ పేర్కొన్నారు. బుధవారం ప్రజా సంగ్రామ యాత్రలో భాగంగా మూడోరోజు ఆయన గుండేగాం, మహగాం, కుభీర్ మండలం చాతా వరకు 11.8 కిలోమీటర్ల పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా గుండేగాం ముంపు బాధితులతో ఆయన ముఖాముఃగా మాట్లాడారు. సీఎం కేసీఆర్ కుటుంబ పాలన కొనసాగిస్తున్నాడని, ఈ కుటుంబ పాలన అంతం కావాలన్నారు. ప్రధాని మోడీ పేదోడని, తెలంగాణలో కూడా పేదోళ్ల రాజ్యం వస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. వచ్చేది బీజేపీ ప్రభుత్వమే గనుక పేద ప్రజలకు అండగా ఉండి ఆదుకుంటామన్నారు. రాష్ట్రంలో ఏ గ్రామానికి వెళ్లినా కష్టాలు కన్నీళ్లే కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. తెలంగాణను కేసీఆర్ సర్వనాశనం చేశాడని, ఇక్కడి సొమ్మును పంజాబ్‌కు, పేదోళ్ల జాగాలలో పోలీసు స్టేషన్, ఫైర్‌స్టేషన్ లాంటివి కడుతారని, కమీషన్ల కోసం గద్దల్లా వాలిపోతారని, దమ్ముంటే సీఎం కేసీఆర్ గుండేగాం గ్రామానికి రావాలని తాను డిమాండ్ చేస్తున్నామన్నారు. కేసీఆర్ గుండేగాం గ్రామానికి రానట్లయితే మనమే ఆయన దగ్గరికి వెళ్లి సంగతి చూద్దామన్నారు. మాకు జైళ్లు, పోలీసు దెబ్బలు కొత్తేమి కాదని, టీఆర్ఎస్ ఏక్ నిరంజన్ పార్టీ అని దుయ్యబట్టారు. కేసీఆర్ ఎంత సేపు ఎవరినీ ఎలా ముంచాలో.. అనే ఆలోచిస్తాడే తప్పా పేదల బాధలు వినని మంత్రి, ఎమ్మెల్యేలు మనకు అవసరమా..? అంటూ ప్రశ్నించారు. మరో ఆరు నెలల తర్వాత అధికారంలోకి వచ్చేది బీజేపీనని స్పష్టం చేశారు. ఇందులో ఎంపీ సోయం బాపురావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి గంగప్ప, మాజీ ఎమ్మెల్యే బోడిగ శోభా, జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్‌రావు పటేల్, సుహాసినిరెడ్డి, సీనియర్ లీడర్లు రామారావు పటేల్, నారాయణరెడ్డి, గోపాల్ సార్డా, ఓం ప్రకాష్ లడ్డా, బి.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



పేదోళ్ల సమస్యలను బండిసంజయ్‌కు వివరిస్తున్న దృశ్యం

## బిజెపికి రాజకీయం తప్ప, సమస్యలపై పోరాటమే లేదు: ఎమ్మెల్యే జగ్గారెడ్డి

**హైదరాబాద్, నవంబరు 30 ప్రభాతవార్త:** బిజెపి పార్టీకి రాజకీయం తప్పా, సమస్యలపై పోరాటం చేయడం లేదని ఎమ్మెల్యే జగ్గారెడ్డి మండిపడ్డారు. బుధవారం అసెంబ్లీ మీడియా హాల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ బిజెపిది రెచ్చగొట్టుడు రాజకీయ అజెండా అన్నారు. రైతలతో టిఆర్ఎస్ ఆడుకుంటున్నారు. టిఆర్ఎస్, బిజెపిలకు రైతు సమస్యలు క్రీడగా మారిపోయిందన్నారు. ప్రజా సమస్యల కంటే రాజకీయ పోరాటం ఎక్కువైందన్నారు. ఎవరైనా స్వేచ్ఛగా పోరాటం చేసే హక్కు ఉందన్నారు. షర్మిల పాదయాత్రను అడ్డుకోవడం సరికాదని, ఆమెపై దాడిని అరెస్టు ఖండిస్తున్నానన్నారు. బిజెపి, టిఆర్ఎస్, షర్మిల వ్యవహారం అంతా రాజకీయ డ్రామ అన్నారు. షర్మిల రాజకీయ వెనుక ఉన్నది ఎవరు? టిఆర్ఎస్‌కి ఉపయోగపడేలా చేస్తుందా అంటూ ప్రశ్నించారు. బిజెపికి ఉపయోగపడేలా ఉందా అనేది చర్చ అన్నారు. తెలంగాణల్లో కన్ఫ్యూజ్ రాజకీయం నడుస్తుందా అన్నారు. ఇవన్ని అండ్ స్టాండింగ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. పాదయాత్రలు ఫ్యాషన్ అయిందన్నారు. వ్యక్తిగా ఇమేజ్ పెంచుకునే పనిలోనే ఉన్నారు. సమస్యలపై చేయడం లేదు. బండి సంజయ్ సమస్యల గురించి మాట్లాడుతున్నాడా? అందరూ కలిసి కాంగ్రెస్ ఓటు బ్యాంకు చీల్చాలని కుట్ర అన్నారు. టిఆర్ఎస్ వ్యతిరేక కొంత బిజెపి, షర్మిల పార్టీలు చీల్చాలని చూస్తున్నాయి. ఇది టిఆర్ఎస్‌కి అనుకూలించే రాజకీయ చేస్తున్నాయి.

## అవకతవకలకు పాల్పడితే గ్రాట్యుటీ, పెన్షన్ నిలిపివేత

### కేంద్ర ఉద్యోగులకు నూతన నిబంధనలు

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు విధి నిర్వహణలో ఏదైనా అవకతవకలు, అక్రమాలకు పాల్పడితే గ్రాట్యుటీ, పెన్షన్ నిలిపివేయనున్నారు. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్‌లో నూతన నిబంధనల గూర్చి వెల్లడించింది. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (పెన్షన్) రూల్స్ 2021 ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో సీసీఎస్ (పెన్షన్) రూల్స్ 2021లోని రూల్ నెంబరు 8ని మార్చి అదనంగా కొత్త నిబంధనలు పొందుపరచింది. దీని ప్రకారం కేంద్ర ఉద్యోగి ఏదైనా తీవ్రమైన నేరం లేదా నిర్లక్ష్యానికి పాల్పడితే పదవీ విరమణ తర్వాత వారి గ్రాట్యుటీ, పెన్షన్‌ను నిలిపివేయనున్నారు.మారిననిబంధనలకు సంబంధించిన సమాచారాన్ని ఉద్యోగులకు తెలియచేయాలని సంబంధిత హెడాఫ్ డిపార్ట్‌మెంట్‌లను ఆదేశించింది.

# వేసవి విద్యుత్‌పట్ల అప్రమత్తం

### ఏప్రిల్‌లో 235 గిగావాట్ల డిమాండ్
### గరిష్ట వినియోగం 9 శాతం పెరిగే అవకాశం
### రాష్ట్రాలను అప్రమత్తం చేసిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** వచ్చే వేసవి కాలంలో విద్యుత్ ఉత్పత్తి, డిమాండ్ పట్ల రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఇఎ) హెచ్చరించింది. జాగ్రత్తగా ఉండకపోయినట్లయితే విద్యుత్ సంక్షోభం తలెత్తే ప్రమాదం ఉందని తెలిపింది. ఈ మేరకు ఎలక్ట్రిసిటీ అథారిటీ తాజాగా రాష్ట్రాలకు ముందస్తు జాగ్రత్తలు సూచించింది. సిఇఎ రూపొందించిన నివేదిక ప్రకారం 2023 ఏప్రిల్ నెలలో విద్యుత్‌కు డిమాండ్ ఎక్కువగా ఉంటుందని వెల్లడించింది. గత ఏప్రిల్ నెల కన్నా 9 శాతం అధికంగా డిమాండ్ నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ నేపధ్యంలో వచ్చే ఏప్రిల్ నెలలో దేశ వ్యాప్తంగా 230 గిగావాట్ల నుండి 239 గిగావాట్ల వరకూ విద్యుత్ డిమాండ్ పెరగవచ్చని అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్‌లో 215 గిగావాట్లు విద్యుత్ వినియోగం జరిగిందని నివేదికలో పేర్కొంది. దేశ వ్యాప్తంగా ప్రస్తుతం 210 గిగావాట్ల థర్మల్ పవర్ ఉత్పత్తి సామర్థ్యం ఉంది. ఇందుకు అనుగుణంగా బొగ్గు నిల్వలను అందుబాటులో ఉంచుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. కరోనా నిబంధనలు సడలించిన తర్వాత ఈ సంవత్సరం వేసవిలో విద్యుత్ రంగం నుండి బొగ్గు డిమాండ్ భారీగా ఏర్పడింది. దేశం పునరుత్పాదక వనరులకు కట్టుబడి ఉన్నప్పటికీ ఇంధన భద్రత ప్రధాన ఆందోళనగా భావిస్తోంది.

ఇదే సమయంలో దేశంలోని థర్మల్ పవర్ ప్లాంట్లలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతోందని లెక్కకట్టింది. బొగ్గు తదితర సమస్యల నేపథ్యంలో పునరుత్పాదక వనరులపై దృష్టిసారిస్తూ థర్మల్ పవర్ ప్రాజెక్టుల కెపాసిటీని దశల వారీగా తగ్గించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు నివేదికలో తెలియచేసింది. మొత్తం బొగ్గు ఆధారిత విద్యుత్ సామర్థ్యం పెరిగినప్పటికీ మొత్తం ఉత్పత్తిలో దాని వాటా ఇప్పుడు 75 శాతం నుండి 50 శాతం తగ్గుతుండడం పునరుత్పాదక వనరులతో సాధ్యమైందని భావిస్తోంది. స్థాపిత సామర్థ్యం పరంగా ఇది 30 నుండి 35 శాతానికి తగ్గిపోతుందని నివేదికలోని అంచనాలు తెలియచేస్తున్నాయి. మరోపక్క లాజిస్టిక్స్, ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో బొగ్గు గని పిట్‌హెడ్‌ల వద్ద మొత్తం 30 గిగావాట్లా సామర్థ్యం కలిగిన ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కలిపి 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన మరియు, 536 గిగావాట్ల ప్రసార సామర్థ్యం కోసం ఒక ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించింది. మరోపక్క వచ్చే వేసవి కాలంలో విద్యుత్ సంక్షోభం తలెత్త కుండా పీక్ డిమాండ్‌ను అధికమించేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం మిగులు విద్యుత్ వినియోగాన్ని సులభతరం చేసేందుకు పశ్చిమ (డబ్ల్యుఎల్), తూర్పు (ఇఆర్) ప్రాంతాల్లో పోర్టల్ పనిచేస్తోంది. దీన్ని రానున్న వేసవి కాలానికి దేశ వ్యాప్తంగా విస్తరించేందుకు జాతీయ స్థాయి వినియోగ యంత్రాంగంతో పాటు, పోర్టల్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించింది. తద్వారా ఏదైనా రాష్ట్రానికి సంబంధించిన విద్యుత్ పంపిణీ సంస్థలు వేసవిలో ఎదురయ్యే విద్యుత్ సంక్షోభాన్ని అధికమించేందుకు సెంట్రల్ సెక్టార్ జనరేటింగ్ స్టేషన్ల (సిజిఎస్) నుండి మిగులు విద్యుత్‌ను ఉపయోగించుకునే అవకాశం కలుగుతుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు. వేసవిలో వివిధ రాష్ట్రాల్లో ఎదురయ్యే విద్యుత్ సంక్షోభం నుండి వాటిని గట్టెక్కించేందుకు ప్రత్యేక చర్యలను చేపడుతోంది. పలు రాష్ట్రాల్లో మిగులు ఉత్పత్తి సామర్థ్యాన్ని లోటు రాష్ట్రాలకు అందించేలా చేసేందుకు ఒక ప్రత్యేకమైన యంత్రాగాన్ని రూపొందించడంపై ఇప్పటికే నేషనల్ పవర్ కమిటీ చర్చించింది.

## తెలంగాణలో తమిళనాడు గిరిజన అధికారుల పర్యటన

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో తమిళనాడు గిరిజన అధికారుల బృందం పర్యటించింది. ఈ నెల 28 నుండి మూడు రోజుల పాటు సాగిన ఈ పర్యటన బుధవారంతో ముగిసింది. తమిళనాడు గిరిజన సంక్షేమ శాఖ డైరక్టర్ అన్నాదురై నేతృత్వంలోని 10 మంది కలిగిన బృందం తెలంగాణలో చేపడుతున్న గిరిజన విద్య, ఆర్థిక పరిపుష్టి, అటవీ, కళా ఉత్పత్తులు తదితర వాటిని సందర్శించింది. భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని గురుకుల, ఆశ్రమ, ఏకలవ్య పాఠశాలు, చిన్న తరహా పరిశ్రమలు, మౌలిక సదుపాయాల కల్పన తదితరవాటిని సందర్శించి, వాటి పనితీరును పరిశీలించింది. అలాగే రాష్ట్రంలో గిరిజనులకు అమలు చేస్తున్న పథకాలు, గిరిజన ప్రాంతాల్లో సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్, అటవీ ఉత్పత్తుల వల్ల లబ్ది తదితర వాటిని గూర్చి రాష్ట్ర గిరిజన శాఖ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చోంగ్తు తమిళనాడు బృందానికి వివరించారు. వీటితోపాటు గిరిజన మ్యూజియం, ఆదవాసీ భవనాలు, ఎస్టీ స్టడీ సర్కిల్‌ను సందర్శించింది.

## కంటి వెలుగు కోసం 1491 ఆప్తాల్మిక్‌ల భర్తీ

### రూ.30వేల వేతనంతో పారామెడికల్ ఉద్యోగాలు
### జిల్లాల వారీగా నియామకాలు, నేడు నోటిఫికేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్30:** తెలంగాణ వ్యాప్తంగా త్వరలో ప్రారంభం కానున్న కంటి వెలుగు రెండో విడత అమలు కోసం పారామెడికల్ సిబ్బంది నియామక ప్రక్రియకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పారామెడికల్ ఆప్తమాలిక్ ఆఫీసర్ల నియామకానికి వైద్య,ఆరోగ్యశాఖ మార్గదర్శకాలు విడుదల చేసింది. జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో కమిటీ ద్వారా నియామకాలు చేపడతారు. అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇంటర్వ్యూల ద్వారా నియామకాలు చేపట్టనున్నారు. ఇందుకోసం డిసెంబర్ 1న జిల్లా కలెక్టర్లు నోటిఫికేషన్ జారీ చేస్తారు. 5న ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. 7వ తేదీన మెరిట్ జాబితా ముసాయిదా జాబితా విడుదల చేస్తారు. మరుసటి రోజు వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారు.వాటిని పరిష్కరించి 10వ తేదీన తుది జాబితా విడుదల చేస్తారు.పారామెడికల్ ఆప్తమాలిక్ ఆఫీసర్లకు నెలకు రూ.30 వేల వేతనం ఇస్తారు.కంటి వెలుగుకోసం రాష్ట్రవ్యాప్తంగా 1491 వైద్య బృందాలు ఏర్పాటు చేయనున్నారు. జనవరి 18నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు రెండో విడత ప్రారంభానికి ప్రభుత్వంఏర్పాట్లు చేస్తోంది. పారామెడికల్ ఆప్తమాలిక్ ఆఫీసర్ ఉద్యోగానికి ఆ కోర్సులో రెండేళ్ల డిప్లమా చదవడంతో పాటు తెలంగాణపారామెడికల్ బోర్డులో పేరునునమోదుచేసుకుని ఉండాల్సి ఉంది.

## నేడు మునుగోడుకు కెటిఆర్,మంత్రుల బృందం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్30:** టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గురువారం మునుగోడు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. మునుగోడు పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్లో జరిగే సమావేశంలో ఉప ఎన్నికలో ఇచ్చిన హామీల అమలుపై మంత్రి కెటిఆర్ సమీక్షించనున్నారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి,మంత్రులు జగదీశ్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు,సత్యవతి రాథోడ్‌తో పాటు పలువురు నాయకులు హాజరు కానున్నారు. ఈ సమావేశం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరగనుంది. మునుగోడుకు ఇటీవల జరిగిన ఉప ఎన్నికలో టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపొందిన విషయం తెలిసిందే.

## సిఎం కెసిఆర్ నాయకత్వంలో పండగైన వ్యవసాయం: సమాచార శాఖ వెల్లడి

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో తెలంగాణలో వ్యవసాయం దండుగ కాకుండా పండుగ అయిందని సమాచార శాఖ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం కమిషనర్ ఒక ప్రకటనలో రైతుల సంక్షేమం కోసం కనీస మద్దతు ధరలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారన్నారు. ఇందుకు గ్రామాల్లోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని చెప్పారు. అంతేకాకుండా రైతులకు టోకెన్లు ఇచ్చి కొనుగోలు చేసిన ధాన్యం సొమ్మును నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని తెలిపారు. సర్వే నంబర్ల వారీగా పంటల వివరాలు నమోదు చేసుకుని ధాన్యాన్ని సేకరిస్తూ వాటిని పేదలకు రేషన్ బియ్యం కింద పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా ఆర్థిక భారం ఎంతైనా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణలో పూర్తి స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. 2014 నుండి ఇప్పటి వరకూ 1,07,777 కోట్ల రూపాయలతో 6.6 కోట్ల టన్నుల ధన్యాన్ని, గత ఏడాది వానాకాలం, యాసంగిలో 1.20 కోట్ల టన్నులను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. ఈ వానాకలంలో 65 లక్షల ఎకరాల్లో వరి వేయగా, 1.51 కోట్ల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా అని, ఇందులో కోటి టన్నులను కొనుగోలు చేస్తామన్నారు. ఇప్పటి వరకూ 6,787 కేంద్రాల ద్వారా 6,892 కోట్ల రూపాయల విలువైన 33.47 లక్షల టన్నులను కొనుగోలు చేసినట్లు చెప్పారు. 2014-15లో 24.30 లక్షల టన్నులు కొనుగోలు చేయగా, 2921-22లో 1.20 కోట్ల టన్నులను సేకరించినట్లు తెలిపారు. 28,636 పాఠశాలల్లో 25.10 లక్షల విద్యార్థులు, 4237 సంక్షేమ హాస్టళ్లలోని 9.65 లక్షల మందికి మధ్యాహ్న భోజనం కింద సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే 35,700 అంగన్వాడీ కేంద్రాల్లో 10.82 లక్ష మందికి ఫోర్టిఫైడ్ రైస్‌ను సరఫరా చేస్తున్నట్లు చెప్పారు.



## వైఎస్ షర్మిల 'కమలం' వదిలిన బాణం: ఎమ్మెల్సీ కవిత

### పదవులే కానీ పనితనం లేని ఎమ్మెల్సీ కవిత: వైఎస్ షర్మిల
### షర్మిల,కవితల మధ్య ట్వీట్ల యుద్ధం,నేడు గవర్నర్‌తో షర్మిల భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్30:** టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, వైఎస్సార్ కాంగ్రెస్ తెలంగాణ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మధ్య బుధవారంనాడు ట్వీట్ల యుద్ధం జరిగింది. ట్విటర్లో ఒకరిపై ఒకరు సర్పస్పరం రాజకీయ విమర్శలు చేసుకున్నారు. 'పాదయాత్రలు చేసింది లేదు. ప్రజల సమస్యలు చూసింది లేదు. ఇచ్చిన హామీల అమలూ లేదు. పదవులే కానీ పనితనం లేని గులాబీ తోటలో కవిత'లకు కొదవ లేదు' అని షర్మిల ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌పై ఎమ్మెల్సీ కవిత ఘాటుగా స్పందించారు. షర్మిల కమలం' వదిలిన బాణం అంటూ కౌంటర్ ట్వీట్ చేశారు. 'అమ్మా.... కమల బాణం... ఇది మా తెలంగాణం. పాలేవో.. నీళ్లేవో తెలిసిన చైతన్య ప్రజాగణం. మీకు నిన్నటి దాకా పులివెందులలో ఓటు, నేడు తెలంగాణ రూటు. కమలం కోవర్టు, ఆరెంజ్ ప్యారెట్టు. మీలాగా పొలిటికల్ టూరిస్టును కాను నేను. రాజ్యం వచ్చాకే రాలేదు. ఉద్యమంలో నుంచి పుట్టిన మట్టి 'కవిత'ను నేను' అని ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి గురువారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌ను కలవనున్నారు. ఉదయం 11-30 గంటలకు రాజ్‌భవన్‌కు వెళ్లి సమావేశం కానున్నారు. పాదయాత్రలో తమ బస్సుపై దాడి ఘటన,హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన తీరును గవర్నర్‌కు షర్మిల వివరించనున్నారు. తనను అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని, ఈ సమయంలో పోలీసులు వ్యవహరించిన తీరుపై ఆమె గవర్నర్‌కు ఫిర్యాదు చేయనున్నారు. కాగా, వైఎస్సార్టీపి చీఫ్ షర్మిల అరెస్ట్‌పై సౌందరరాజన్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఓ ట్వీట్ చేశారు. ఆమె కారులో ఉండగానే... లాక్కుంటూ వెళ్లిన దృశ్యాలు కలవపెట్టాయని గవర్నర్ ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కాగా,వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తున్న వైఎస్సార్టీపి అధినేత్రి షర్మిల కాన్వాయ్‌పై టిఆర్ఎస్ శ్రేణులు సోమవారం దాడి చేశారు. ఈ దాడిని నిరసిస్తూ మంగళవారం ప్రగతి భవన్ ముట్టడికి వెళ్తున్న షర్మిలను పోలీసులు అడ్డుకున్నారు. పంజాగుట్టలో ఆమె కారును అడ్డుకున్నారు. డోర్‌లాక్ చేసుకుని షర్మిల కారు లోపలే ఉన్నారు. దీంతో కొద్దిసేపటి తర్వాత కారును క్రేన్‌తోనే లిఫ్ట్ చేసి ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కారులో నలుగురు వ్యక్తులు ఉండగానే లాక్కెళ్లారు. ఆ తర్వాత పీఎస్ వద్ద బలవంతంగా కారు డోర్లు తెరిచి షర్మిలను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తర్వాత పోలీసులు వైద్య పరీక్షల అనంతరం రిమాండ్ కోసం నాంపల్లి కోర్టుకు తీసుకెళ్లగా, ఆమెకు స్వంత పూచికత్తుపై బెయిల్ లభించింది.

## విద్యుత్ చార్జీల పెంచొద్దు

### రూ.10,535 కోట్ల రెవెన్యూ లోటు
### రూ.54,060 కోట్ల అంచనా ఆదాయం
### 2023-24 సంవత్సరానికి ఈఆర్సీకి డిస్కంల ప్రతిపాదన

**హైదరాబాద్, నవంబరు 30, ప్రభాతవార్త:** వచ్చే 2023-24 ఆర్థిక సంవత్సరంలో విద్యుత్ చార్జీలను పెంచే ప్రతిపాదనలు వేటినీ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలైన టిఎస్ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ (డిస్కంలు) చేయలేదు. ప్రస్తుతం వసూలు చేస్తున్న చార్జీలనే వచ్చే ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగించాలని స్పష్టం చేశాయి. ఈ మేరకు తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్‌కు 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక ఆదాయ, వ్యయ, నిర్వహణ, అవసరాల నివేదిక (ఏఆర్ఆర్), విద్యుత్ చార్జీల టారిఫ్ ప్రతిపాదనలను డిస్కంలు సమర్పించాయి. వచ్చే 2023-24 సంవత్సరంలో డిస్కంలకు 54,060 కోట్ల రూపాయల మేర ఆదాయం అవసరమవుతుందని అంచనా వేశాయి. ఇందులో ఎస్పీడీసీఎల్‌కు 36,963 కోట్ల రూపాయలు, ఎన్పీడీసీఎల్‌కు 17,095 కోట్ల రూపాయలు రెవెన్యూ అవసరం ఉంటుందని లెక్కకట్టాయి. ఇక ఖర్చు విషయానికి వస్తే ఈ రెండు డిస్కంలకు 43,525 కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అంచనా వేశాయి. మొత్తంగా రెండు పంపిణీ సంస్థలు 10,535 కోట్ల రెవెన్యూ లోటులో ఉంటాయని ఈ నివేదికలో వెల్లడించాయి. అలాగే విద్యుత్ 83113 మిలియన్ యూనిట్లు అవసరం కాగా 73618 మిలియన్ యూనిట్లు అం దుబాటులో ఉన్నట్లు పేర్కొంది. సబ్సిడీ విషయానికి వస్తే రాష్ట్ర ప్రభుత్వం నుండి 10,535 కోట్ల రూపాయల మేర వస్తాయని అంచనా వేశాయి. ఇక నుండి 500 యూనిట్లు వరకూ విద్యుత్ ఉపయోగించే వినియోగదారులకు ప్రీపెయిడ్‌మీటర్లను పెట్టుకోవాలని డిస్కంలు సూచించాయి.

**పెంచాలా, తగ్గించాలా ఆలోచిస్తాం: ఈఆర్సి చైర్మన్ శ్రీరంగారావు**

డిస్కంలు సమర్పించిన ప్రతిపాదనలను గూర్చి కమిషన్ చైర్మన్ తన్నీరు శ్రీరంగారావు బుధవారం సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమల్లో ఉన్న విద్యుత్ చార్జీలను 2023-24 సంవత్సరంలోనూ యదాతథంగా అమలు చేయాలని డిస్కంలు ప్రతిపాదించాయన్నారు. అయితే వాటి ఆర్థిక పరిస్థితులను పరిశీలించిన తర్వాత అవసరమైతే చార్జీలు పెంచాలా లేక తగ్గించాలా అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. డిస్కంల ప్రతిపాదనలపై అభ్యంతరాలను స్వీకరించడంతో పాటు, ప్రజాభిప్రాయ సేకరణ కోసం త్వరలో బహిరంగ విచారణ నిమిత్తం తేదీలను ప్రకటిస్తామన్నారు.

అన్ని వర్గాల వాదనలు విన్న తర్వాత 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటైల్ టారిఫ్ ఆర్డరును జారీ చేస్తామని, ఇది వచ్చేఏప్రిల్ 1 నుండి అమల్లోకి వస్తాయని వివరించారు.

## విజయ్ దేవరకొండను 11 గంటల పాటు విచారించిన ఈడీ

### పాపులారిటీతోనూ సమస్యలొస్తాయి: విజయ్ దేవరకొండ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్30:** సినీ నటుడు విజయ దేవరకొండను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాదాపు 11 గంటల పాటు విచారించింది. లైగర్ సినిమాతో సంబంధం ఉన్న వ్యక్తులు మనీలాండరింగ్ చేశారనే ఆరోపణలపై ఈడీ విచారణ జరుపుతోంది. దుబాయికి డబ్బులు పంపించి, అక్కడి నుంచి తిరిగి సినిమాలో పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ వ్యవహారంలో ఓ రాజకీయ నేత ప్రమేయం కూడా ఉన్నట్లు ఈడీ అనుమానిస్తోంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినట్లు ఈడీ పేర్కొంది. ఇప్పటికే పూరి జగన్నాథ్, చార్మిని ఈడీ అధికారులు ప్రశ్నించారు. బుధవారం విజయ్ దేవరకొండను ప్రశ్నించినట్లు ఈడీ అధికారులు తెలిపారు. పిఎంఎల్‌ఏ సెక్షన్ 50 కింద విజయ్ దేవరకొండ వాంగ్మూలం రికార్డ్ చేశామని ఈడీ అధికారులు పేర్కొన్నారు. విజయ్ దేవరకొండ బ్యాంక్ ఖాతాలను తనిఖీ చేసినట్లు ఈడీ స్పష్టం చేసింది. ఈడీ విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మనకొచ్చే పాపులారిటీ వల్ల కూడా కొన్ని సమస్యలొస్తాయని, వాటిల్లో ఇదొకటని పేర్కొన్నారు. జీవితంలో ఇదొకఅనుభవం,ఈడీ అధికారులకు పూర్తిగా సహకరించానని, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చానని, నన్ను మళ్లీ రమ్మని చెప్పలేదన్నారు.

## వైఎస్ కుటుంబం తెలంగాణకు వ్యతిరేకం: బాల్క సుమన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్30:** వైఎస్ కుటుంబం తెలంగాణకు బద్ధ వ్యతిరేకమని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆరోపించారు. వెస్సార్ కాంగ్రెస్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల చాలాసార్లు తెలంగాణను వ్యతిరేకించారని,తెలంగాణపై షర్మిల విషం కక్కుతోందని మండిపడ్డారు. బుధవారం టిఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్‌రావు, ఎమ్మెల్యే నోముల భగత్‌లతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. టిఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలపై నోరు జారితే బాగుండదని హెచ్చరించారు. షర్మిల ఎవరు? ఎప్పుడైనా సర్పంచ్,ఎంపీటీసీ, ఎమ్మెల్యేగా గెలిచారా? ప్రశ్నించారు. తెలంగాణ గురించి ఆమెకు ఏం తెలుసునని దుయ్యబట్టారు. గత ఎనిమిది సంవత్సరాల నుంచి తెలంగాణ అభివృద్ధి కోసం కష్టపడుతున్నామని తెలిపారు.తాము తలుచుకుంటే షర్మిలను నల్లిని నలిపినట్లు నలుపుతామని ఆయన హెచ్చరించారు. షర్మిల పిచ్చి పిచ్చిగా మాట్లాడితే టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఊరుకోరన్నారు. తెలంగాణ నుంచి కృష్ణా,గోదావరి నీళు మళ్లించిన దొంగలు వైఎస్సార్ ఫ్యామిలీ అని మండిపడ్డారు.

## ఫాం హౌస్ కుట్ర కేసు..హైకోర్టులో తుషార్‌కు ఊరట

### అరెస్టు చేయరాదని సిట్‌కు ఆదేశం.. డిసెంబర్ ఆరుకు విచారణ వాయిదా

**హైదరాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసులో నిందితుడుగా వున్న కేరళకు చెందిన బిడిజెఎస్ అధ్యక్షుడు తుషార్ వెల్లపల్లికి హైకోర్టులో భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఇంతకు ముందు మరో నిందితుడు బిజెపి జాతీయ నాయకుడు బిఎల్ సంతోష్‌కు కూడా ఊరట లభించడం తెలిసిందే. తాజాగా తుషార్ కూడా హైకోర్టును ఆశ్రయించి ఊరట పొందడంతో పాటు ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు అరెస్టు చేయరాదని హైకో ర్టు నుంచి ఆదేశాలు పొ ందారు. తుషార్ పిటిషన్‌పై విచారించిన హైకోర్టు ఈ మేరకు ఆదేశాలు ఇవ్వడంతో పాటు తుషార్ సిట్ అధికారులకు విచారణలో సహకరించాలని పేర్కొంది. ఫాం హౌస్ కుట్ర కేసును తెలంగాణ పోలీసు విభాగం నుంచి సిబిఐకి అప్పగించాలని, సి ట్ విచారణపై స్టే ఇవ్వాలని తుషార్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో బుధవారం వాడిగా వేడిగా వాదనలు జరిగాయి. తుషార్ పిటిషన్‌లో సిఎం కెసిఆర్‌ను ప్రతి వాదిగా చేర్చడం గమనార్హం. తుషార్ తరపున సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది మహేష్ జెఠ్మలాని, సిట్ తరపున సుప్రీం కోర్టులోనే సీనియర్ న్యాయవాదిగా వున్న దుశ్యంత్ ధవే వాదనలు వినిపించారు. తుషార్ తరపున వాదించిన మహేష్ జెఠ్మలాని వాదనలు వినిపిస్తూ ఈ కేసులో తన క్లయింటును అన్యాయంగా ఇరికించారని తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తాఖీదులు ఇవ్వడంతో పాటు తుషార్ వాదనలు వినకుండా కనీసం మాట్లాడ కుండా లుకవుట్ నోటీసులు ఇవ్వడం దారుణమని ఆయన అన్నారు. తన క్లయింట్ విచారణకు హాజరైతే కనీస ఆధారాలు సేకరించకుండానే అరెస్టు చేసే ప్రమాదం వుందని ఆయన వాదించారు. కేవలం కెసిఆర్ రాజకీయ అజెండా అమలు కోసమే తన క్లయింట్‌పై అన్యాయంగా కేసు బనాయించారని ఆయన వాదించారు. ఇదే సమయంలో దుశ్యంత్ ధవే కూడా తన వాదనలు వినిపిస్తూ ఈ కేసులో తుషార్ ముమ్మాటికీ నిందితుడేనని, ఇందుకు సంబంధించి సిట్ వద్ద అన్ని ఆధారాలు వున్నాయని తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న తరువాత హైకోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఫాం హౌస్ కుట్ర కేసులో తుషార్ సిట్ అధికారుల విచారణకు హాజరై వారికి సహకరించాలని హైకోర్టు ఆదేశించింది. ఇదే సమయ ంలో తుషార్‌ను పోలీసులు విచారణ సమయంలో అరెస్టు చేయరాదని పేర్కొంది. ఈ కేసు విచారణను డిసెంబర్ ఆరవ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు వెల్లడించింది.

## యాదగిరిగుట్టలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్30:** యాదగిరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏరియా ఆసుపత్రిగా మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు వైద్యా విధాన పరిషత్ బుధవారం జీవో జారీ చేసింది.ఏరియా ఆసుపత్రి నిర్మాణానికి రూ.45.79 కోట్ల నిధులు కేటాయించారు. దీంతో పాటు ఆలేరు నియోజకవర్గం వ్యాప్తంగా 13 ప్రాథమిక ఉప కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఒక్కో ఆసుపత్రి నిర్మాణానికి రూ.20లక్షలు కేటాయించారు. సిఎం కెసిఆర్ సంకల్పంతో ప్రస్తుతం యాదాద్రి ఆలయానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించిందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి తెలిపారు. తిరుపతి స్థాయిలో భారీ సంఖ్యలో భక్తులు స్వయంభువులను దర్శించుకుంటున్నారు. ఈ తరుణంలో పట్టణాభివృద్ధిలో భాగంగా ప్రస్తుతం ఉన్న 6 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 100 పడకల ఆసుపత్రిగా మారుస్తూ ఉత్తర్వులు జారీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్, వైద్యఆరోగ్యశాఖ మంత్రి హారీశ్‌రావుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 'వారసుడు' నుంచి ఫస్ట్ సింగిల్

దళపతి విజయ్, సెన్సేషనల్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి క్రేజీ కాంబినేషన్‌లోభారీ అంచనాల మధ్య వారసుడు, వారిసుచిత్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. టైటిల్ అనౌన్స్‌మెంట్ నుంచి ఫస్ట్‌లుక్‌తో పాటు ఇతర పోస్టర్లు ఆకట్టుకుంటున్నాయి.. ఫస్ట్‌సింగిల్ రంజితమే తమిళ్‌లో చార్ట్‌బస్టర్‌గా నిలిచింది. 75 మిలియన్ వ్యూస్‌ను క్రాస్ చేసి సెన్సేషనల్ అయ్యింది.. తెలుగు అభిమానులను ఆనందపరిచేవిధంగా మేకర్స్ రంజితమే పాట తెలుగు వెర్షన్‌ను విడుదల చేశారు.. థమన్ ఈ పాటను మాస్‌ఫుల్ ట్యాపింగ్ నంబర్‌గా స్కోర్ చేశారు. రామజోగయ్యశాస్త్రి సాహిత్యం, అనురాగ్ కులకర్ణి, మానసి వోకల్స్ మాస్‌ని మెస్మరైజ్ చేశాయి.. ఈ పాటలో విజయ్ రష్మికల కెమిస్ట్రీ



చూడముచ్చటగా ఉంది.. ఈ అవుట్‌అండ్‌అవుట్ ఎంటర్‌టైనర్‌ను శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, పివిపి సినిమా బ్యానర్స్‌పై ప్రముఖ నిర్మాతలు దిల్ రాజు, శిరీష్, పరమ్ వి.పొట్లూరి, పెరల్‌వి పొట్లూరి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ప్రభు, శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్, జయసుద, శ్రీకాంత్, షామ్, యోగిబాబు , సంగీత, సంయుక్త ఈసినిమాలో నటిస్తున్నారు. ఈచిత్రానికి వంశీ పైడిపల్లితోపాటు హరి అహిషోర్ సల్మాన్ కథను అదించారు.. ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానుంది.

# అందరి మనసుల్లో గుర్తుండిపోయే మూవీగా నిలుస్తుంది

## -'గుర్తుందా శీతాకాలం' నిర్మాత చింతపల్లి రామారావు



చాలామంది తమ జీవితంలోసెటిల్ అయిన తర్వాత వెనక్కు తిరిగి చూసుకుంటే కొన్ని జ్ఞాపకాలను ఎప్పటికీ మరిచిపోరు.. ముఖ్యంగా టీనేజ్ కాలేజ్ తర్వాత వచ్చే యూత్‌లైఫ్‌లో జరిగే సంఘటనలు జీవితాంతం గుర్తుకువస్తూనే ఉంటాయి.. ఇలాంటి సంఘటనలు ప్రేక్షకులకుగుర్తుచేసే ఉద్దేశ్యంతో తెరకెక్కిన ఈచిత్రమే గుర్తుంతా శీతాకాలం.. చినబాబు ఎం. సుబ్బారెడ్డి సమర్పణలో వేదాక్షర ఫిల్మ్స్ నాగశేఖర్ మూవీస్ మరియు మణికంఠ ఎంటర్‌టైన్ మెంట్స్ బ్యానర్లపై టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ యంగ్ హీరో సత్యదేవ్, మిల్కీ బ్యూటీ తమన్నా. కావ్యశెట్టి , మేఘా ఆకాష్ , ప్రియదర్శి , సుహాసిని తదితరులు నటిస్తున్నారు.. కన్నడలో సక్సెస్‌ఫుల్ దర్శకుడు, మరియు నటుడైన నాగశేఖర్‌ను తెలుగుకి దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ఈచిత్రాన్ని భావన రవి, నాగశేఖర్, రామారావు చింతపల్లి, ఎంఎస్ రెడ్డి, చినబాబు సంయుక్తంగా నిర్మించారు.. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం డిసెంబర్ 9న ప్రప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా నిర్మాత చింతపల్లి రామారావు మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. మాది గుంటూరుజిల్లా. నాకు చిన్నప్పటి నుంచి సినిమా అంటే ఇష్టం.. చిన్నపుడు చిరంజీవిగారి నెగటివ్ సినిమాలు తీసుకుని తెరమీద వేయటం అలాగే ఆ నెగిటివ్ ఫిల్మ్ షర్ట్ కిందా పెట్టి ఐరన్ చేస్తే షర్ట్‌మీద చిరంజీవి బొమ్మ పడేది ..ఇలా సినిమాపై ప్యాషన్ అనేది అపుడే ఏర్పడింది.. నా చదువంతా కూడ గవర్న మెంట్ హైస్కూల్, కాలేజ్‌లోనే చదివాను.. ఆ తర్వాత బెంగళూరు టాప్ టెన్‌లో కాలేజ్‌లో ఇంజనీరింగ్ చదివాక కన్‌స్ట్రక్షన్‌ఫీల్డ్‌లో ఉంటూ ఎలివేటర్స్ బిజినెస్‌లోరాణించి సినిమామీద మక్కువతో ఇండస్ట్రీకి వచ్చాను.. సుబ్బారెడ్డితో కలిసి ఆడు మగాడ్రా.. బుజ్జీ కి అసోసియేట్‌గా వర్క్‌చేశాను.. ఆతర్వాత గజకేసన్, సమంతతో టెన్, వంటి సినిమాలు డబ్బింగ్ సినిమాలు చేసిన తర్వాత ఇపుడు గుర్తుందా శీతాకాలం వంటి స్ట్రెయిట్ సినిమాను చేస్తున్నాను.. ఇది నేనుసెలక్ట్ చేసుకున్న సినిమా కాదు.. ఈసినిమాను ముందే కమిట్‌అయ్యి వాల్లు సినిమా స్టార్ట్‌చేశారు.. అయితే వారు ఫైనాన్షియల్‌గా ఇబ్బంది పడుతుంటే వీరు నాకు తెలిసిన వారు కావటంతో నేను టేకోవర్ చేసుకున్నాను.. వారి భాగస్వామ్యంతోనే సినిమాను పూర్తిచేశాను.. ఈసినిమాలో భాగస్వామ్యంగా ఉన్న సుబ్బారెడ్డి 120 సినిమాలు డిస్ట్రిబ్యూటరగా చేశారు.. వారి సలహాలు తీసుకున్నాను.. ప్రతినిర్మాతకు మొదట కొంత ఇబ్బంది అన్పించినా అనుభవంతో అంతా సెట్ అయ్యి అలవాటు అవుతుంది. సత్యదేవ్ మంచి వ్యక్తి మొదటి నుంచి చివరి వరకు కూడ నేను సెట్సకు సరిగా వెళ్లకపోయినా అకౌంట్స్‌తోసహా ప్రతి విషయంలో మాకు అన్ని విషయాల్లో సహాయ సహకారాలు అందిస్తూ మమ్మల్ని ముందుండి నడిపించారు. తమన్నాగారు ప్రొఫెషనల్ యాక్టర్.. అంతా కొత్త వారితో చేస్తే మా సినిమా బిజినెస్ కూడ జరగాలి.. కాబట్టి తనును తీసుకోవటం జరిగింది.. ఇందులో తను ఇందులో బాగా చేసింది. డిసెంబర్ 9న సుమారు 12 సినిమాలు రిలీజ్ ఉన్నా కూడ మా సినిమాను మాత్రం రెండు రాష్ట్రాల్లో 600 థియేటర్లలోరిలీజ్ చేస్తున్నాం. ఈ సినిమా తర్వాత కృష్ణ వంశీ గారి రంగమార్తాండ సినిమాకు ఫైనాన్షియల్ అసోసియేట్ అయ్యాం.. సినిమా పూర్తి అయ్యింది. ఎన్టీఆర్ బావమరిదితో శ్రీశ్రీశ్రీ రాజావారు సినిమా చేస్తున్నాం.. డబ్బింగ్ కూడ అయిపోయింది.. రెండు సాంగ్స్ మినహా పూర్తి అయ్యింది. డిసెంబర్‌లోపూర్తిచేసుకుని ఫిబ్రవరిలో రిలీజ్‌కు ప్లాన్ చేస్తున్నాం.. ఇవి కాకుండా ఇంకా కొన్ని కొత్త కతలు, లైనప్‌లోఉన్నాయి..

# అయోధ్య ఆలయాన్ని సందర్శించిన 'హను-మాన్' యూనిట్

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఫస్ట్ ఒరిజినల్ ఇండియన్ సూపర్‌హీరో చిత్రం హను-మాన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతునానరు. ఇందులోతేజ సజ్జా టైటిల్ రోల్ పోషిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్‌యూనివర్స్ నుంచి వస్తున్న తొలి సినిమా ఇది.. ఇటీవలే విడుదలైన ఈక్రేజీ పాన్‌ఇండియా సినిమా టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. హను-మాన్ టీజర్ యూవత్ దేశం హనుమంతుని నామం జపించేలా చేసింది.. నిన్న దర్శకుడు ప్రశాంత్ వర్మ, హీరోతేజ సజ్జాతో సహా



హను-మాన్ టీమ్ శ్రీరాముని ఆశీర్వాదం కోసం అయోధ్య ఆలయాన్ని సందర్శించారు.. టీజర్‌కు వచ్చిన స ్పందనతో ఆనందంలో ఉన్న టీమ్, ప్రమోషనల్ క్యాంపెయిన్‌ను ప్రారంభించటానికి ఆధ్యాత్మిక యాత్రకు బయలుదేరారు.. అమృత అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, ఈ క్రేజీ పాన్ ఇండియా చిత్రాన్ని ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, శ్రీమతి చైతన్య సమర్పిస్తునానరు.. వరలక్ష్మీశరత్‌కుమార్, వినయ్ రాయ్ అండ్ రాజ్ దీపక్ శెట్టి కీలకపాత్రల్లో కన్పించనున్నారు. టాప్‌గ్రేడ్ టెక్నీషియన్లు ఈచిత్రానికి పనిచేస్తున్నారు. గౌరహరి, అనుదీప్ దేవ్, కృష్ణ సౌరబ్ ఈచిత్రానికి సౌండ్ ట్రాక్‌లను అందిస్తున్నారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా అస్రిన్‌రెడ్డి, లైన్ ప్రొడ్యూసర్‌గా వెంకట్ కుమార్‌జెట్టి, అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా కుశాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రం ప్రస్తుతం పోస్ట్‌పొడక్షన్ దశలోఉంది.. మేకర్స్ త్వరలో విడుదల తేదీని ప్రకటించనున్నారు.

# 'డర్టీ ఫెలో' మూవీ ఫస్ట్‌లుక్ రిలీజ్

రాజ్ ఇండియా ఎంటర్‌టైనమెంట్ బ్యానర్ శాంతి చంద్ర, దీపిక సింగ్, మిస్ ఇండియా 2019 శి మ్రితతీ బతీజా, నిక్కిషా రంగ్ వాల హీరోహీరోయిన్లుగా నటిస్తునా న్నరు. ఆడారిమూర్తి సాయి దర్శకత్వంలోజీఎస్ బాబు నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి డర్టీ ఫెలో టైటిల్‌ను ఫిక్స్ చేశారు.



ఈసందర్భంగాయూనిట్ మీడియాతో మాట్లాడింది.. దర్శకుడు వీరశంకర్, సంగీత దర్శకుడు డాక్టర్ సతీష్, హీరో శాంతి చంద్ర, హీరోయిన్ శిమ్రితీ బతీజా, చిత్ర దర్శకుడు ఆడారి మూర్తిసాయి, నటుడు కుమరన్ తదితరులు పాల్గొన్నారు. దర్శకుడు నక్కిన త్రినాధరావు మాట్లాడారు.. మోషన్ పోస్టర్ బాగుందని అన్నారు. టైటిల్ విషయంలో ఎక్కువ కాన్స ంట్రేట్ చేసి జనాలకు రీచ్ అయ్యేలా ఉండాలన్నారు. ఆ విధంగా ఈ డర్టీఫెలో టైటిల్ ఈ కథకి యాప్ట్ అన్నారు హీరో శాంతి చంద్ర కొన్నిసినిమాల్లో నటించాడని, ఫైర్ ఉన్న నటుడు అన్నారు. సినిమాపట్ల ప్యాషన్‌తో ఎంతో డెడికేషన్‌గా వర్క్‌చేస్తాడని అన్నారు. దర్శకుడు చక్కగా తెరకెక్కిం చారని అన్నారు.. మోహన్‌రావుకు ఈసినిమా పెద్ద హిట్ అయ్యి మరిన్ని సినిమాలు చేయాలని అనానరు. హీరో శాంతి చంద్రమాట్లా డుతూ, అరకు, వైజాగ్, హైదరాబాద్‌లో సినిమా షూటింగ్‌చేశామన్నారు.. మాకు బలమైన నమ్మకం ఈసినిమా కథ అన్నారు. చిత్ర దర్శకుడు ఆడారి మూర్తి సాయి మాట్లాడుతూ, ప్రేక్షకులు మెచ్చే అంశాలు ఇందులో ఉంటాయన్నారు. దర్శకుడు వీర శంకర్ మాట్లాడుతూ, మంచి కథనంతో వస్తున్న ఈ చిత్రం ఘన విజయంసాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ శ్రిమితీ బతీజా, సంగీత దర్శకుడు డాక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మరో పాన్‌ఇండియా మూవీతో దిగ్గజ నిర్మాణ సంస్థలు

పద్మజ ఫిల్మ్స్ ప్రై.లి ఓల్డ్ టౌన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పి ఫిల్మ్‌సంయుక్త నిర్మాణంలో సత్యదేవ్, డాలీ ధనుంజయ, సత్యరాజ్ ప్రధాన పాత్రల్లో ఫైనాన్షియల్ క్రైమ్‌యాక్షన్ థ్రిల్లర్ రాబోతోంది.చెన్నై బేస్డ్ ప్రొడక్షన్ హౌస్, ఓల్డ్ టౌన్‌పిక్చర్స్, హైదరాబాద్ బేస్డ్ పద్మజ ఫిల్మ్స్ ప్రై.లి చేతులు కలిపి







సినిమా ప్రొడక్షన్ , డిస్ట్రిబ్యూషన్, అన్ని ఫార్మాట్లలో సహకారం అందించనున్నారు.. పెంగ్విన్ ఫేమ్ ఈశ్వర్ కార్తీక్ రచన,దర్శకత్వంలో హైదరాబాద్, కోల్‌కతా, ముంబై ప్రాంతంలో షూటింగ్ జరుపుకునే ఈ చిత్రం డెవలప్‌మెంట్ నిర్మాణ భాగసా వ్వామ్యాన్ని ప్రారంభించారు.. ఇంకా టైటిల్ ఖరారుకాని ఈ పాన్‌ఇండియా చిత్రంలో తెలుగు నుంచి సత్యదేవ్,కన్నడ నుంచి ధనుంజయ, తమిళం నుంచి సత్యరాజ్ నటిస్తున్నారు. ఈచిత్రం విజయవంతంగా మొదటి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా పద్మజ ఫిల్మ్స్ ప్రై.లి ఎస్ఎన్‌రెడ్డి మాట్లాడుతూ, క్వాలిటీ జానర్‌చిత్రాలను ప్రేక్షకులకు అందించటం కోసం ఓల్డ్ టౌన్ పిక్చర్స్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ టీమ్‌తో కలిసి పనిచేయటం ఆనందంగాఉందన్నారు. బాల సుందర్ 'ఓల్డ్ టౌన్ పిక్చర్స్' మాట్లాడుతూ, మా అసోసియేషన్ నాణ్యమైన అతు ్యన్నత చిత్రాలను అందించటానికి పాజిటివ్‌మైండ్‌సెట్‌ను అందించిందన్నారు. ఇటీవల కాలంలో మంచి స్క్రిప్టులు హద్దులుచెరిపాయన్నారు. మేం కూడఅదిశగా కలిసి పనిచేస్తామన్నారు.

# 'బెదురులంక 2012' ఫస్ట్‌లుక్

కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా బెదరులంక 2012 ..ఇందులో డీజే జిల్లు ఫేమ్ నేహాశెట్టి హీరోయిన్.. క్లాక్స్ దర్శకత్వం వహిస్తున్నారు.. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై ప్రొడక్షన్ నెంబర్ 3గా రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి సి.యువరాజ్ చిత్ర సమర్పకుడు.. ఉత్తమ తెలుగు చిత్రంగా జాతీయ పురస్కారం అందుకున్న కలర్ ఫొటో నిర్మించిన బెన్నీ ముప్పనేని



నిర్మిస్తున్న తాజా చిత్రమిది.. నాచురల్ స్టార్ నాని ఈ రోజు బెదురులంక 2012 ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. సోషల్‌మీడి యాలో మంచి స ్పందన వస్తోంది.. వినూత్నంగా ఉందని పలువురు ప్రశంసిస్తు న్నారు.. ఈసంద ర్భంగా చిత్ర నిర్మాత బెన్నీ ముప్పానేని మాట్లాడారు. మోషన్ పోస్టర్‌నుచూస్తుంటే చిత్రం విభిన్నంగా ఉంటుందని తెలుస్తోంద న్నారు. ఒక పల్లెటూరిలో 2012 యుగాంతం నేపథ్యంలో జరిగే కథతో తీసిన చిత్రమన్నారు.. అవుట్ అండ్ అవుట్ ఫన్‌ఎంటర్‌టైనర్‌గా రూపొందిస్తున్నారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.. ఇందులో ఓ పాటు దివంగత సిరివెన్నెల సీతారామశాస్త్రి రాశారు. కొత్త కానె ్సప్ట్‌తో రూపొందుతున్న ఈచిత్రాన్ని కొత్త ఏడాదిలో ప్రేక్షకులముందుకు తీసుకొస్తున్నా మన్నారు. దర్శకుడు క్లాక్స్ మాట్లాడుతూ, డ్రామెడీ (డ్రామాప్లస్ కామెడీ) జానర్ చిత్రమన్నారు. ఇందులో స్ట్రాంగ్ కంటెంట్ ఉంది..అలాగే కడుపుబ్బా నవ్వించే వినోదం ఉందన్నారు. అజయ్‌ఘోష్, రాజ్‌కుమార్ కెసిరెడ్డి, శ్రీకాంత్ అయ్యంగార్, ఆటో రామ్‌ప్రసాద్ తదితరులు నటిస్తున్నారు.

# అరుణ్ విజయ్ 'ఆక్రోశం'

విజయ్ హీరోగా సిహెచ్ సతీష్‌కుమార్‌అసోసియేషన్‌తో శ్రీమతి జగన్మోహిని సమర్పణలో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ స్లయిడర్స్ ప్రై.లి. బ్యానర్లపై



జీఎన్ కుమారవేలన్ దర్శకత్వంలో ఆర్ విజయ్‌కుమార్‌నిర్మాతగా రూపొందిన చిత్రం ఆక్రోశం.. యాక్షన్‌క్రైమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన తమిళచిత్రం సినంను తెలుగులో ఆక్రోశం పేరుతోడిసెంబర్ 9న విడుదల చేస్తున్నారు. ఈమేరకు నిర్మాత ఆర్ విజయ్ముమార్ సన్నాహాలుచేస్తున్నారు..నిర్మాతలు సిహెచ్ సతీష్‌కుమార్ , ఆర్ విజయ్ముమార్ మాట్లాడుతూ,మంచిసినిమాలు, డిఫరెంట్ కాన్సెప్ట్ సినిమాలను తెలుగుప్రేక్షకులు ఎపుడూ ఆదరిస్తారని అనానరు. అరుణ విజయ్‌గారు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితులే అన్నారు. ఆయన హీరోగా నటించిన సినిమాలు కూడ ఇక్కడ మంచి ఆదరణ పొందాయన్నారు. ఈచిత్రాన్ని తెలుగులో ఆక్రోశం పేరుతో డిసెంబర్ 9న విడుదల చేస్తున్నామన్నారు.. పల్లక్ లల్వానిహీరోయిన్ గా నటిస్తున్న ఈచిత్రంలో కాళీ వెంకట్, ఆర్ఎస్ఆర్, మనోహర్, కెఎస్‌జివెంకటేష్ తదితరులు నటిస్తున్నారు.

# 'చెప్పాలని ఉంది' యూత్ చూడాల్సిన మూవీ

ప్రతిష్టాత్మక సూపర్‌గుడ్‌ఫిల్మ్స్ బ్యానర్‌పై ఆర్‌బి చౌదరి సమర్పణలో రూపొందిన 94వ చిత్రం చెప్పాలని ఉంది.. ఒక మాతృభాష కత అనేది ఉప శీర్షిక.. యష్ పూరి, స్టెఫీ పటేల్ ప్రధాన పాత్రలో ఆరుణ్‌భారతి ఎల్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రానిన వాకాడ అంజన్‌కుమార్, యోగేష్ కుమార్ నిర్మించారు.. అస్లాంకీ సంగీతం అందించారు.. డిసెంబర్ 9న థియేటర్లలోవిడుదలకానున్న



ఈచిత్రం ఆడియో రిలీజ్ వేడుక గ్రాండ్‌గా జరిగింది.. తెలంగాణమంత్రి తలసాని శ్రీనివాస యాదవ్, హీరోనిఖిల్ ఈ వేడుకకు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. యష్ పూరి, స్టెఫీ పటేల్ అల్బమ్‌లోని పాటలకు వైదికఫైడాన్స్ చేయటం అలరించింది.. మంత్రి తలసాని మాట్లాడుతూ, యువత ఎంతో సంతోషంగా చూడదగ్గచిత్రమన్నారు. హీరోగా పరిచయం అవుతున్న యష్ పూరికి అభినందలు అన్నారు. యష్ పూర్తితల్లిదండ్రులు సంతోషపడే రోజిది అన్నారు. తెలుగుచిత్ర పరిశ్రమలో యువతకు గొప్పఅవకాశం ఉందనానరు. వారికి అవకాశం వస్తే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. యువతను ప్రోత్స హించటానికి తమ వంతు కృషిచేస్తామన్నారు. నిఖిల్ మాట్లాడుతూ, చెప్పాలని ఉంది..ట్రైలర్ చాలా బాగుందన్నారు. యష్ పూరి మాట్లాడుతూ, ఈసినిమా కోసం మా టీం అంతా కష్టపడిందన్నారు. మంచి సినిమా కచ్చితంగా అడుతుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమలో స్టెఫీ పటేల్, దర్శకుడు అరుణ్ , సంగీత దర్శకుడు అస్లాంకీ , సి.కల్యాణ్ తదితరులు మాట్లాడారు.



# ఆదరణకు నోచుకోని వృద్ధులకు బిడ్డగా..



పదేళ్ల పసివాడిని పోగొట్టుకున్న బాధ నుంచి కోలుకోవడానికి ఏ దారీ దొరకలేదా అమ్మకి. పిల్లలుండీ ఆదరణకు నోచుకోని వృద్ధులకు బిడ్డగా మారి సేవ చేయడంలో ఊరట లభించింది. ఒక అవ్వకు అండగా ఉండటంతో మొదలైన **గాజుల రేవతి** సేవా ప్రయాణం నేడు నాలుగు వృద్ధాశ్రమాలు నిర్వహించే వరకూ వెళ్లింది. అది ఆవిడ మాటల్లోనే..

నేను పుట్టింది పలమనేరులోనే అయినా నాన్న నర్రా రామయ్య నాయుడు పంగనూరులో వెటర్నరీ అసిస్టెంట్‌గా చేసేవారు. దాంతో అక్కడే పెరిగా. నా చిన్నతనంలో.. ఇంటి ఎదురుగా ఉండే ఓ అవ్వ చనిపోతే చివరి చూపు చూడ్డానికి అయినవాళ్లు ఒక్కరూ రాలేదు. 'నాన్నా.. అలాంటి వాళ్లకోసం ఏదో ఒకటి చేద్దాం' అన్నా. 'నేను రిటైర్ అయ్యాక అలాగే చేద్దాం. అప్పుడైతే నేనూ నీకు సాయం చేస్తా'నని నవ్వారు నాన్న. కానీ ఆ సందర్భం మరోరకంగా వస్తుందని ఊహించలేదు. డిగ్రీ చదువుతుండగా పెళ్లయ్యింది. మావారు నటరాజ్ రియల్ ఎస్టేట్ వ్యాపారి. అందులో నష్టపోవడంతో.. బెంగలూరు వెళ్లాం. నేనక్కడ కాయగూరల దుకాణం నడిపేదాన్ని. ఇద్దరు



మొదలయితే ఇలాంటివి చాలా చూడాలి అనుకుంటూ ముందుకు కదిలా. చేతిలో డబ్బుండేది కాదు. ఇంట్లో ఉన్న వాటితోనే పెద్ద వాళ్లకి వండిపెట్టే దాన్ని. నెమ్మదిగా ఆశ్రితుల సంఖ్య పెరిగింది. దాంతో కొన్ని సార్లు దుకాణాల్లో అప్పు చేసి సరకులు తెచ్చి. వాయిదా పద్ధతిలో చెల్లించే వాళ్లం. అంత్యక్రియలకూ ఎక్కువే ఖర్చయ్యేది. తర్వాత మా గురించి తెలిసి అన్నదానం చేయడానికి కొందరు ముందుకు వచ్చారు. జయంతి, వర్ధంతి, పుట్టిన రోజు వేడుకలప్పుడు ఇక్కడ అన్నదానం చేస్తున్నారు. అదో ఊరట. పుంగనూరు తర్వాత తిరుపతిలో రెండు, పాకాలలో ఒక ఆశ్రమాన్ని

కాస్త కోలుకుంటున్నాం అనుకుంటుండగా చిన్నబ్బాయి విష్ణువర్ధన్ పదేళ్ల వయసులో, ప్రమాదవశాత్తు నీటిలోపడి చనిపోయాడు. ఆ బెంగతో నాన్న కూడా దూరమయ్యారు. ఆ విషాదం నుంచి తేరుకోలేక పుంగనూరు వచ్చేశా. మావారు 'బాబు జ్ఞాపకార్థం పొలంలో గుడికట్టిద్దాం' అన్నారు. నలుగురు పెద్దవాళ్లకు నీడనిచ్చే వృద్ధాశ్రమం మేలన్నా. ఇది తెలిసిన ఓ పెద్దావిడ ఆ ఆశ్రమంలో నేనే మొదటి వ్యక్తిని అంటూ వచ్చారు. పిల్లలున్నా ఆవిడకి అన్నం పెట్టేవారు కాదు అలా 2016లో.. మా పొలంలో 'తెలుగుతల్లి వృద్ధాశ్రమం' మొదలుపెట్టాం. నిర్మాణం అయ్యే వరకూ కొందరిని ఇంట్లోనే ఉంచుకున్నా. ఆలోగా ఒకావిడ చనిపోతే అంత్యక్రియలు చేశాం. ఇది తెలిసిన బంధువులు పోట్లాటకొచ్చారు. ఆశ్రమం

మొదలుపెట్టాం. పాకాలలో దాత ఒకరు భవనాన్ని విరాళంగా ఇచ్చారు. ఈ ఆశ్రమాలను నడిపేందుకు 25 మందికి ఉన్నారు. వీళ్లంతా పగలూ, రాత్రి పెద్దవాళ్లతోనే ఉండి సేవ చేస్తారు. వీళ్లలో చాలామందికి పిల్లలు ఉంటారు. కానీ పలకరించేది తక్కువే. వీళ్ల పింఛన్లు, ఏటిఎమ్ కార్డులు తీసేసుకుని ఏదన్నా అవసరం ఉంటే వస్తారు. అలాంటప్పుడు పెద్ద వాళ్లు పిల్లలతో గొడవ పెట్టుకుంటూ ఉంటారు. అప్పుడు సర్దిచెబుతుంటాం. పెద్దవాళ్లు కదా.. తరచూ ఏవో సమస్యలుంటాయి. అర్ధరాత్రైనా, అపరాత్రైనా వెళ్లి చూసొస్తా.


**120 మందికి అంత్యక్రియలు..** కరోనా సమయంలో సమయానికి భోజననం అందించడం కోసం చాలా కష్టపడ్డాం. ఒక్కరికి కూడా కరోనా సోకకుండా జాగ్రత్తపడ్డాం. అదే సంతోషం భోజనాల ఖర్చు తప్ప మిగిలిన వ్యయాన్ని మావారు భరిస్తున్నారు. మా అమ్మ భానుమతి. తన పింఛను డబ్బుని ఈ సేవకే అందిస్తుంది. పెద్దవాళ్లకి తనే వండి పెడుతుంది. పెద్దబ్బాయి హర్షవర్ధన్ ఎంబియే చదివి ఐటి ఉద్యోగంలో చేరాడు. తన జీతాన్ని ఈ సేవకే ఖర్చు చేస్తున్నాడు. ఎందరో వైద్యులు ఉచిత వైద్యసేవలు చేస్తున్నారు. న్యాయమూర్తులు వచ్చి వృద్ధుల హక్కులపై అవగాహన కల్పిస్తుంటారు. వీళ్లందరి సహకారంతో ఈ సేవాప్రయాణం సజావుగా సాగుతోంది. ఇంత వరకూ 120 మందికి గౌరవంగా అంత్యక్రియలు చేశాం. జీవితమంతా ధారపోసిన పెద్దవాళ్లకి ఇది మా నివాళి అనుకుని తృప్తి పడుతుంటా. ❑

## చెలి చిట్కా

గాజు సామాగ్రి మీద మైనం అంటితే.. వాటిని కొద్ది సేపు డీప్ ఫ్రిజ్‌లో పెట్టి తీస్తే సులువుగా ఊడిపోతుంది.



# చలిలో చర్మం పొట్టులా రాలుతోందా!



పొడిచర్మం ఉన్న కొందరిలో చలి కాలంలో ముక్కు చుట్టూ, పెదాలకు ఇరు వైపులా, బుగ్గలు, నుదురుపై చర్మం పొరలు పొరలుగా రాలి చూడ్డానికి ఇబ్బందిగా కనిపిస్తుంది. ఈ సమస్యకు పరిష్కారం ఏంటో చూడండి..

**రసాయనరహిత ఉత్పత్తులు..** ఈ కాలంలో రసాయన, అధిక గాఢత ఉండే సబ్బులు, వాష్‌ల జోలికి వెళ్లొద్దు. వీటివల్ల సమస్య అధికమవుతుంది. సల్ఫేట్ లేని, పారాబెన్ రహిత ఉత్పత్తులను ఎంచుకోవాలి. ఇవి గాఢత తక్కువగా ఉండి చర్మానికి కావాల్సిన తేమను అందిస్తాయి.

**బాదం, విటమిన్-ఇ తప్పనిసరి..** ఈ రెండింటినీ ఈ కాలంలో ఉపయోగించడం వల్ల చర్మానికి మేలు జరుగుతుంది. వీటితో చర్మానికి మర్దనా చేయడం వల్ల కావాల్సిన తేమ లభించి ఆరోగ్యంగా, తాజాగా ఉంటుంది.

**మృతకణాలు..** వారానికి ఒకటి రెండుసార్లు మైల్డ్ స్క్రబ్‌తో మృత కణాలను తొలగించాలి.

**మాయిశ్చరైజర్ మరవొద్దు..** మాయిశ్చ రైజర్, సన్‌స్క్రీన్ వాడకం తప్పనిసరి. ఈ రెండూ చర్మాన్ని రక్షిస్తాయి. వీటన్నింటినీ పాటిస్తే చలికాలంలో చర్మం పొరలుగా ఊరాలే సమస్య ఉత్పన్నం కాదు. ❑

# పనీర్ పాయసం



**కావలసినవి :** తరిగిన పనీర్- అరకప్పు, బెల్లం తరుగు-2 కప్పులు, చిక్కటి పాలు-ముప్పావు కప్పు, పాలు-అరలీటరు, డ్రైఫ్రూట్లు- అలంకరించటానికి తగినన్ని, ఏలకుల పొడి- ఒక టీస్పూను.

**తయారు చేయువిధానం :** స్టౌమీద మందపాటి బాణలి ఉంచి వేడయ్యాక, తరిగిన పనీర్, పాలను ఒకదాని తరవాత ఒకి వెంటవెంటనే వేయాలి. సుమారు పది నిమిషాల వరకు ఉండలు కట్టకుండా కలుపుతుండాలి చిక్కటి పాలను జత చేసి మరో నాలుగు నిమిషాల పాటు కలుపుతుండాలి. బెల్లం తరుగు, ఏలకుల పొడి జతచేసి, బెల్లం కరిగేవరకు బాగా కలియబెట్టాలి డ్రై ఫ్రూట్లను జతచేసి, బాగా కలిపి, గిన్నెలోకి తీసుకోవాలి. తరిగిన బాదం, కిస్మిస్‌లతో పైన అలకంరించి, బాగా చల్లారాక అందించాలి. ❑

# తక్షణ శక్తినిచ్చే ఉలవలు



ప్రొటీన్ పుష్కలంగా దొరికే ఉలవల్లో తక్షణ శక్తినిచ్చే సుగుణాలూ ఎక్కువే. పిల్లలూ, పెద్దలూ.. ముఖ్యంగా మహిళలు దీన్ని ఆహారంలో తప్పక భాగం చేసుకోమంటున్నారు పోషకాహార నిపుణులు.

1. గుగ్గిళ్లు చేసుకుంటారా? చారే కాసుకుంటారా మీ ఇష్టం. కానీ, పోషకాహార లోపంతో బాధపడే వారు మాత్రం ఉలవలు క్రమం తప్పక తీసుకోవాలి. ఎందుకంటే వీటిలో ప్రొటీన్లు, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్ ఫాస్ఫరస్‌లతో పాటు బోలెడంత పీచూ లభిస్తుంది. ఇవి జీర్ణశక్తి మెరుగుదలకూ మంచిదే.
2. రక్తహీనతతో బాధపడేవారూ, కీళ్ల నొప్పులూ, ఇతరత్రా ఎముక సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడేవారూ మహిళలూ, పిల్లలూ వీటిని కనీసం రెండు చెంచాలైనా తీసుకుంటే రోజువారీ అవసరాలకు సరిపడా క్యాల్షియం శరీరానికి అందుతుంది. రోజంతా ఉత్సాహంగా ఉండగలరు. కండరాలూ ఆరోగ్యఆ ఉంటాయి.
3. రుతుక్రమ సమస్యలతో ఇబ్బంది పడే అమ్మాయిలు వీటిని ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిలోని యాంటీ ఆక్సిడంట్లూ, ఖనిజ లవణాలూ.. చర్మాన్నీ, జుట్టునీ ఆరోగ్యంగా ఉంచుతాయి. బరువూ అదుపులో ఉంటుంది. ❑

# నగల్ని తలపించే బ్లౌజ్






అమ్మాయిలకు దుస్తులు, నగలపైనే చర్చంతా! ప్రతిదాని మీదకీ నగంటే కష్టం. అలాగని ప్రత్యేకంగా కనిపించకపోతే ఎలా? మన మనసులోని చింత డిజైనర్లు అర్థం చేసుకున్నారు. అందుకే బ్లవుజులకు అచ్చంగా నగల్లా కనిపించేలా. ఎంబ్రాయిడరీ చేశారు. నెక్లెస్, చోకర్, హారం.. ప్రతిదీ జాకెట్లపై తళుక్కుమటున్నాయిలా. బంగారమే కాదండోయ్.. రాళ్లు, వజ్రాల నగల్లా కనిపించేలానూ రూపొందించేస్తున్నారు. కావాలనుకుంటే చూసేయండి. మీకూ ప్రయత్నించాలనిపించడం ఖాయం.






















# మోహామే ప్రేమగా భ్రమిస్తోంది..

## వ్యధ

**ప్రశ్న:** మా అమ్మాయిని ఒక అబ్బాయి మాయ చేశాడు. ఆమెలో లేనిపోని ఆశలు కల్పించి 15 లక్షల విలువగల బంగారు గొలుసును కాజేశాడు. అతని మాయలో పడ్డ మా అమ్మాయి అతని కోసం కన్న తల్లిదండ్రులనే మోసం చేసింది. విద్యావంతురాలైన మా అమ్మాయి కూలీపనులు చేసుకునే అతని వలలో పడటం ఆశ్చర్యంగా ఉంది. అతను ఏ మాయ చేశాడో, మంత్రంవేయించాడో, మందుపెట్టాడో అంతుపట్టడం లేదు. ఎలాగో వెదికి పట్టుకుని మా అమ్మాయిని ఇంటికి తీసుకొచ్చాం. అన్నింటిని క్షమించి సర్దుకున్నాం అయినా ఆమె అతని భ్రమలోనే బతుకుతున్నది. అతన్ని ప్రేమించానని, పెళ్లి చేసుకునేందుకు నిర్ణయించుకున్నానని చెపుతున్నది. నిద్రాహారాలకు దూరమై అతని మత్తులోనే గడుపుతున్నది. ఆమె వివరాలు పరిశీలించి మంచి మార్గం చూపుతారని ఆశిస్తున్నాను. మాది మధ్య తరగతి కుటుంబం. చిన్న కిరాణాకొట్టు పెట్టుకుని బ్రతుకుతున్నాం. నేను మా వారు ఇద్దరం ఇంటర్‌వరకు చదివాం. ఇద్దరం కలసి కొట్టు చూసుకుంటూ పొదుపుగా ఉంటూ, అంతో ఇంతో కూడబెట్టుకున్నాం. చిన్న ఇల్లు కూడ కట్టుకున్నాం. ఒక్కతే కూతురు కావడంతో ఆశలన్నీ ఆమెపైనే పెట్టుకున్నాము. బి.టెక్ చదివించాం. ఉద్యోగం పేరుతో బయటికి పంపడం ఇష్టలేక ఇంటిలోనే ఉంచుకున్నాం. మంచి సంబంధం చూసి పెళ్లి చేయాలని ప్రయత్నిస్తున్నాం. ఆమె కోసం కూడ బెట్టిన డబ్బుతో 30 తులాల బంగారు గొలుసు చేయించి పెట్టాం. ఆమె వయస్సు 25 సంవత్సరాలు. ఏడాదిక్రితం మా ప్రక్క ఇంటి నిర్మాణం పనులకోసం ఒక అబ్బాయి వచ్చాడు. అతను కూలీలను తీసుకొచ్చి, అతను పనిచేసే వాడు. అతనికి కూలితో పాటు కొంత కమిషన్ ఇచ్చేవారు. అయితే అతను తాను సివిల్ ఇంజనీరింగ్ చదివానని అబద్ధం చెప్పేవాడు. అయితే నెమ్మదిగా అతని వివరాలు తెలిశాయి. అతను ఇంటర్‌వరకు చదివాడని, ఇంటి నుంచి అలిగి పారిపోయి పట్టణానికి వచ్చాడని తెలిసింది. అయితే ఎలాగో మా అమ్మాయి అతనికి దగ్గరయ్యింది. మొదట దయతో అతనికి ఎప్పుడైనా ఇంటిలో వండిన పదార్థాలు పెట్టేది. తరువాత స్నేహంగా మారింది. రానురాను ప్రేమగా పరిణమించింది. అతను మా అమ్మాయిలో ఏవో భ్రమలు కల్పించి తాను ఒక ఇంటి నిర్మాణం కాంట్రాక్టు తీసుకుంటున్నాని నమ్మించాడు. దానికోసం కనీసం 20 లక్షలు అవసరం ఉందని, తనవద్ద కేవలం ఐదులక్షలు ఉన్నాయని చెప్పాడు. మా అమ్మాయి ఆర్థిక సాయం చేస్తే వ్యాపారంలో నిలదొక్కుకుంటానని బతిమిలాడాడు. ఒక్క ఇంటి నిర్మాణం పూర్తయితే తను డబ్బు తిరిగి ఇచ్చేస్తానని నమ్మబలికాడు. అలాగే ఆ తరువాత పెళ్లి చేసుకుందామని ఆమెలో ఆశలు కల్పించాడు. దీంతో మా అమ్మాయి తనకోసం చేయించి ఉంచిన బంగారు గొలుసును అతనికి ఇచ్చివేసింది. మాకు అనుమానం రాకుండా ఉండేందుకు అలాంటిదే ఒక రోల్డ్‌గోల్డ్ గొలుసు తెచ్చి పెట్టింది. పది రోజుల క్రితం ఒక రోజు రాత్రి ఆతనితో కలిసి ఎక్కడికోవెళ్లిపోయింది. ఉదయం పడక గదిలో కనిపించకపోవడంతో అనుమానం వచ్చి వెదికిపట్టుకున్నాం. పోలీసుల సాయంతో అతన్ని భయపెట్టి అమ్మాయిని ఇంటికి తీసుకొచ్చాము. తరువాత ఆరాతీస్తే అన్ని విషయాలు తెలిశాయి. అతను తనను మోసం చేశాడని, డబ్బుకోసం వలలో వేసుకున్నాడని చెప్పినా నమ్మడంలేదు. అతనికి వ్యసనాలు ఉన్నాయని అమ్మాయి గొలుసు అమ్మేసి అప్పులు కట్టాడని వివరాలు సేకరించి చెప్పినా మామాట వినడం లేదు. బి.టెక్ చదివిన అమ్మాయి కూలి చేసుకునే ఒక మోసగాన్ని ఎలా నమ్మిందో అర్థం కావడం లేదు. అతన్ని ప్రేమించానని అతన్నే పెళ్ళాడుతానని మొండిగా వాదిస్తున్నది. ఈ దశలో ఆమెను మార్చడం ఎలాగో చెప్పండి.

**- ఒక సోదరి, ఒంగోలు**



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు


**జవాబు:** అమ్మా, మీ అమ్మాయిని అబ్బాయి మాయచేయలేదు. ఆమె మోహంతో అతని పట్ల ఆకర్షితురాలు అయ్యింది అనడంలో సందేహం లేదు. ఇలాంటి వారిని చూసిన కొందరు ప్రేమకు అంతరాలు లేవు. ప్రేమగుడ్డిది అంటుంటారు. ఆ అభిప్రాయం పూర్తిగా తప్పని నా అభిప్రాయం. ప్రేమ అన్నది వివేకపూరిత, అవగాహన సహితస్నేహం. తనకు అన్ని విధాలా తగిన వ్యక్తిని ఎంచుకుని, అవగాహన పెంచుకుని, మనసులు కలుపుకుని దగ్గరకావడాన్ని ప్రేమ అంటాము. అయితే అన్నింటిని విస్మరించి దేనినీ పట్టించుకోకుండా పిచ్చిగా వ్యవహరించడాన్ని మోహంగానే భావించాలి. ఉదాహరణకు రామాయణంలో శూర్పణఖ, సీతాదేవి ప్రవర్తన పరిశీలిస్తే తేడా తెలుస్తుంది. శూర్పణఖ రాముని సాన్నిహిత్యం కోసం తపిస్తుంది. లక్ష్మణుడైనా ఫరావాలేనుకుంటుంది. సీతాదేవి స్వయం వరంలో తాను నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించిన వ్యక్తినే భర్తగా స్వీకరించాలనుకుంటుంది.




వివేకవంతులైన యువతీ యువకులు అన్ని విధాలా తమకు సరిపడే వారిని ఎంచుకుని, స్నేహంపెంచుకుని ప్రేమికులుగా మారుతారు. అయితే తపన, వ్యామోహం తలకెక్కిన వారు దొరికిన వారినే ప్రేమికులుగా భవిస్తారు. ఇలాంటి వారితో వ్యక్తిత్వం లేదా ప్రవర్తనా లోపాలు ఉంటాయి. కొందరిలో హార్మోన్ల లోపాలు ఉంటాయి. ఉద్వేగాల నియంత్రణ కోల్పోతుంటారు. మీ అమ్మాయికూడా వ్యామోహాన్ని, ప్రేమగా భ్రమిస్తున్న దనడంలో సందేహం లేదు. మంచి సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్, బిహేవియర్ థెరపి, వివేకకల్పన చికిత్స చేయించండి. ❑

# పటంకాదు, సాయిబాబాయే..

## ఆధ్యాత్మికం



**సాయిబాబా** ఫొటోకు నమస్కరిస్తే సాక్షాత్తు సాయిబాబాకు నమస్కరించినట్లే అని బాలాబువకు తెలిపారు. ఇటువంటివే అనేక నిదర్శనాలు ఉన్నాయి. అనుభవం పొందటంవేరు, అనుభవం విని తిరిగి వ్రాయటం వేరు కాదు సాయి విషయంలో. ప్రతి విషయము యదార్థమే. 8,2,1915 సోమవారంనాడు సాయి బాబా చిత్రపటాన్ని హార్దాకు బాలక్‌రాం, ముక్తారాంలు తెచ్చారు. సాయిభక్తుడు కృష్ణారావ్ నారాయణరావ్ పరూల్కర్ హార్దా నివాసియే. హార్దాకు వచ్చినది సాయి ఫొటోకాదు సాయియే అని దృఢంగా విశ్వసించిన వాడు. ఆ విషయాన్ని అందరికీ తెలియచెప్పాలనుకున్నాడు. 8వ తేదీన తన పినసోదరుడైన నారాయణదాదాకు ఇంకా తన భార్యకు ఉత్తరాలు వ్రాశాడు-వారి అనుభవాలు తెల్పుమని. వారిద్దరు వెంటనే స్పందించారు. మొదటగా నారాయణ దాదా అనుభవం : ఈయనకు స్వప్నం వచ్చింది. అది ద్వారాకామాయి. సాయిబాబా, నారాయణరావు పరూల్కర్‌లు ఉన్నారక్కడ. 'నేను హార్దా వెళుతున్నాను. నాతో కూడా పద అన్నారు. సాయి నారాయణరావు పరూల్కరతో. ఇద్దరూ బయలు దేరారు కోపర్గాంలోని గోదావరి తీరానికి వచ్చారు. ఇద్దరూ ఒడ్డున ఉన్నారు. గోదావరి నీటి మట్టం ఎక్కువగా ఉన్నది. ఇప్పుడు ఎలా నదిని దాటాలి' అన్నారు సాయి. అంతలోనే పది ఎద్దులు వీపుపై సామానుతో నిలబడ్డాయి.



ముందర నీరంతా తొలగిపోయి దారి ఏర్పడ్డది. హార్దాలో సాయిబా ఫొటోను ప్రతిష్ఠించిన ప్రదేశం వరకు ఎద్దులతో సహా వెళ్లి సాయి అదృశ్యమయ్యారు. రెండవది నారాయణరావు పరూల్కర్ భార్య అనుభవం: ఆమెకు కూడా స్వప్నం వచ్చింది. ఆ స్వప్నంలో మాధవరామ్ దేశపాండే (శ్యామా) చేతిలో ఒక పళ్లెంతో కన్పించాడు. ఆ పళ్లేన్ని ఆమెకు ఇస్తూ సాయి బాబా నీ కోసం సారె పంపారు అన్నాడు. సాయిబాబా వచ్చాడు, ప్రసాదం వచ్చింది. హార్దా పట్టణ ప్రజలు అదృష్టవంతులు సాయియే స్వయంగా వచ్చినట్లు తెల్పిన సంఘటనలను వివరిస్తూ ఫిబ్రవరి 17న ఉత్తరం వ్రాశారు కృష్ణారావ్ పరూల్కర్.

**- యం.పి.సాయినాథ్**

# వన్డేసిరీస్ న్యూజిలాండ్ సొంతం!







## వర్షంతో రద్దయిన మూడో వన్డే

**ఆక్లాండ్:** న్యూజిలాండ్ భారత్ మధ్య జరిగిన చివరి వన్డే వర్షం కారణంగా ఫలితం రాకుండానే రద్దయింది. టాస్ మోడీ ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత్ 47.3 ఓవర్లలో 219 పరుగులకు ఆలౌట్‌కాగా బదులుగా కివీస్‌జట్టు 18 ఓవర్లలో ఒక వికెట్‌నష్టపోయి 104 పరుగులుచేసింది. ఈ దశలో వర్షం రావడంతో మ్యాచ్‌ను నిలిపివేసారు.ఎంతకీ వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు ప్రకటించారు. డక్‌వర్త్‌లూయిస్ నిబంధనలప్రకారం ఫలితం తేలడానికి కనీసం 20 ఓవర్లు ఆడాల్సి ఉండగా మ్యాచ్ 18ఓవర్లుమాత్రమే సాగడంతో కివీస్ 50 పరుగులు ఎక్కువచేసినప్పటికీ కివీస్‌ను విజేతగా ప్రకటించలేదు. అయితే భారత్ సిరీస్‌ను మాత్రం చేజిక్కించుకోలేకోయింది. 18 ఓవర్లకే న్యూజిలాండ్ భారత్‌కంటే 50 పరుగులు తేడాతో నలిచింది. ఫిన్ అలెన్ 54 బంతుల్లో 57 పరుగులు ఎనిమిదిఫోర్లు, ఒకసిక్స్ సాధించాడు. దేవాన్‌కాన్వే 51 బంతుల్లో 38 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. అలెన్‌కు మంచి సహకారం ఇచ్చాడు. సిరీస్‌ను న్యూజిలాండ్ 1:0తేడాతో కైవసంచేసుకుంది. అంతకుముందు టీమిండియా సాధారణ స్కోరుకే పరిమితం అయింది. కివీస్‌బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ వేయడంతో 47.3 ఓవర్లలో 219పరుగులకే ఆలౌట్ అయింది. వాషింగ్టన్‌సుందర్ 64 బంతుల్లో 51పరుగులుచేసాడు. ఐదుఫోర్లు, ఒకసిక్స్‌సాధించాడు. శ్రేయస్ అయ్యర్ 59 బంతుల్లో 49 పరుగులు ఎనిమిది ఫోర్లుతో రాణించారు. శిఖర్‌దావన్ 45 బంతుల్లో 28 పరుగులుమూడుఫోర్లు ఒకసిక్సర్ పర్వాలేదనిపించాడు. రిషబ్‌పంత్ పది, శుభ్‌మన్‌గిల్ 13, సూర్యకుమార్‌యాదవ్ ఆరు దీపక్ హుడా 12 పరుగులకే విఫలం అయ్యారు. ఆడమ్ మిల్నే డారిల్‌మిచెల్ చెరోమూడు వికెట్లతో టీమిండియా పతనం శాసించారు. టిమ్‌సౌదీ రెండు వికెట్లతో ఆకట్టుకున్నాడు. లూకీ ఫెర్గుసన్ మిచెల్ శాంట్నర్‌లకు చెరోవికెట్ దక్కింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు మంచి ఆరంభం అందించారు. బౌలింగ్‌కు అనుకూలించడంతో శిఖర్‌ధావన్, గిల్ ఆచితూచి ఆడారు. వీలు చిక్కినపుడల్లా బౌండరీలుబాదారు. అయితే సెట్ అవుతున్న జోడీని మిల్నే విడదీశాడు. 13 పరుగులుచేసిన గిల్ మిల్నే బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. 39 పరుగులవద్ద టీమిండియా తొలివికెట్‌నష్టపోయింది. తర్వాత శిఖర్‌ధావన్ కూడా ఔట్ అయ్యాడు.మిల్నేబౌలింగ్‌లోనే 28 పరుగులుచేసి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీనితో 55 పరుగులవద్ద రెండో వికెట్‌నష్టపోయింది. తర్వాత పంత్ పదిపరుగులతోమరోసారి తన చెత్తఫాం కొనసాగించాడు. టి20ల్లో రెచ్చిపోయిన సూర్యకుమార్ వన్డేల్లో మాత్రం మరోసారి నిరాశపరిచాడు. వాషింగ్టన్‌సుందర్ టీమిండియాను ఆదుకున్నాడు. వీలున్నపుడల్లా కబౌండరీలు బాదుతూ టెయిలెండర్లసాయంతో స్కోరు బోర్డును ముందుకుతీసుకువెళ్లాడు. ఈ క్రమంలో టీమిండియా స్కోరు 200 దాటింది. వాషింగ్టన్‌సేఉందర్ తన అర్ధసెంచరీకూడా పూర్తిచేసుకున్నాడు. అయితే అర్ధసెంచరీ తర్వాత భారీ షాట్‌కు ప్రయత్నించి ఔట్ అయాడు. దీనితో 219 పరుగులవద్ద టీమిండియా ఇన్నింగ్స్‌ముగిసింది. తొలివన్డేలో విజయం సాధించడంతో న్యూజిలాండ్ ఇపుడు 1:0తో వన్డేసిరీస్‌ను సొంతంచేసుకుంది. టి20 సిరీస్‌లోనూ తొలిమ్యాచ్ వర్షం కారణంగా రద్దుకాగా రెండో టి20లో భారత్ విజయం సాధించింది. మూడోమ్యాచ్‌లోభారత్ లక్ష్యఛేదనలో ఉన్న సమయంలో వర్షం కురవడంతో డక్‌వర్త్‌లూయిస్ నిబంధనలప్రకారం మ్యాచ్‌టైగా ప్రకటించారు. దీనితో టి20 సిరీస్‌ను టీమిండియా 1:0తేడాతో గెలిచింది.

## అట్టహాసంగా అర్జున క్రీడా అవార్డులు ప్రధానం

### తెలంగాణనుంచి నిఖత్‌జరీన్‌కు అర్జున అవార్డు



**న్యూఢిల్లీ:** రాష్ట్రపతిభవన్‌లో జాతీయ క్రీడాపురస్కారల ప్రధానం వైభవంగా జరిగింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వివిధక్రీడల్లోప్రతిభచూపించిన క్రీడాకారులకు పురస్కారాలు అందించారు. ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న అవార్డును టేబుల్‌టెన్నిస్ లెజెండ్ ఆచంట శరత్‌కమాల్ అందుకోగా అర్జున అవార్డును 25 మంది క్రీడాకారులు స్వీకరించారు. భారత స్టార్ బాక్సర్ తెలంగాణ బిడ్డ నిఖత్‌జరీన్ అర్జున అవార్డు అందుకుంది. ఆమెతోపాటే టెన్నిస్‌ప్లేయర్ ఆకుల శ్రీజ కూడా ఉంది. రోహిత్‌వర్మ చిన్ననాటికోచ్ దినేష్ లాడ్‌కు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు ఇచ్చారు. అర్జున అవార్డుల్లో అథ్లెటిక్స్‌లో సీమా పూనియా, ఆల్డస్‌పాల్, అవినాష్ సాబుల్, బ్యాడ్మింటన్‌లో లక్ష్యసేన్; హెచ్‌ఎస్‌ప్రణయ్, బాక్సింగ్‌లో అమిత్, నిఖత్‌జరీన్, చెస్‌లో భక్తి కులకర్ణి, ఆర్‌ప్రజ్ఞానంద, హాకీలో దీప్‌గ్రేస్ ఇక్కా, జుడోలో సుశీలాదేవి, కబడ్డీలో సాక్షికుమారి, లోన్‌బాల్‌లో నయన్‌మోని సైకియా, మల్కాంబ్‌లో సాగర్ ఓవల్కర్, షూటింగ్‌లో ఎలవెనిల్ వలరివన్, ఓంప్రకాష్ మిథర్వాల్, టేబుల్ టెన్నిస్‌లో శ్రీజ ఆకుల, వెయిట్‌లిఫ్టింగ్ వికాస్ ఠాకూర్, రెజ్లింగ్ అన్షు, సరిత, వుషులో పర్వీన్, పారా బ్యాడ్మింటన్‌లో జోషి, తరుణ్‌థిల్లాన్, పారా స్విమ్మింగ్‌లో స్వప్నిల్‌పాటిల్, చెవిటి బ్యాడ్మింటన్‌లో జెర్లిన్ అనికాజె లు అర్జున అవార్డులు అందుకున్నారు. ఇక ద్రోణాచార్య అవార్డుల్లో కోచ్‌లకు జీవన్‌జోత్‌సింగ్ తేజ(ఆర్చరీ), బాక్సింగ్‌లో మహ్మద్ అలీకమర్, పారాషూటింగ్‌లో సుమా షిరూర్, రెజ్లింగ్‌లో సుజిత్‌మాన్‌కు పురస్కారాలు అందాయి. జీవితకాలపురస్కారం కింద దినేష్ లాడ్(క్రికెట్) ఫుట్‌బాల్ బిమల్‌ఘోష్, రెజ్లింగ్ రాజ్‌సింగ్‌లకు దక్కింది. ధ్యాన్‌చంద్ లైఫ్‌టైమ్ అఛీవ్‌మెంట్ అవార్డు అథ్లెటిక్స్‌లో అశ్విని అక్కుంజీ, హాకీలో ధరమ్‌వీర్‌సింగ్; కబడ్డీలో బిసి సురేష్, పారా అథ్లెటిక్స్‌లో నీర్‌బహాదూర్‌గురుంగ్‌లకు దక్కాయి. నేషనల్ క్రీడా ప్రమోషన్ అవార్డు ట్రాన్స్ స్టేడియా ఎంటర్‌ప్రైజెస్ ప్రైవేట్ సంస్థకు, కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, లడక్ స్కీ అండ్ స్నోబోర్డు అసోసియేషన్‌లకు దక్కాయి.

## బిసిసిఐ సెలక్టర్‌రేసులో సన్‌రైజర్స్ ఫీల్డింగ్‌కోచ్




**న్యూఢిల్లీ:** బిసిసిఐ కొత్త సెలక్షన్‌కమిటీ ఏర్పాటుకోసం దరఖాస్తులుపిలిస్తే గడువు ముగిసేనాటికి 50 దరఖాస్తులు వచ్చినసంగతి తెలిసిందే. సెక్షన్ ప్యానెల్ లోపనిచేసేందుక సన్‌రైజర్స్ ఫీల్డింగ్‌కోచ్ హేమంగ్ బదానిసహా పలువురు మాజీలు దరఖాస్తుచేసారు. మాజీ కీపర్ నయాన్ మోంగియా, శివ్‌సుందర్‌దాస్; మనిందర్ అమర్‌నాథ్, అజయ్‌రాత్రా తదితరులు సెలక్టర్ రేసులో ఉన్నారు. ఐదుగురుసభ్యులతో కొత్త సెలక్షన్ కమిటీ ఏర్పాటవుతోంది. శివ్‌సుందర్‌దాస్‌ప్రస్తుతం పంజాబ్‌జట్టు బ్యాటింగ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నారు. నేషనల్ క్రికెట్ అకాడమీలోపనిచేసిన ఆయన భారత మహిళల జట్టు బ్యాటింగ్‌కోచ్‌గాను పనిచేసారు. ఐపిఎల్‌లోసన్‌రైజర్స్ హైదరాబాద్ ఫీల్డింగ్‌కోచ్‌గా ఉన్న హేమంగ్‌బదానిసైతం సెలక్టర్‌పోస్టుకోసం పోటీపడుతున్నాడు. తమిళనాటు ప్రీమియర్‌లీగ్‌లో వరుసగా మూడుసార్లు టైటిల్‌గెలిచిన చెపాక్‌సూపర్ లీగ్‌కు ఆయన హెడ్‌కోచ్‌గా వ్యవహరించాడు. సెలక్టర్‌రేసులో ఉన్న అభ్యర్థుల్లో సీనియర్ నయన్‌మోంగియా ఒకరు. ఆయన 44 టెస్టులు 140 వన్డేల్లోభారత్‌కు ఆడారు. బరోడా టీమ్‌కు సీనియర్, జూనియర్‌స్థాయిల్లో ఆయన సెలక్టర్‌గా ఉన్నారు.మాజీ క్రికెటర్ అజిత్ అగార్కర్‌పేరుకూడా వచ్చినా ఆయన దరఖాస్తుచేయలేదని తెలుస్తోంది. 2023లో శ్రీలంకజట్టు భారత్‌కు రానుండగా ఈ పరిమిత ఓవర్ల సిరీస్‌కు ఆటగాళ్లఎంపిక కొత్తసెలక్షన్‌ఖమిటీకి తొలి టాస్క్ అవుతోంది. అప్పటి వరకూ చేతన్‌శర్మ నాయకత్వంలోని సెలక్షన్‌ప్యానెల్‌మాత్రమేపనిచేస్తుంది. ప్రస్తుత ప్యానెల్ సభ్యులు విజయ్ హజారే ట్రోఫీ, కుచ్‌బిహార్‌ట్రోఫీల్లో ఆటగాళ్ల ప్రతిభను నిశితంగాపరిశీలిస్తున్నారు. ప్రస్తుత కమిటీ సభ్యులు కూడా మళ్లీ దరఖాస్తుచేసుకోవచ్చు. ముంబైకి చెందిన సమీర్ దీఘే, సలైల్ అంకోలా, యుపికి చెందిన జ్ఞానేంద్రపాండే,పంజాబ్‌కు చెందిన రీతిందర్‌సోదీసైతం సెలక్టర్‌పోస్టుపట్ల ఆసక్తిచూపారని తెలుస్తోంది. సెలక్టర్‌పోస్టుకు దరఖాస్తుచేసే అభ్యర్థులు కనీసం ఏడు టెస్టులు లేదా 30 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు లేదంటే పది వన్డేలు 20 ఫస్ట్‌క్లాస్‌మ్యాచ్‌లు ఆడి ఉండాలనే షరతు విధించింది. కనీసం ఐదేళ్లముందు రిటైర్ అయి ఉండాలి. 50 ఏళ్లలోపువారై ఉండాలి. ఐదు జోన్లనుంచి ఒక్కొక్కరిని ఐదుగురు సెలక్టర్లను ఎంపికచేయనున్నారు.

## ఐసిసి ర్యాంకుల్లో గిల్, శ్రేయస్‌కు ర్యాంకులు




**న్యూఢిల్లీ:** న్యూజిలాండ్‌తో వన్డేసిరీస్‌లో మంచి ప్రదర్శనకుగాను టీమిండియా యువ ఆటగాళ్లశ్రేయస్ అయ్యర్, శుభమన్‌గిల్‌లు మరోఘనత సాధించారు. ఐసిసి బుధవారం ప్రకటించిన వన్డే ర్యాంకింగ్స్‌లో ఈ బ్యాటర్లు తమ స్థానం మెరుగుపరుచుకున్నారు. 129 పరుగులుసాధించిన శ్రేయస్ అయ్యర్ ఆరుస్థానాలు దాటి 27వ స్థానంలోకి వచ్చాడు. 108పరుగులుచేసి మూడు స్థానాలు ఎగబాకిన శుభమన్‌గిల్ 34వ ర్యాంకులో నిలిచాడు. 0:1 సిరీస్‌ను న్యూజిలాండ్ జట్టుసాధించిన సంగతి తెలిసిందే.కివీస్‌తో మ్యాచ్‌లో అర్ధసెంచరీ సాధించినా కెప్టెన్‌శిఖర్‌ధావన్ రెండుస్థానాలు దిగజారిపోయాడు. సిరీస్‌కు దూరంగా ఉన్న విరాట్‌కోహ్లి, రోహిత్‌శర్మ ఒక్కోస్థానం కిందకు దిగి 8,9 ర్యాంకుల్లో నిలిచారు. న్యూజిలాండ్ బ్యాటర్లు, టామ్ లాథమ్, కేన్ విలియమ్సన్‌సైతం ఒకస్థానం పురోగతినిసాధించారు. తొలి వన్డేలో ఆ జట్టు 300పరుగుల లక్ష్యం సాధించడంతో లాథమ్ కీలకపాత్రపోషించిన సంగతి తెలిసిందే. కేన్‌సైతం టాప్‌పదోస్థానంలో చేరాడు.

## పాక్‌లో ఇంగ్లండ్ క్రికెటర్లకు వైరస్!




**కరాచి:** పాకిస్థాన్ గడ్డపై పర్యటిస్తున్న ఇంగ్లండ్‌క్రికెటర్లకు వైరస్‌సోకింది. ఇస్లామాబాద్‌లోని టీమ్ హోటల్‌లో ఉండగా వారంతా వైరస్ బారినపడ్డారు. రావల్పిండి స్టేడియంలో శిక్షణ సెషన్‌కు కూడా ఇంగ్లండ్‌క్రికెటర్లు దూరంగా ఉండిపోయారు. తొలి టెస్టుకు ముందురోజు ఇంగ్లండ్ జట్టులోని జోరూట్ జాక్‌క్రాలే, హ్యారీబ్రూక్, ఓలీపోప్, కీటన్ జెన్నింగ్స్ మాత్రమే ట్రైనింగ్‌లో పాల్గొన్నారు. మిగతా వాళ్లందరినీ విశ్రాంతితీసుకోవాలనిసూచించారు. అంతకుముందు రోజు గాయం బారినపడిన మార్క్‌వుడ్ మినహా మిగిలిన వారందరినీ విశ్రాంతితీసుకోవాలని సూచించారు. ముందురోజు గాయపడిన మార్క్‌వుడ్ మినహా అందరూ ట్రైనింగ్‌లోపాల్గొన్నారు. ఇంగ్లిష్ ఆటగాళ్లకు సోకిన వైరస్ లక్షణాలతో కొవిడ్19 వైరస్‌కు సంబంధం లేదని చెపుతున్నారు. ఎలాంటి ఇన్ఫెక్షన్ బారినపడ్డారు? ఎంతమందికి ఈ వైరస్‌సోకిందన్న అంశంపై జట్టు ప్రతినిధి డ్యానీ ర్యూబెన్ వెల్లడించలేదు. కానీ అనారోగ్యంపాలైన ఆటగాళ్లను హోటల్‌లోనే విశ్రాంతి తీసుకోవాలనిసూచించినట్లు చెప్పాడు. బెన్‌స్టోక్స్ సహా ఇంగ్లండ్ ఆటగాళ్ల ఇన్ఫెక్షన్ బారినపడటంతోట్రోఫీ ఆవిష్కరణ కార్యక్రమం తొలిటెస్టుకు టాస్‌కుముందు నిర్వహిస్తారు. రెండునెలలక్రితమే ఇంగ్లండ్‌జట్టు టి20 సిరీస్ ఆడటంకోసం పాకిస్థాన్‌కురాగా ఆహారంతో సమస్యలురావడంతో ఈసారి పర్యటనకు తమతోపాటు సొంతంగా చెఫ్‌ను కూడా వెంటతెచ్చుకుంది. కాబట్టి ఇంగ్లండ్‌క్రికెటర్లు అనారోగ్యం బారినపడటానికి ఆహారం కారణం కాదనిభావిస్తున్నారు. పాకిస్థాన్‌తో టెస్టుసిరీస్‌లో విజయంకోసమే తాము ఆడతామని ఇంగ్లండ్‌పేసర్‌జేమ్స్ ఆండర్సన్ వెల్లడించాడు. తాము డ్రాకోసం ఆడబోమని తమకోచ్‌కెప్టెన్‌డ్రాకోసం ఆడరన్నాడు. రావల్పిండి వేదికగా జరిగే తొలిటెస్టులో ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఆడించేందుకు ఇంగ్లండ్ నిర్ణయించింది. జట్టు చివరిసారిగా 2005లో పాకిస్థాన్‌లోపర్యటించింది. అప్పటిజట్టులో ఆండర్సన్ సభ్యుడే. మరోవైపు పాక్‌కు చెందిన టిటిపి ఉగ్రవాదసంస్థ ప్రభుత్వంతోకుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించింది. రద్దుచేసుకుంటున్నట్లుప్రకటించింది. దాడులకు తెగబడాలని పిలుపునిచ్చింది. దీనితో పాకిస్థాన్‌క్రికెట్‌ఫ్యాన్స్ ఆందోళనలోపడ్డారు.

## వాణిజ్యం

## టాప్ ఐటి కంపెనీలు ఇవే..


**ముంబై, నవంబరు 30:** ప్రముఖ ఐటి కంపెనీ అయిన హైపర్ లింక్ ఇన్ఫో సిస్టమ్స్ వివిధ రకాల డిజిటల్ సేవలను అందిస్తూ టాప్ లిస్ట్‌లో నిలిచింది. సాఫ్ట్‌వేర్ డెవలప్ మెంట్ అండ్ మొబైల్ యాప్ డెవలప్ మెంట్, సేల్స్ ఫోర్స్ డెవలప్‌మెంట్ వంటి సేవలను కంపెనీ అందిస్తోంది. 2011లో ప్రారంభమైన హైపర్‌లింక్ ఇన్ఫోసిస్టమ్ సర్వీస్ కంపెనీ ఉంది. ఇది బ్లాక్ చెయిన్ టెక్నాలజీ సొల్యూషన్స్ సైతం అందిస్తోంది. ఇంజి నీరింగ్ పరిశ్రమలకు సేవలు అందిస్తున్న సైపేజ్ సాఫ్ట్‌వేర్ జాబితాలో రెండవ స్థానంలో ఉంది. బ్యాంకులు, ఆర్థిక సేవలు, ఇన్సూరెన్స్, హెల్త్ కేర్ సేవలు, టెలికమ్యూనికేషన్స్, మీడియా, వినోదం, రవాణా వంటి రంగాలకు సేవలను అందిస్తున్న వెర్టుసా కార్పొరేషన్ కూడా టాప్ కంపెనీల జాబితాలో నిలిచింది. ఈ జాబితాలో వాలేంమ లేబ్స్, పెర్సి స్టెన్స్ సిస్టమ్స్, ఐటిసి ఇన్ఫో టెక్,



టిసిఎస్, క్యాట్ జెమిని ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టు ది న్యూ వంటి సంస్థలు ఉన్నాయి. యూరప్, యుఎస్‌లలో ఆర్థిక మందగమనం భారత ఐటి రంగంపై ప్రభావం చూపుతుందని అందరూ భావించినప్పటికీ, అది జరగలేదు. దీనికి విరుద్ధంగా మెజారిటీ ఐటి సేవల సంస్థలు ఐరోపాలో కూడా బలమైన వృద్ధిని నమోదు చేశాయి. పరిస్థితులు అస్థిరంగా ఉన్నప్పటికీ, కంపెనీలు విజయవంతంగా వృద్ధి బాటలో ముందుకు సాగగలమని నమ్మకంగా ఉన్నాయి. మార్కెట్ కేపిటల్ టాప్ గెయినర్స్‌లో మొదటి రెండు స్థానాల్లో టిసిఎస్, ఇన్ఫోసిస్ నిలిచాయి. ఈ క్రమంలో టిసిఎస్ మార్కెట్ విలువ రూ.17,215.83 కోట్ల నుంచి రూ.12,39,997.62 కోట్లకు పెరిగింది. ఇదే క్రమంలో ఇన్ఫోసిస్ మార్కెట్ విలువ రికార్డు స్థాయిలో రూ. 15,946.6 కోట్లు పెరిగి రూ.6,86,211.59 కోట్లకు చేరుకుంది. సూచీలోని టాప్-10 కంపెనీల్లో అదానీ ఎంటర్‌ప్రైజెస్ మినహాయిస్తే, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్‌తో పాటు టాప్ కంపెనీల వ్యాల్యుయేషన్ పెరిగింది.

## రికార్డులు సృష్టిస్తున్న ఝున్‌ఝున్‌వాలా షేర్లు

**ముంబై, నవంబరు 30:** రాకేష్ ఝున్‌ఝున్‌వాలా మరణించిన తర్వాత ఆయన భార్య రేఖా ఝున్‌ఝున్‌వాలా పెట్టుబడులను కొనసాగిస్తున్నారు. దేశంలోని చాలా మంది చిన్న ఇన్వెస్టర్లు ఇప్పటికీ వారి పోర్ట్‌ఫోలియోను ఫాలో అవుతున్నారు. తాగా ఇందులోని ఒక స్టాక్ మార్కెట్లో విజృంభించింది. రేఖా పోర్ట్‌ఫోలియోలోని నాగార్జున కన్‌స్ట్రక్షన్ లిమిటెడ్ స్టాక్ ఎన్ఎస్ఇలో యేడాది గరిష్టానికి చేరింది. చాలా కాలం నెమ్మదిగా ఉన్న స్టాక్ ప్రస్తుతం జోరును కొనసాగిస్తోంది. గడచిన 6 నెలల్లో స్టాక్ 30 శాతం ర్యాలీ చేసింది. గతంలోని రికార్డులను అధిగమిస్తూ కొత్త గరిష్టమైన రూ.84



మార్కుకు చేరింది. ప్రస్తుతం కంపెనీ మంచి ఆర్డర్ బుక్ కలిగి ఉందని తెలుస్తోంది. రానున్న బడ్జెట్‌లో కేంద్రం మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టిసారించవచ్చని తెలుస్తోంది. ఇది కంపెనీకి కూడా పరోక్షంగా కలిసొచ్చే అంశమని నిపుణులు అంటున్నారు. వీరి అంచనా ప్రకారం ప్రీ-బడ్జెట్ టార్గెట్‌గా రూ.110ని స్టాక్ టార్గెట్‌గా ఇచ్చారు. ఈ క్రమంలో స్టాప్ లాస్ రూ.75గా సూచించడం జరిగింది. ఇన్వెస్టర్లు కూడా కంపెనీపై మంచి అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. ఎన్‌సిసి షేర్లు యేడాది గరిష్టస్థాయికి చేరుకున్నాయని ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ రీసెర్చ్ వైస్ ప్రెసిడెంట్ అనూజ్ గుప్తా అన్నారు. కంపెనీ షేర్లు రూ.88కి చేరువైతే, ఆ తర్వాత అవి రూ.98 స్థాయికి వెళ్లవచ్చని అంచనా వేశారు. 2023 యూనియన్ బడ్జెట్‌కి ముందు కంపెనీ షేర్లు రూ.110 స్థాయిని చేరుకుంటుందని తాము భావిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో రేఖా వాటాలను హోల్డ్ చేస్తున్నారు. జులై-సెప్టెంబర్ త్రైమాసికం వివరాల ప్రకారం ఆమెకు కంపెనీలో 7,99,33,266షేర్లు ఉన్నాయి. అంటే కంపెనీలో రేఖాకు ఏకంగా 12.64శాతం వాటాఉంది.

## ఎల్ఐసి సొమ్ము గల్లంతు.. నిండా ముంచిన అనిల్ అంబానీ సంస్థ!

**ముంబై, నవంబరు 30:** ఆసియా కుబేరుడు ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ దివాలా తీసిన విషయం విదితమే. అప్పుల ఊబిలో కూరుకుపోయిన పారిశ్రామికవేత్త వల్ల ఎల్ఐసి భారీ మొత్తంలో సొమ్మును కోల్పోనుంది. రిలయన్స్ కేపిటల్ ఎల్ఐసికి రూ.3,400 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే ఈ మొత్తంలో కేవలం రూ.782 కోట్లు మాత్రమే ప్రస్తుతం రికవీ కానున్నట్లు తెలుస్తోంది. అంటే మొత్తం సొమ్ములో 73శాతం ప్రజల సొమ్ము మునిగిపోవచ్చు. రిలయన్స్‌లోని తన రుణాన్ని విక్రయించేందుకు ఎల్ఐసి స్విస్ ఛాలెంజ్‌ని ఆశ్రయించింది. అయితే దీనిని కొనుగోలు చేసేందుకు ఎవ్వరూ ముందుకు రాలేదని తెలుస్తోంది. అయితే దీని కోసం ఎల్ఐసి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. స్విస్ ఛాలెంజ్ అనేది బిడ్డింగ్ పద్ధతి. ఇందులో ఒక పార్టీ ఆస్తి కోసం వేలం వేస్తుంది. దీని వివరాలు బహిరంగపరచబడతాయి. ఇతర వ్యక్తుల నుంచి బిడ్లు కోరబడతాయి. కానీ రిలయన్స్ క్యాప్ విషయంలో మాత్రం ఎవరూ వేలం వేయలేదు. ప్రాసెస్ అడ్వైజర్ ఐడిబిఐ ట్రస్టీషిప్ ఎల్ఐసి రుణాన్ని విక్రయించడానికి ఎటువంటి బిడ్‌ను స్వీకరించలేదు. ఎల్ఐసి, అక్రె ఎస్ఎస్‌జి రెండూ రిలయన్స్ కేపిటల్ క్రెడిటర్స్ కమిటీలో సభ్యులు. అక్రె కంపెనీపై రూ.1,350 కోట్ల అప్పు ఉంది. డఫ్ అండ్ ఫెల్ప్స్ రిలయన్స్ క్యాప్ స్వతంత్ర వాల్యుయేషన్ చేసింది. ఎల్ఐసి-అక్రె లావాదేవీ కంటే స్వతంత్ర వాల్యుయేషన్ ఎక్కువగా ఉంటే, ఎల్ఐసి రుణ విక్రయం తక్కువ విలువను ప్రశ్నించవచ్చని బ్యాంకర్ చెప్పారు. రిలయన్స్ కేపిటల్ దాదాపు 20 ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీలను కలిగి




ఉంది. వీటిలో సెక్యూరిటీల బ్రోకింగ్, ఇన్సూరెన్స్, ఎఆర్‌సి ఉన్నాయి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రిలయన్స్ కేపిటల్ బోర్డును ఆర్‌బిఐ నవంబరు 30, 2021లో రద్దు చేసింది.

## ఐపిఒకు సిగ్నేచర్ గ్లోబల్

**న్యూఢిల్లీ, నవంబరు 30:** రియాల్టీ రంగ కంపెనీ సిగ్నేచర్ గ్లోబల్ ఇండియా లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి రానుంది. ఇందుకు తాజాగా కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి నుంచి అనుమతి పొందింది. ఇష్యూలో భాగంగా రూ.750 కోట్ల విలువైన ఈక్విటీని కొత్తగా జారీచేయనుంది. వీటికి జతగా ప్రమోటర్ సంస్థ సర్వ ప్రియా సెక్యూరిటీస్, ఇన్వెస్టర్ సంస్థ ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ విడిగా రూ.125 కోట్ల విలువైన షేర్లను విక్రయానికి ఉంచనున్నాయి. తద్వారా కంపెనీ రూ.1000 కోట్లు సమీకరించే సన్నాహాల్లో ఉంది. మధ్యస్థాయి, చౌక గృహ విభాగంపై దృష్టి పెట్టిన కంపెనీ ఈక్విటీ జారీ నిధులను అనుబంధ సంస్థల రుణ




చెల్లింపులు, భూముల కొనుగోలు, ఇతర కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. 2014లో ఏర్పాటైన సిగ్నేచర్ గ్లోబల్ ఐపిఒ చేపట్టేందుకు జులైలోనే సెబీకి ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేసింది. కంపెనీ ప్రధానంగా హర్యానాలో కార్యకలాపాలపై దృష్టికేంద్రీకరించింది.

## ఉద్యోగులను పెంచుతున్న 'నెక్స్టజి అపెక్స్'

**ముంబై, నవంబరు 30:** బిజినెస్‌కన్సల్టెన్సీ సేవల్లోనినెక్స్ట్‌జి అపెక్స్ తన ఉద్యోగుల సంఖ్యను పెద్దఎత్తున పెంచుకోనున్నట్లు ప్రకటించింది. వచ్చే రెండేళ్లలో ఎఫ్ఎంసిజి, హెల్త్, ఎఫ్అండ్‌బి తదితర విభాగాల్లోకి విస్తరించాలన్న తమ ప్రణాళికల మేరకు అదనపు ఉద్యోగులను తీసుకోనున్నట్లు తెలిపింది. ప్రస్తుతం ఈ సంస్థకు 543 మంది ఉద్యోగులు ఉండగా, 2023 మార్చి చివరికి 902కు తీసుకెళ్లనున్నట్లు ప్రకటించింది. అదే విధంగా 2025 మార్చి నాటికి రూ.5,361కి పెంచుకోనున్నట్లు తెలిపింది. ప్రధానంగా తమకు 80శాతం వ్యాపారం వస్తున్న పట్టణాల నుంచి నియామకాలు ఎక్కువగా ఉంటాయని,తదుపరి 40-50శాతం ద్వితీయ, తృతీయ పట్టణాల నుంచి తీసుకోనున్నట్లు పేర్కొంది. 70శాతం మంది ఫీట్ ఆన్ స్ట్రీట్ ఫ్లీట్ నుంచి ఉంటారు. 20శాతం మంది మధ్యస్థాయి పర్యవేక్షక విభాగాల్లో, 5శాతం నిర్వహణ స్థాయిలో, 3శాతం బ్యాక్ ఎండ్, 2శాతం టాప్ మేనేజ్‌మెంట్ కోసం ఉద్యోగులను తీసుకుంటాం అని సంస్థ సిఇఒ అమర్‌నాథ్ హెలెంబర్ ప్రకటించారు.

## ఏడు బ్యాంకులపై రూ.1.25 కోట్ల జరిమానా

**ముంబై, నవంబరు 30:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిబంధనలు పాటించని బ్యాంకులపై చర్యలు చేపడుతోంది. లైసెన్స్‌లను కూడా రద్దు చేస్తూ కఠినమైన నిర్ణయాలు తీసుకుంటోంది ఆర్‌బిఐ. ఇప్పటికే చాలా బ్యాంకులపై భారీగా జరిమానాలు విధిస్తూ కఠినమైన చర్యలు చేపట్టింది. ఇక తాజాగా ముంబైలోని జొరాస్ట్రియన్ కో-ఆపరేటివ్ బ్యాంకుపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్‌ఇండియా రూ.1.25కోట్ల జరిమానా విధించింది. బ్యాంకుల పని తీరును ఆర్‌బిఐ పర్యవేక్షిస్తుంది. సెంట్రల్ బ్యాంకు ఒక బ్యాంకు నిశ్చలంగా లేదా నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించి జరిమానాను విధిస్తుంది. ఈ నేపథ్యంలో జొరాస్ట్రియన్ కో-ఆపరేటివ్ బ్యాంకు కొన్ని మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు ఆర్‌బిఐ రూ.1.25 కోట్ల జరిమానా విధించింది. ఇందులో బిల్లుల రాయితీకి సంబంధించి కూడా కొన్ని నిబంధనలు పెట్టారు. ఆర్‌బిఐ తెలిపిన వివరాల ప్రకారం, అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు




కోసం జారీచేయబడిన బిల్లల తగ్గింపుకు సంబంధించిన నిబంధనలను జొరాస్ట్రియన్ బ్యాంకు పాటించడంలో విఫలమైంది. ఈ నియమాలు బ్యాంకులకు క్రెడిట్ లెటర్‌లను జారీచేయడానికి సంబంధించిన వివిధ పరిమితులను పరిష్కరిస్తాయి. ఎనిమిదేళ్లపాటు వారి లావాదేవీలు, పత్రాల రికార్డులను నిర్వహించడంలో బ్యాంకు విఫలమైంది. అందుకే పెనాల్టీ విధించినట్లు తెలిపింది. సెంట్రోల్ బ్యాంకులు మరో 5 సహకార బ్యాంకులపై కూడా జరిమానా విధించింది. అయితే వీటన్నింటి గురించి పెద్దగా వివరాలు ఇవ్వలేదు. వివిధ నియంత్రణ నిబంధనలను పాటించకపోవడం ఆర్‌బిఐ మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు బ్యాంకులపై ఈ జరిమానాలు పడింది.

## ఎఫ్ఎంసిజికి పెరుగుతున్న డిమాండ్

**న్యూఢిల్లీ, నవంబరు 30:** చలి పెరగడంతో చర్మ, ఆరోగ్య సంరక్షణ ఉత్పత్తుల కొనుగోళ్లు పెరిగాయి. ఈ సీజన్‌తో అయినా గ్రామీణ ప్రాంతాల్లో తమ ఉత్పత్తుల అమ్మకాలు పుంజుకుంటాయని ప్రముఖ ఎఫ్ఎంసిజి కంపెనీలు అంచనా వేసుకుంటున్నాయి. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గుముఖం పట్టనుండడంతో వినియోగం మరింత పెరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల నుంచి వృద్ధి రికవరీ ఉంటుందని భావిస్తున్నాయి. డాబర్, ఇమామీ, మారికోస కంపెనీలకు సంబంధించి చర్మ సంరక్షణ, రోగ నిరోధక శక్తిని పెంచే ఉత్పత్తుల అమ్మకాలు గ్రామీణ ప్రాంతాల్లో, ఇ-కామర్స్ వేదికలపై పెరిగాయి. ఈ యేడాది సాగు బలంగా ఉండడం, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతున్నందున, రానున్న త్రైమాసికాల్లో గ్రామీణ ప్రాంత అమ్మకాలు బలపడతాయన్న అంచనాలు కంపెనీల్లో ఉన్నాయి. తమ ఉత్పత్తుల్లో బాడీ లోషన్, సఫోలా ఇమ్యూనివేద శ్రేణి తదితర అమ్మకాలు శీతాకాలం కీలకమని మారికో ఇండియా బిజినెస్ తెలిపింది. ఈ యేడాది కూడా అమ్మకాలు బలంగా ఉంటాయని అంచనా వేస్తున్నట్లు చెప్పారు.



ఇప్పటికే హెయిర్ ఆయిల్ అమ్మకాలు పెరిగాయని తెలిపారు. గత కొన్ని నెలలుగా చూస్తే బాడీ లోషన్ అమ్మకాలు రెండంకెల స్థాయిలో పెరిగాయన్నారు. కనుక అంతకుముందు యేడాది ఇదే కాలంతో పోలిస్తే బాడీలోషన్ అమ్మకాల్లో 50శాతానికిపైనే వృద్ధి నమోదు చేయగలమని భావిస్తున్నట్లు మిశ్రా చెప్పారు. ఈ యేడాది పండుగల సీజన్ తమకు రికవరీపై ఆశలు కలిగించినట్లు డాబర్ ఇండియా తెలిపింది. డాబర్ చ్యవన్ ప్రాశ్, డాబర్ హనీ, గులాబరితో పాటు, చర్మ సంరక్షణ ఉత్పత్తులతో వింటర్ పోర్ట్‌ఫోలియోను రూపొందించామని చెప్పారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.